
# తెలుగుజ్యోతి


తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



Evergreen,
Vivacious
HYDERABAD
400 YEARS
in Making

నవ మోత్స్న శోభల
భాగ్య నగరం
నాలుగు వందల
ఏళ్ళ వయ్యారం


**TFAS**
**P.O. BOX 11104**
**NEW BRUNSWICK, NJ 08906**



Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit # 55
Somerset,NJ



**FEBRUARY 1991**



**Address Correction Requested**

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్యపత్రిక

సంపుటి: 8 ఫిబ్రవరి 1991 సంచిక:

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

## తెలుగు కళాసమితి

**Board of Trustees**
**1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876

We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.

## మా మాట:

పాఠకులందరకూ రాబోయే ఉగాది శుభాకాంక్షలు. మనం చిన్నప్పుడు కొన్ని వందల సంవత్సరాలుగా నేర్చుకున్న సంవత్సరాల పేర్లు కూడా ఏవో కొందుకు లేరుగా 'నవి మనవాళ్ళు మార్చివేస్తున్నారు. ప్రమోదూత కు ప్రమోద అని, ప్రజోత్పత్తి ని "ప్రజాపతి" అని. తెలుగా కాలెండరులో కూడా మారిపోతున్నాయనుకోండి. కానీ ప్రమోదూత, ప్రజోత్పత్తి అంటేనే ప్రాస కుదిరి బాగుంటోంది. ఏదే అవటం బాగేమో.

కథలు, కథానికలు, వ్యాసాలు దేశకాల పరిస్థితులకు ప్రతిబింబాలు. సంఘంలోని దురాచారాలను, దుష్టశక్తులను నిర్మూలించాలంటే ముందు వాటిని ఎన్నాయని చెప్పాలి కదా. రూపొందిన సమస్యలకై పరిష్కారాలు కూడా కనబడుతాయి. వస్తున్న ఎన్నో కథలు, కొన్నింటిని మాత్రం మన జ్యోతిలో ప్రచురించడం జరుగుతోంది. లోకోభిన్నరుచిః వ్రాళ్ళు పదుగురికి పదిరకాలుగా కనబడుతుంటాయి యీ కథలు. మీ అందరి అభిప్రాయాలు కావాలి. పత్రిక ముఖంగా తెలుపండి.

21 వ పేజీలో ముఖ్యమైన విన్నపం వుంది. దాన్ని చూసి తమ రూపంగా సహాయం చేస్తారుగా.

ఇట్లు కిడాంబి రఘునాథ్

అట్టమీది బొమ్మ:

నాలుగు వందల యేళ్ళ హైదరాబాదు.

## విషయసూచిక

1 మా మాట ........ 2
2. మా ఊరి గిరిగాడు ... కథ ... సంధ్యాలక్ష్మి ........ 3
3. డెమొక్రసీ .. గేయం .. పిప్పళ్ళ సూర్యప్రకాశరావు ........ 3
4. ఉగాది కార్యక్రమము ........ 5
5. ఉత్తరాలు ........ 6
6. చందమామ ... గేయం .. సిరిపురపు రామకోటేశ్వరరావు ........ 6
7. 20 Questions ..... K.V. Rao ........ 7
8. ఎంతెంత దూరం .. కథ ... పైడిపాల ........ 8,9
9. తెలుగు రుబాయీలు .. తిరుమల శ్రీనివాసాచార్య ........
10. విశ్వలోకంలో విశేషాలు .. శ్యామల దశిక ........ 11,12,13
11. ముసుగు .. కథ ... కొలిపాక వీరభద్రుడు ........ 15,16
12. పక్షిభవనం .. గేయం ... పెన్నా శివరామకృష్ణ ........ 16
13. శ్రీ గేయం ... జయప్రభ ........ 17
14. త్రికరణ శుద్ధి ... చలపతి శర్మ ........ 19
15. Question of the Month ... KVR ........ 19
16. Letter from President ... MPB ........ 20
17. News ........ 20
18. An appeal ........ 21
19. హార్ట్ ఎటాక్ .. కాకాని కమల ........ 22,23
20. నమ్మకం .. స్కెచ్ .. తంబు ........ 24
21. ఖర్జూరభూమి .. రేకలు .. గేయం ........ 24
22. Are you there god ... రాధికా శాస్త్రి ........ 25,26,27
23. MATRIMONIALS ........ 29
24. అన్నమయ్య మధుర కీర్తనలు .. ఆడియోస్ ........ 31
25. కపట యజ్ఞం .. కథ ... కే. పద్మ ఆచారి ........ 33
26. దేవుడున్నాడు .. కోనేరు రాజబాబు .. కథ ........ 35,36
27. తులాభారం .. గేయం .. పిప్పళ్ళ సూర్యప్రకాశరావు ........ 36

28. భ్రాంతికుని స్తోత్రం .. పి.వి.జీ ........ 17
29. ఆ ఒక్క నిముషం .. గేయం .. జయప్రభ .... 17

**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

==============================

ADVERTISEMENT DONATIONS:
Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

************************************************ ****

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

# మా ఊరి 'గిరి'గాడు

విజైవాడలో సప్త'గిరి'గాడు లక్షల్లక్షల డబ్బుతో అదృశ్యం అయ్యాడని పేపర్లో చూసినప్పుడు మేం చర్చలు జరిపాం. అందులో సుందరమూర్తి కూడా వున్నాడు. అక్కడ మా మిత్రులు ఎవరెవరు ఎంతెంత కట్టింది కూడా మాకు వివరాలందించింది తనే. 'కామన్ సెన్స్' వుంటే ఇలాంటివి జరగవు గాక జరగవు అనుకున్నవారిలో మేమందరవూ వున్నాం. నెల రోజుల్లోపు సగంధరకే ఓ వస్తువును ఎలా అందించగలరనే కొద్దిపాటి ఆలోచన వస్తే లక్షలాది రూపాయిలు అలా ఎందుకిస్తారనుకున్నాం.

ఇదంతా ఎందుకు చెబుతున్నావంటే ఇక్కడో ఇంకో 'గిరి'గాడు వెలిసాడు.వాడు కూడా ముందుగా వస్తువును సగం ధరకే పది రోజుల్లో ఇస్తానన్నాడు. కొంతమంది ప్రయోగాత్మకంగా సబ్బులకీ, స్టీలు గిన్నెలకీ కట్టారు. పది రోజుల తర్వాత ఇచ్చిన సబ్బుతో రుద్దుకుంటూ 'వాసన బానే వస్తూందే' అంటూ మురిసిపోయారు. నేను మొత్తుకుంటూనే వున్నా- ఇదంతా మోసమని. 'సప్తగిరి' గాడి గురించి కూడా చెప్పా. వినలా, పైగా నా మీద జాలిపడ్డారు.

ఇప్పుడు ఈ 'గిరి'గాడూ వెళ్ళిపోయేడని చెప్పడానికి కాదిదంతా. ఆ సంగతి ఎవరికి మాత్రం తెలీదూ... నెల రోజుల్లోగా పట్నంలోనూ, చుట్టుపక్కలవారివీ కోరికలు తీర్చడానికి వాడేమన్నా కోట్లుపోసుకు కూర్చు న్నాడా? ఇంతకూ 'సుందరమూర్తి' సైతం తన వంతు డబ్బు చెల్లించుకున్న వైనం గురించే ఇదంతా!

మేమందరం వాడి అజ్ఞానానికి నవ్వుకోలా. దురాశకి నవ్వుకున్నాం. వాడికి బోల్డంత కోపం వచ్చింది. దురాశను వాడు వెంటనే అంగీకరించలా. మాలో కొంత మంది పేర్లు చెప్పి అన్నాడు. 'మీరందరూ ఒక్క రూపాయితో లక్షాధికార్లు కావాలనుకోవడంలా' అని నిలదీశాడు. 'ఇదంతా దురాశ కాదా?' అన్నాడు. 'నేను మీ అంత దురాశాపరుడ్ని కాదు. నాకు కావలసిన వస్తువులో సగం ధర చెల్లించా' అని సిద్ధాంతం చెప్పాడు. అంచేత మేం ఆయన అజ్ఞానాన్నో, దురాశనో శంకించక అడిగాం. 'ఇదిలా జరుగుతుందని తెలుసుకదా... మరెందుకు 'ముదుపులు' చెల్లించుకున్నావని.

'ముదుపులు' అనే మాటకు తిరిగి వాడు కోపగించుకున్నాడు. మేం ఉపసంహరించుకున్నాం."వాడు వెళ్ళిపోగలడని నాకు తెలుసు. అయితే నా అంచనా వేరుగా వుంది. ఈ వ్యాపారం గురించి జనమందరికీ తెలియడానికి కనీసం రెండు నెలలు పడుతుంది. మరి ప్రజలకి నమ్మకం కలగడానికి ముందు కొంత మందికి ఇవ్వాలి. ఆ అంచనాతో కట్టాను. వాడు నెలలోగా బిచాణా ఎత్తేసాడు'' అన్నాడు.

ఇప్పుడు మాకు జ్ఞానోదయం అయింది...

'సుందరమూర్తి'లాంటి 'ఇంటలెక్చువల్సు' ఎంత వేగంగా 'గిరి'గాళ్ళకు ఉపయోగపడుతున్నారోనని...

అంటే ఈ 'గిరి'గాళ్ళ వార్తలు అంతం కాదు ఆరంభాలే!

నాకిప్పుడు అనిపిస్తోంది...

"కొద్దిగా డబ్బు పెట్టి ఓ నెల్రోజులపాటు ఎక్కడో చోట 'గిరి' అవతారం ఎత్తితే పోలా. సుందరమూర్తి లాంటివారి పుణ్యాన అని ఓ జీవితకాలం హాయిగా బతికేయొచ్చు- ఎక్కడికైనా పారిపోయినా!''

— సంధ్యాలక్ష్మణ్

WE ARE #1 *AND THE OLDEST GOLD DEALER IN TOWN*

## JEWELS INDIA INC.

## at Sam & Raj


The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**

CHAINS & KARA BARS & COINS

**22 KT. Jewelry**

CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates

All merchandise sold will even be guaranteed & approves in India by

**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES (718) 507-1222 (718) 507-1523

MAIL ORDERS ACCEPTED Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India. We trust and respect your word why go somewhere else? DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**




*While You Are in India Visit:*

**JEWELS DE PARAGON**

Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636

JEWELRY PIONEERS IN U.S.A. & INDIA

**డెమొక్రసీ**

చదువులు
పవవ్వులకు
ఒదుగుతూ
వంపోలు!

చదువులు
పేదలకు
పెదవి
వహోయాలు!

కాదామనది
ప్రపంచానికి పెద్ద
"డెమొక్రసీ"
బ్యూరోక్రసీ బాబుల
"బాబ్రాక్రసీ"!

— పిప్పళ్ల [illegible]



# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES

(T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## TELUGU FINE ARTS SOCIETY

**with pomp and pride celebrates**
**PRAJOTHPATTHI UGADI DAY**
**at Franklin High School, Hamilton St.**
**Franklin Twp. Somerset, New Jersey**
**on MARCH 23, 1991, SATURDAY, at 5.00 PM**

**Program:**

| | | |
|---|---|---|
| 5.00 - 6.30 PM | Dinner |
| 6.30 - 7.00 PM | General Meeting |
| 7.00 - 9.30 PM | Cultural Program<br>Play by Adults, Children,<br>Music, Dance etc. |

**Those interested in participating in the above program, please contact (till Feb. 23, 1991), Ms. Srilata Rao (201) 755-7512, Dr. Murty Bhavaraju (201) 334-4586 or Mr. Mahesh Saladi (718) 956-9151. Your participation is appreciated.**

| Donation: | Adults | Children (Under 12) |
|---|---|---|
| Member: | $6 | $4 |
| Non-Member: | $8 | $6 |

తెలుగు కళా సమితి
మంగళపూర్వకంగా, సగర్వంగా, సమర్పించు
ప్రజోత్పత్తి ఉగాది
మార్చి 23, 1991, శనివారం, సాయంత్రం 5 గం:
ఫ్రాంక్లిన్ హైస్కూల్, ఫ్రాంక్లిన్ టౌన్‌షిప్, సమర్‌సెట్,
హామిల్టన్ స్ట్రీట్, న్యూ జెర్సీ
కార్యక్రమము:

5:00 - 6:30 - విందుభోజనము
6:30 - 7:00 - సమావేశము
7:00- 9:30 పెద్దల, పిన్నల నాటికలు
నృత్యములు, పాటలు మొ:

మూర్తి భావరాజు 201-334-4586, మహేష్ సలాది
718-956-9151, శ్రీలత రావు 201-755-7512
విరాళం: సభ్యులు: పెద్దలు 6డా, పిల్లలు 12సం॥లోపు 4డా
ఇతరులు: " 8డా, " 6డా

**Directions to Franklin High School:** FROM RT.1 N. OR S. TO RT. 18 N.**, 2. NJTP TO EXIT 10 TO RT. 287 N.*, 3. GSP S.TO EXIT 130 TO RT. 1 S. TO RT. 287 N.*, 4. BQE 278 W. TO VERRAZANO-NARROWS TO RT. S. TO 287 N*

***RT 287 N. OR S.** to Rt. 527 S. (Easton Av.) towards New Brunswick. At 8th light (or 2nd light after Rutgers Plaza) right into Franklin Blvd. 2nd light right into Hamilton St. 2nd St. on right into Franklin High School Entrance.

****RT 18 N.** to George Street/Easton Av. Exit-Follow Easton Avenue, Bround Brook Signs - At light left turn on to Franklin Blvd. 3rd light right into Hamilton St. 2nd St. on right is Franklin High School Entrance.****RT. 18 S.** - After old Hoes Lane light on River Road (Rte. 18) right at next light into Franklin Blvd. At 4th light right into Hamilton St. 2nd right.

**RT. 27 N. or S.** turn into Franklin Blvd. in Somerset towards business district. 1st light left into Hamilton St. 2nd St. on right.


# SKYLINE
## INTERNATIONAL TRAVEL CORPORATION
307 East 44th Street, Suite 514
New York, NY 10017

**ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL**
**PROMPT & EXCELLENT SERVICE**
**COMPETITIVE AIR TRAVEL FARES**

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# ఉత్తరాలు :

సిడ్నీ,
24.1.90

సహృదయులు, సాహిత్యాభిలాషులు అయిన డా॥ రఘునాథ్ గారికి —

నమస్తే!

ఆదరంతో నిండిన మీ ఉత్తరం మమ్మల్నెంతో ఆనంద పరచింది. ఎక్కడో భూమధ్యరేఖకి అవతల ఉన్నామనే దూర (?!) దృష్టితో, మమ్మల్ని నిరసించక, మా మీద ఆదరణతో ఎన్నో సలహాలిచ్చినందుకు మేమెంతో కృతజ్ఞులము. మీ ఉత్తరంలో చాలా భాగం ఈసారి 'తెలుగు పలుకు' లో ప్రచురించబడింది. ఆ కాపీ ఒకటి మీకు పంపుతున్నాను. మీరిచ్చిన సలహాలపై, అప్పుడే మాలో కొందరు ఆలోచించడం ప్రారంభించారు. ఎన్ని ఆచరణలోకి వస్తాయో ఇప్పుడే చెప్పడం కష్టం. ఎంతో అనుభవంతో, మరో దేశంలో ఉన్నా, మనకెందుకులే! అని ఊరుకోకుండా, మాకు మన సంస్కృతిని నిలబెట్టుకోవడానికవసరమైనట్లు చెప్పారు మీరు! అందుకే అన్నారు! అనుభవాన్ని మించిన జ్ఞానం లేదని!

జనం తక్కువగా ఉన్నా, అభిమానం తక్కువ లేదని ధైర్యంతో ప్రారంభించాం 'తెలుగు పలుకు'ని. అందరూ ప్రోత్సహించి కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కూడా కొనిపించారు. ఇహ అందంగా తేవాలని అందరికీ ఉన్నా, వారికున్న తీరిక, ఓపిక లను లెక్కలోకి తీసుకోవాలిగదా! త్వరలో ఇంకా కొన్ని క్రొత్త ప్రయోగాలు చేయాలని ఆశ ఉంది. ఎంతవరకు అవి ఆచరణలో పెట్టగలమో చూడాలి మరి! మీరు సరిగా చెప్పినట్లు ధనలోపం ఎప్పుడూ ఉన్నదే! అందరూ మాటల్లో ప్రోత్సహించినంతగా చేతల్లో ప్రోత్సహించగలిగితే, ఎంతైనా చేయవచ్చును.

అన్నట్లు 'తెలుగు జ్యోతి' బాగా వస్తోంది. వ్యాపార ప్రకటనల వల్ల కొంత ఆర్థికంగా సాయం లభిస్తున్నా, అందరికీ అచ్చుపోసి అందించడంలో ఉన్న కష్టాలు ఎన్నో ఉంటాయి. వాటన్నిటినీ అధిగమించి, ఎంతో అందంగా తీసుకు రాగలుగుతున్న మీ కృషి అభినందనీయం. 'తెలుగు జ్యోతి' సంవత్సర చందాగా US $12 లు 'తెలుగు పలుకు' తరఫున పంపుటకై శ్రీ॥ నారాయణ రెడ్డిగారు డ్రాఫ్టు ఇచ్చారు. ఆ డ్రాఫ్టు ఈ ఉత్తరంతో పాటు పంపుతున్నాను. 'తెలుగు జ్యోతి' సంచికలు పంపమని మనవి. ఇంకా ఏమైనా అదనంగా ఖర్చు అయితే వ్రాయండి తప్పక పంపుతాను. ప్రస్తుతం తెలుగు పలుకు చిరునామా మారబోతోంది (శ్రీ॥ నారాయణ రెడ్డి గారు ఇల్లు మారే ప్రయత్నంలో ఉన్నారు!!). కనక తెలుగు జ్యోతి సంచికలు అంతవరకు నా ఎడ్రసుకు పంపితే, నేను వారికి అందజేయగలను. 'తెలుగు పలుకు' క్రొత్త ఎడ్రసు త్వరలో మీకు తెలియజేస్తాను.

ఇంకా మీకు వీలున్నప్పుడు, మాకోసం మేమేమి చేస్తే మంచిదో, మీ, మా, మనందరికోసం మేమేం చేయగలమో వ్రాస్తూ, 'తెలుగు పలుకు' పై మీ అభిప్రాయాలు తెలియజేయండి. అన్నట్లు 'తెలుగు పలుకు'ను వీలున్నంతవరకు మీకు ఉచితంగా పంపగలమని శ్రీ రెడ్డి గారు మీకు వ్రాయమన్నారు. మీ అమూల్యమైన అభిప్రాయాలతో సంతృప్తి గలిగేట్లు మేం చేయగలిగిందేముంటుంది చెప్పండి!

'తెలుగు జ్యోతి' పాఠకులకు ఆస్ట్రేలియా తెలుగువారందరి శుభాకాంక్షలు తెలుపండి.

శుభాభినందనలతో,
టి.వి.యస్. శాస్త్రి



## ॥ చందమామ ॥

"చందమామ రావె! జాబిల్లి రావె!
కొండెక్కి రావె! గోగుపూలు తేవె!"
అని పసిడి కంచాలలో పాల బువ్వ
వెండి కంచాలలో వేడి బువ్వ తిన్న రోజుల్లో!
నేడు పసిడి కంచాలూ లేవు వేడి బువ్వా లేదు!
తిన్నవి మాకు అసూయ, కులమత ద్వేషాలు నిండగ!
రత్నగర్భ అని నామమొందిన దేశమా మనది?
సిరులు నిండి రాయలేలిన రాజ్యమా మనది?
"వీర శివాజీ నిన్ను వెక్కిరిస్తాడు
కులం తక్కువ నిన్ను పరిహసిస్తాడు"
అని పాడుకోమని చెప్పె పెద్దలెవరో? మనకు నేడు?
గతం మరచి తుడిచివేద్దాం హద్దులు, సరిహద్దులూ
పెకలివేద్దాం విషబీజపు మతాహంకారపు కోరలూ
పాడుకొందాం ఇక చల్లగా రామని చందమామతో
వేడుకొందాం కరుణతో దీవించమని ఎల్లరనూ..
(సర్వే జనా సుఖినో భవంతు - ఓం శాంతిః శాంతిః శాంతిః
— సిరిపురపు రామకోటేశ్వరశర్మ
Flushing, NY

## Toll-Free Hotlines

### EMERGENCY SERVICES

| | |
|---|---|
| Child Abuse | 1-800-792-8610 |
| Child Find | 1-800-426-5678 |
| Crime Victims Hotline | 1-800-242-0804 |
| Lifeline Utility Assistance | 1-800-792-9745 |
| Missing Children | 1-800-843-5678 |
| Parents Anonymous | 1-800-843-5437 |
| Poison Control | 1-800-962-1253 |
| Runaway Hotline | 1-800-231-6946 |
| Sexual Abuse | 1-800-843-5437 |

### CONSUMER INFORMATION

| | |
|---|---|
| Citizen Complaints | 1-800-792-8600 |
| Consumer Information | 1-800-325-7272 |
| Consumer Product Safety | 1-800-638-2772 |
| Energy | 1-800-492-4242 |
| Legal Services | 1-800-792-8315 |
| NJ Legislative Information | 1-800-792-8630 |
| Social Security | 1-800-272-1111 |
| Veterans Benefits | 1-800-242-5867 |

3 January, 1991.

Dear Dr. Kidambi:

As a member of the Telugh Fine Arts Society, I receive the Telugu Jyothi magazine which I read ardently to keep in touch with the Telugh culture that we all cherish. I commend you, the trustees, and the officers of various committees for doing an excellent job organizing the cultural events, publishing the magazine, and bringing us all together.

I would like to make a few comments regarding the stories published in the Telugu Jyothi. In general, the contents reflect the contemporary literature prevalent back home in Andhra Pradesh. Unfortunately, some of them also perpetuate the stereotypical attitudes towards gender, caste, and skin color and reiterate the prejudices and some reprehensible age-old practices which are often taken for granted in India. A short story on page 25 of the December 1990 issue is a typical example where the author shows his ingenuity by humiliating dark skinned women and women with birth defects. Similar examples can be found frequently in various forms throughout the Telugu Jyothi. Some of them are not just silly, simple-minded, and bigoted, but are downright disgraceful, and reflect the sad state of the contemporary Telugu literature and attitudes. Imagine the uproar in U.S. if a story in the Readers Digest contains "the hero did not quite like the ugly black skin of the girl which was obviously inherited from her afro-parents nor her limp polio leg but loved her Porche." Come on!

Is this what we want our children to read and learn from? Is there a shortage of material that is not distasteful? I hope not.

Sincerely,

S. C. Cherukuri
Satyam C. Cherukuri
North Brunswick, NJ

సమాజంలోని వ్యత్యాసాలను, భిన్న రీతులను, విభిన్న చిత్ర విచిత్రమైన స్వభావాలను వాస్తవపూర్వకంగా చూపడం, మంచి చెడ్డలను, బాగోగులను కూలంకషంగా చర్చించి సమస్యా పరిష్కారానికి వసతులను కల్పించడం, కలిగించడం, రచనల, రచయితల తలంపులని మా అభిప్రాయం. అంతేగాని, మన సంస్కృతిని కించపరచే ఉద్దేశ్యం ఎంతమాత్రమూ లేదు ...... కి.ర. (సం॥)

డా. మూర్తి పి. భావరాజుగారికి,

నమస్కారములు. మీ 31-10-90 తేదీగల ఉత్తరం చేరింది. ధన్యవాదాలు. గత 30 సంవత్సరాలుగా తెలుగు విజ్ఞాన సర్వస్వ ప్రణాళికతో పనిచేస్తూ, తెలుగు సంస్కృతిని చాటిచెప్పగల ఏవిధమైన సమాచారంగానీ, చిత్రాలుగానీ సంపాదించి అవసరమైనవారికి అందజేయడం అలవాటుగా చేసుకున్నవాడిని. రాజారమణయ్యగారు చెప్పగానే వీలయినంత ఫొటో సామగ్రిని పంపగలిగాను. ఇంక ముందుకూడా ఈవిషయంలో అవసరమైనప్పుడు మీకు తోడ్పడగలనని మనవి.

డా. కిదాంబి రఘునాథ్‌గారికి ఇతర టి.యఫ్.యస్. ట్రస్టీలకు నా నమస్కారాలు.

వందనములతో,
భవదీయుడు,
వె. ఆంజనేయులు
(వె. ఆంజనేయులు)

హైదరాబాదు,
తేదీ 4-12-1990.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and has answers elsewhere in this issue. This month's subject is : WATERFOWLS. Ducks, geese and swans come under these. Few sights can compare with echelon of swans on the wing. The great birds cruise the air with a matchless blend of elegance and power. And here are the questions :

1. How are the waterfowls grouped (on what basis)?
2. Which is the heaviest/lightest/fastest waterfowl of the lot ?
3. Why do geese fly in "V" formation ?
4. Do geese migrate like monarch butterflies?
5. Do geese keep mates for life?
6. Do geese change in color in the course of their life? Any blue swans?
7. Do male ducks (drakes) care for their young?
8. Do all waterfowls have their nests near water ?
9. What is upending?
10. What do waterfowl eat?
11. What is so special about swans to designate it as 'British Royal bird'?
12. Are the waterfowl territorial?
13. Do swans have 7 cervical vertebrae, like giraffes?
14. What is the average speed of flying of waterfowl and at what altitude do they fly usually?
15. How do the waterfowl communicate with each other?
16. Which waterfowl lays the biggest egg compared to its size?
17. Why cann't waterfowl walk properly on land like landfowl?
18. What are eider birds famous for?
19. Why do waterfowl prefer to stand on one leg, when not swimming?
20. Which is a 'loner' in the waterfowl group?

Answers on page no.37


# The Fastest Way For Your Savings To Grow...

**Earn highest interest**

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

**Fast, efficient service**

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

**It's easy to bank with SBI**

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

**You can benefit by banking with SBI**

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

NEW YORK: 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
LOS ANGELES: 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
CHICAGO: 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# ఎంతెంత దూరం?

అది తిరునాళ్ళలా వుంది.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆవరణలా వుంది.

రేషన్ డిపో ముందు సందడిలా వుంది.

రిలీజ్ పిక్చర్ నాడు సినిమా హాలులా... ఎడ్మిషన్ల సమయంలో కళాశాలలా వుంది.

ఒక్క మాటలో చెపితే రద్దీగా వున్న ఆ రైల్వే ప్లాట్‌ఫారం నలభయ్యేళ్ళ స్వతంత్ర భారతదేశానికి ప్రతీకలా వుంది.

ప్లాట్‌ఫారం నిండా దోమల్లా, ఈగల్లా... నిరుద్యోగుల్లా జనం... జనం... ..జనం.

ముక్కు మీదకు జారి పోతున్న పగిలిన కళ్ళజోడు — సిమెంటు బెంచీకి చేరబడిన యాభయ్యేళ్ళ మనిషి వయసుకు మించిన దైన్యంతో రంగు వెలిసిన గాంధీ విగ్రహంలా వున్నాడు.

'మాస్టారూ' అనే పదం విని ఉలిక్కిపడి చూశాడు - తనను కాదు, ఎవర్నో. 'చిత్రమైన పదం' అనుకుంటుండగానే ప్రయాణీకుల కోలాహలం ఎక్కువైంది. బండి వస్తుందని కంగారుగా ఒక చేత్తో సూట్ కేస్‌ను పట్టుకొని, మరో చేత్తో కాష్‌బాగ్‌ను గుండెలకు హత్తుకొని ప్లాట్‌ఫారం అంచుకు పరిగెత్తాడు విశ్వం.

ఎదురుచూస్తున్న మంత్రిగారిలా అట్టహాసంగా ట్రెయిన్ ఆగింది. తేనెపట్టు చుట్టూ ఈగల్లా టి.టి. ఇ.ల చుట్టూ జనం మూగుతున్నారు. వాళ్ళ నల్లకోట్లు నకిలీ న్యాయస్థానాల్లా వున్నాయి. నల్లకోట్లు వేసే హుండీల్లా వున్నాయి. వాళ్ళచుట్టూ ప్రదక్షిణలు చేయలేక అయిదు రూపాయిలకు బేరమాడుకొని జనరల్ కంపార్ట్‌మెంట్‌లో రైల్వే కూలీ ద్వారా సీటు సంపాయించుకున్నాడు విశ్వం.

క్రిక్కిరిసిపోయిన కంపార్ట్‌మెంట్ వరద బాధితుల శిబిరంలా వుంది. సీటు మీద ఒదిగి కూర్చున్న విశ్వం కదలడానికి, మెదలడానికి లేదు. ఆ పైన టాయ్‌లెట్ నుంచి ముక్కు అదిరిపోయే దుర్గంధం. అలా అయిదు గంటలు ప్రయాణం చేయాలంటే నరకమే. ట్రెయిన్ కదిలేసరికి జనం ఎలాగో ఇమిడిపోయారు. అలసిపోయిన విశ్వం కనురెప్పలు బరువెక్కుతున్నాయి. కాని, భయం అతని రెప్పలతో నిర్విరామంగా యుద్ధం చేస్తోంది. అతని చెవులలో భార్య పదే పదే చేసిన హెచ్చరికలు మార్మోగుతున్నాయి.

కాష్ బాగ్ చేత్తో పట్టుకోవడం కంటె సూట్ కేస్‌లో పెట్టుకొని, అది తలకింద పెట్టుకొని పడుకుంటే మంచిదేమోనని సరస్వతి సలహా ఇచ్చింది. కాని 'ఏ అవసరానికి కదలాల్సి వచ్చినా కూడా సూట్ కేస్ పట్టుకొని తిరుగుతుంటే ఎవరికైనా ఇట్టే అనుమానమొస్తుంది — అందుకని బేగ్ చేత్తో పట్టుకుంటేనే మంచిదని రామనాథం సలహా ఇచ్చాడు. అంతకంటె 'ఏ రిస్కూ లేకుండా డబ్బు డ్రాఫ్టు ద్వారా పంపించకూడదా?' అని కూడా అతను అన్నాడు. కానీ కూతురు గీతను చూసిరావాలనే కోరిక, గడువు లోపల డబ్బు స్వయంగా తీసుకెళ్ళి ఇస్తే — అల్లుడు ఆనంద్ సంతోషిస్తాడనే ఆశ తనను ప్రయాణానికి ప్రేరేపించాయి.

..గీత మీద అత్తగారు కిరసనాయిలు డబ్బా ఒంపుతోంది. అగ్నిసాక్షిగా పెళ్ళాడిన ఆనందే అగ్గిపుల్ల గీశాడు. గీత ఎంత ప్రాధేయపడినా వాళ్ళు కనికరించలేదు. మంటలు చుట్టుముడుతున్నాయి. గీత సజీవంగా కాలిపోతూ పరుగులెడుతోంది. భర్త, అత్తగారు కసిగా నవ్వుతున్నారు. 'నాన్నా... నాన్నా... కాలిపోతున్నాను. నన్ను రక్షించవూ' గుండెల్ని కరిగించేలా గీత ఆర్తనాదం.

..ఉలిక్కిపడి లేచాడు విశ్వం. కళ్ళు నలుపుకున్నాడు. సగం కంపార్ట్‌మెంట్ జోగుతోంది. 'అమ్మయ్య! కలే' ఊపిరి పీల్చుకున్నాడు. కన్ను మూస్తే చాలు.. కలత నిద్రలో మళ్ళీ మళ్ళీ అలాంటి దృశ్యాలే.

కూతురి మీద ప్రేమకొద్దీ తన మనసు కీడును శంకిస్తోంది కానీ, అల్లుడు మరీ అంత కిరాతకుడు కాదు. అతను పెట్టిన గడువు తెల్లారే వరకూ వుంది. రాత్రి ఏదో టైమ్‌కి తను డబ్బు అందజేస్తాడు. తనను చూసి గీత, ఆనంద్ ఆశ్చర్యపోతారు. ఆ తర్వాత అంత నిష్ఠూరంగా ఉత్తరం రాసినందుకు ఆనంద్ పశ్చాత్తాపపడతాడు. డబ్బు అప్పుచేసి తెచ్చినందుకు గీత నొచ్చుకుంటుంది. అసలు ఈ డబ్బు ఇలా చేర్చగలుగుతాననుకున్నాడా తను? అంతా దైవానుగ్రహం... ఈ డబ్బు... అతని ఆలోచనలు ఆ డబ్బు వైపుకి మళ్ళాయి.

* * *

విశ్వం కేవలం జీతం మీదే ఆధారపడిన ఎలిమెంటరీ స్కూలు మాస్టారు. ఈ దేశంలో చాలామందిలా జామాతా బాధితుడు. అల్లుడు ఆనంద్‌ని తృప్తిపర్చడం కోసం మాస్టారికి అప్పులూ, తిప్పలూ తప్పలేదు. ఆనంద్ అసాధారణమైన వ్యసనపరుడు కాదు — అంతకంటె ప్రమాదకారి అయిన అత్యాశాపరుడు.

సకాలానికి ముడుపు అందకపోతే గీతను పుట్టింటికి పంపేస్తానని బెదిరించడం ఆనంద్‌కి అలవాటయిపోయింది.

నెల రోజుల క్రితం ఆనంద్ రాసిన ఉత్తరాన్ని చూసి అదిరిపడ్డాడు విశ్వం. ఎన్నిసార్లు కళ్ళజోడు సవరించుకున్నా అల్లుడు రాసిన అక్షరాలు అలుక్కుపోయినట్టే కనిపిస్తున్నాయి—

మహారాజశ్రీ విశ్వం మావయ్యగారికి మీ అల్లుడు ఆనంద్ అనేక నమస్కారాలతో వ్రాయు ఉభయ కుశలోపరి—

మీకు ఈ మధ్య జీతాలు రివైజ్ చేసినట్టు తెలిసింది. చాలా సంతోషం. మీకు ఎరియర్స్ బాగానే వస్తాయనుకుంటాను. స్కూటరు కొని ఇస్తానని పెళ్ళిలో మీరు చేసిన వాగ్దానం మీకు కూడా గుర్తుండే వుంటుంది. ఇప్పుడు స్కూటర్లు బ్లాకు లేకుండా దొరుకుతున్నాయి. మీ అమ్మాయి కూడా స్కూటరుమీద తిరగాలని ముచ్చటపడుతోంది. అందువల్ల మీరు అక్టోబర్ 1 న తేదీలోగా 12 వేల రూపాయిలు స్కూటరు నిమిత్తం పంపిస్తారని ఆశిస్తున్నాను. లేదా ఆ సాయంత్రం బండిలో గీత మీ ఇంటికి చేరడం ఖాయం. ఆ పరిస్థితిని రానివ్వరనీ, మీ అల్లుడి సరదా కాదనరనీ నా నమ్మకం.

—ఆనంద్

ఉత్తరం పూర్తిగా చదివేసరికి విశ్వానికి చెమటల్లు పట్టాయి. స్పృహ తప్పుతున్నట్టనిపించింది. కుర్చీలో నిస్త్రాణగా వాలిపోయిన భర్తను చూసి కంగారుపడి వచ్చిన సరస్వతి అతని చేతిలో ఉత్తరం చదివి మ్రాన్పడిపోయింది. ఆనక తేరుకొని భర్తకు ధైర్యం చెప్పింది. ఆనంద్ అన్నంతపనీ చేసే మొండిఘటమని ఇద్దరకూ తెలుసు. ఒక్కగానొక్క కూతురు కాపురం గంగపాలు కాకుండా వుండడానికి ఏం చేయాలో తెలియక ఇద్దరూ తలలు బద్దలుకొట్టుకున్నారు.

విచారాన్ని కప్పిపుచ్చలేని శ్రావణ మేఘంలాంటి విశ్వం మొహాన్ని చూసి స్కూల్లో అతనికి అత్యంత ఆప్తులైన రామనాథం మాస్టారు కారణమడిగారు. విశ్వం తన బాధ చెప్పుకొని బావురుమన్నాడు.

"ఒక అయిదు వేలయినా పంపగలిగితే అతణ్ణి కొంత శాంతింప చెయ్యొచ్చు."

"పోనీ పి.ఎఫ్. లోను అప్లై చేయకూడదూ?" అది విశ్వానికి అంతవరకు తట్టని మార్గం.

రామనాథం సలహా మేరకు స్వయంగా డబ్బు తెస్తున్నట్టు అల్లుడికి ఉత్తరం రాసి పి.ఎఫ్. లోనుకు దరఖాస్తు పెట్టాడు విశ్వం. రామనాథం చెప్పినంత తొందరగా కాకపోయినా, డి.ఇ.ఒ.తో ఆఫీసు చుట్టూ ప్రదక్షిణలు చేసి దక్షిణ సమర్పించుకున్న తర్వాత లోను శాంక్షనయింది.

బ్యాంకులో చెక్ మార్చుకొని అల్లుడింటికి వెళ్ళే ఆలోచనల్లో మునిగితేలుతున్న విశ్వం సిటీబస్ దిగి, పక్కనే వున్న సోడా షాపులో సోడా తాగి, డబ్బులిద్దామని లాల్చీ జేబులో చెయ్యి పెట్టేడు — అంతే! షాక్ తిన్నట్టు కలవరపడిపోయాడు. అయిదు వేల రూపాయిలున్న లాల్చీ జేబును బస్‌లో ఎవరో కత్తిరించేసినట్టు అప్పటికిగాని అతనికి తెలియలేదు.

విశ్వం ఇంటికెలా చేరాడో అతనికే తెలియదు.

— వైదిపాల —

మంచం మీద కూలబడిన విశ్వం రెండ్రోజుల వరకూ మనుషుల్లో లేడు. దొంగతనం గురించి తెలిసిన సరస్వతి గుండెల్లో రాయి పడినా, డబ్బు తన భర్త ప్రాణం కంటె ఎక్కువ కాదని సరిపెట్టుకొని అతన్ని ఓదార్చింది.

"జరిగిపోయినదానికి బెంగపడి ఏం లాభం? మనం చేయవలసింది చేద్దాం" అని రామనాథం విశ్వానికి ధైర్యం చెప్పి పోలీసు రిపోర్టు ఇప్పించాడు. విశ్వం దింపుడుకళ్ళం ఆశతో ప్రతిరోజు ఎదురుచూస్తున్నాడు పోలీసులు తలుపుతట్టి డబ్బిస్తారని. అలా ఓ వారం గడిచింది.

చప్పుడు విని ఆనందంగా తలుపుతీసిన విశ్వం పోలీసులకు బదులు పోస్ట్‌మేన్‌ను చూసి భయపడ్డాడు. అల్లుడి నుంచి అర్జెంటు మెసేజేమోనని వణికిపోతూ కవరు చించి చదివాడు—

విశ్వం మాష్టారికి,

నమస్కారం. ఎవరీ అపరిచిత వ్యక్తి అని ఆశ్చర్యపోతున్నారు కదూ? — నేను మీ అయిదు వేలూ కాజేసిన జేబు దొంగను. మాష్టారు నా చదువు నాకు ఉపయోగ పడదని తెలిశాక నేనీ వృత్తిని ఎంచుకున్నాను. మీ కంటె పేదవాళ్ళ జేబులు కూడా కొట్టిన నేను మీ డబ్బు కాజేసినందుకు మాత్రం అపరిమితంగా బాధపడ్డాను. ఎందుకో తెలుసా? — డబ్బు మూటతో వున్న మీ అల్లుడు రాసిన ఉత్తరాన్ని చదివి. ఓ చెల్లెలు కాపురాన్ని పాడుచేయడానికి నా పాడు మనస్సు కూడా అంగీకరించ లేదు. ఉత్తరం మీద వున్న మీ అడ్రసుకి మీ డబ్బు డ్రాఫ్టు ద్వారా పంపిస్తున్నాను. మీకు కష్టం కలిగించినందుకు మన్నించండి.

—ఓ పిక్‌పాకెటర్

ఉత్తరానికి జత చేయబడ్డ డ్రాఫ్టు చూస్తే తప్ప సరస్వతీ, రామనాథాలే కాదు — ఆయన కళ్ళు కూడా నమ్మలేదు.

* * *

"మాస్టారూ, మీరు దిగాల్సిన స్టేషను ఇదే కదూ!" సీటు కోసం కాచుకొని కూర్చున్న కుర్రాడు హెచ్చరించడంతో తుళ్ళిపడి బండి దిగాడు విశ్వం.

డబ్బు సంచి చంక కింద నొక్కిపట్టి మరో చేత్తో సూట్‌కేస్ మోయలేక మోస్తున్న విశ్వాన్ని బేరం కోసం రిక్షావాళ్ళు చుట్టుముట్టారు. శ్రీనగర్‌కాలనీ చాలా దూరమనీ, అయిదు రూపాయలు ఇవ్వందే గిట్టుబాటు కాదనీ రిక్షావాళ్ళంతా ఒకే మాటమీద నిలబడ్డారు. ఆటోవాళ్ళు కూడా అడ్డంగా అడగడంతో చీకటిలో ఒంటరిగా వాహనమెక్కే కంటె నడిచి వెళ్ళడమే మేలనుకున్నాడు విశ్వం.

'పెళ్ళయి అయిదేళ్ళు కావస్తున్నా, గీత కడుపు పండలేదు. సంతాన బంధం వుంటే అల్లుడంత నిర్లక్ష్యంగా ప్రవర్తించడు. అల్లుడి కాఠిన్యానికి వాళ్ళమ్మ చాలావరకు కారణం...! విశ్వం నడుస్తుంటే, అతని ఆలోచనలు పరుగులెడుతున్నాయి.

"ఏయ్, ఆగు" అనే పిలుపు వినిపించి నడక వేగం హెచ్చించాడు విశ్వం.

"ఆగమంటుంటే నిన్ను కాదూ?... నన్ను తప్పించుకొని పోదామనే దొంగ నాకొడకా" అంటూ సైకిలు దిగి లాఠీ ఊపుతూ అతని ముందు యముడిలా నిల్చున్నాడు పోలీసు కానిస్టేబుల్.

కానిస్టేబుల్ని చూసి కంగారుపడిన విశ్వానికి — అతను నిజమైన పోలీసు అవునో, కాదో అని అనుమానమొచ్చింది.

"మర్యాదగా మాట్లాడండి" అన్నాడు బింకంగా.

"అబ్బో దబాయింపు కూడా. ఏ ఊరు మంది?"

"రాజమండ్రి దగ్గర పల్లెటూరు."

"ఏం పని మీద వచ్చావ్?"

సమాధానం చెప్పడానికి తటపటాయించాడు విశ్వం.

"ఆ సంచిలో ఏవుందో చూపించు."

"ఏవుంటే మీ కెందుకు? నేను దొంగను కాను. స్కూలు మేష్టర్ని. మా అల్లుడిగారింటికి వెళ్తున్నాను."

"ప్రతి దొంగవెధవ ఇలాంటి కబుర్లే చెపుతాడు. నా కెందుకంటావా? మక్కెలిరగబొడిచి బొక్కలో తోసేస్తాను. జాగ్రత్త. ఏదీ ఆ సంచి చూడనియ్యి" అంటూ బలవంతంగా సంచి లాక్కొని తెరిచి చూసిన కానిస్టేబుల్ కళ్ళు ఆశ్చర్యంతో మెరిశాయి. సంచిలో కొత్త అయిదు రూపాయల నోట్ల కట్టలు...!

"ఇదా సంగతి? ఇంత డబ్బు నీ కెలా వచ్చింది? ఎక్కడ కన్నమేశావు చెప్పు?" లాఠీ ఝుళిపించాడు.

"అయ్యా, నన్ను నమ్మండి. నేను పి.ఎఫ్. లోనుగా తీసుకొన్న డబ్బిది. కావాలంటే ఎంక్వైరీ చెయ్యండి."

"అలాగే చేస్తాం. అంతవరకు వదిలిపెట్టేది లేదు. పద... స్టేషన్‌కు పద. నీ పెట్టె కూడా చెక్ చేయాలి. ఇంత డబ్బెక్కడిదో దొరగారికి చెప్పుకొందువుగాని పద" విశ్వం ఎంత మొత్తుకొంటున్నా వినకుండా బలవంతంగా స్టేషన్‌కి లాక్కెళ్ళి ఎస్.ఐ.కి అప్పజెప్పాడు కానిస్టేబుల్.

"కోడి పెట్టల్ని కొట్టేవాటం నువ్వాను. నువ్వు మేష్టరువంటే నేను నమ్ముతానా? ఎవరైనా చెవిలో పువ్వు పెట్టుకున్నవాడికి చెప్పు. నీ పేరేమిటి?" ఎస్.ఐ. చింతనిప్పుల్లాంటి కళ్ళు చూసి విశ్వం వణికిపోయాడు.

"విశ్వం సార్."

"అది నీ అసలు పేరో, కాదో కనుక్కొంటాం. నిజం చెప్పు. అర్థరాత్రి ఇంత డబ్బుతో ఎక్కడికెళ్తున్నావ్? నీకీ డబ్బెక్కడిది?"

విశ్వం ఎన్ని చెప్పినా ఎస్.ఐ. వినిపించుకోలేదు, కనికరించలేదు.

"సెల్‌లో వేసి మర్యాదలు చెయ్యి. వాడి తల్లో జేజమ్మ చెపుతుంది నిజం" అంటూ ఆర్డరు జారీ చేశాడు.

ఆ తెల్లవార్లూ లాకప్‌లో చిత్రహింసను అనుభవించిన విశ్వం అరణ్యరోదనం ఎవరికీ వినిపించకుండా జైలుగోడలు కాపలా కాశాయి. అతని కన్నీళ్ళతో సెల్ తడిసిపోయింది...!

* * *

అక్టోబరు రెండు—

భర్త రాక కోసం ఎదురు చూస్తున్న సరస్వతి అతను జైలులో కట్టు పంచెతో ఉరి పోసుకొని చనిపోయాడనే వార్త విని కుప్పలా కూలిపోయింది—

దొంగ నోట్లతో పట్టుబడ్డ విశ్వం మాష్టారు అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకొన్నాడని పోలీసుల కథనం.

"లేదు. ఆయనది ఆత్మహత్య కాదు. ఆయన అలాంటివారు కాదు. డబ్బు..డబ్బు ఆయనను కాటేసింది. ఇది పోలీసుల కుట్ర" గుండెలవిసేలా రోదిస్తోంది సరస్వతి. 'నా ప్రయాణానికి అన్నీ సర్దిపెట్టు' భర్త మాటలు ఆమెకు గుర్తొస్తున్నాయి.

మెడనిండా దండలతో మురిసిపోతున్న గాంధీ విగ్రహాన్ని చూసి — పోస్టుమార్టమ్ కోసం తీసుకెళ్తున్న విశ్వం శవం వెక్కిరిస్తున్నట్టు పళ్ళు గిట్టగరచివుంది.

"బాపూ! అర్థరాత్రి సర్వాలంకార భూషితమైన నవయౌవనవతి నడి రోడ్డు మీద నిర్భయంగా నడిచి వెళ్ళగలిగినప్పుడే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టన్నావే. అంత అత్యాశ కూడదయ్యా. దొరల కంటె దొంగలే మేలనిపించే దేశంలో ఎవరికి మాత్రం రక్షణ వుంది? నువ్వాశించిన రోజు ఎప్పుడొస్తుంది? అది ఎంతెంత దూరం??" అని సూటిగా ప్రశ్నిస్తున్నట్టుగా వుంది విశ్వం శవం!

## తెలుగు రుబాయీలు .. తిరుమల శ్రీనివాసాచార్య హైదరాబాద్

తొలిమేఘం వర్షించిన శుభదినం
జలధరాలు ఘర్షించిన చలత్‌క్షణం
గిరిలో నిర్ఝరి పొంగిన సుముహూర్తం
అదే అదే నే పుట్టిన మధుక్షణం.

*

మట్టిలోన చెట్టుగా పుట్టాలి
చెట్టుకొమ్మలో పువ్వై పుట్టాలి
పువ్వులోని సౌరభం సాగేదెట్లు ?
గాలితరగతోడ పరుగుపెట్టాలి.

*

కళాకృతికి ఉండాలి కొలమానం
కళల పట్ల ఉండాలి అభిమానం
ఇత్తడికి సిఫారసుల పూతలెందుకు ?
పుత్తడికి కలిగించకు అవమానం.

*

పల్లెలన్ని పట్నాలకు వచ్చినవి
ఎద్దులూ దున్నలూ వచ్చినవి
రోడ్డుపై నట్టనడుమ కూర్చుని
మన నగరం అందాలను మెచ్చినవి.

జీవితాలు సినీమాలు కావురా
బ్రతుకులన్ని పూదోటలు కావురా
కన్నుల్లో నీరుంది గుండెల్లో నిప్పుంది
ఈ జనాన్ని మభ్యపెట్టలేవురా.

*

నీ జయంతి తెలుగుభాష కొౕక పర్వం
నీ మనుగడ భారత సంస్కృతిసర్వం
సారస్వతవిశ్వనాథ! సత్కవితా శ్రీనాథ!
నీ పేరే తెలుగుజాతి కొౕక గర్వం.

*

తెలుసునా కృష్ణానది జల మెంతటిదో?
తెలుసునా కనకదుర్గ మహి మెంతటిదో?
శివకేశవు లిద్ద రతనిపేర నిలిచినారు
తెలుసునా విశ్వనాథ విలు వెంతటిదో?

*

కురువని మేఘాలవల్ల ఏం లాభం?
నీతిలేని చదువులతో ఏం లాభం?
శాంతిభద్రతాపరిమళలహరులు లేని
శాసన కుసుమాలవల్ల ఏం లాభం?

# Viswam Financial Services

*Thoga Viswam*

| | | |
|---|---|---|
| 826 Inman Avenue<br>Edison, NJ 08820 | 201-396-4860<br>201-530-9312 | 25 Mechanic Street<br>Red Bank, NJ 07701 |

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.) Morristown**

## 539-7433

FINE EXOTIC INDIAN CUISINE

A MAGICAL DINING EXPERIENCE

**Featuring Seafood • Vegetarian • Meat Dishes**

Prepared With Mild, Medium Or Hot Spices

Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days


Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm

We Arrange For Private Parties, Birthdays, Weddings

Full-Service On & Off-Premise Catering

Parties & Corporate Functions - All Occasions

Complete Take-Out Service




## 50% OFF

**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## $3 OFF

**Any Take-Out Order of $10 or More**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

(ఈ నాటిక పురాణం వారి నవల నాధారంగా తీసుకుని కేవలం హాస్యదృష్టితో వ్రాయడం జరిగింది.................. రచయిత్రి)

—o —o —o —

విష్ణు: దేవీ! ఈరోజు న్యూస్ పేపరు వచ్చిందా?

లక్ష్మి: ఆఁ వచ్చింది స్వామీ! (ద్వారపాలకా అని పిలుస్తుంది) ఇదిగో.

విష్ణు: ఏమిటి లక్ష్మీ యిది. ఈ తెలుగు పేపరు వద్దు. ఇకనుంచి న్యూయార్క్ టైమ్స్ తెప్పించమని చెప్పాను కదా!

లక్ష్మి: ఆఁ (అంటూ దీర్ఘం తీసి) పొరుగింటి పుల్లకూర రుచని ఎన్నో యుగాల నుంచి చదువుతున్న తెలుగు పేపరు ఇప్పుడు పనికి రాకుండా పోయిందేం. అయినా మిమ్మల్ని కాదు, ఆ నారదుణ్ణి అనాలి. "ఇప్పుడు భూలోకం మన స్వర్గలోకాన్ని మించిపోయిందంటూ" దేవతలందరినీ అక్కడికి తీసుకెళ్ళి అన్నీ బాగా అంటించాడు.

(నారదుడు నారాయణ, నారాయణ అంటూ ప్రవేశిస్తాడు)

విష్ణు: (సంతోషంగా) రా నారదా! రా!

నారద: లక్ష్మీనారాయణులకు నా అభివందనాలు. ఏమిటో జగన్మాత నన్ను తలుస్తున్నారు.

లక్ష్మి: అవును నారదా. కృష్ణారామా అంటూ ఒక్కచోట కుదురుగా కూర్చోవు కదా! అన్నీ నీకే కావాలి. ఇక్కడివి అక్కడ, అక్కడివి యిక్కడ చేరేస్తే గాని నీకు తోచదు. ఆ భూలోకం వెళ్ళిరాని అలవాట్లన్నీ నేర్చుకున్నావు. కలియుగం కాక పోతే ఏ యుగంలోనైనా ఆ మోసం ఎరుగుదువా? నువ్వు మారావు సరే... లా పెద్ద కోతి వనమంతా చెరచినట్లు......

నారద: అసలు Problem ఏమిటో చెప్పకుండా నన్ను పూర్తిగా Blame చేస్తున్నారు. తల్లీ.

లక్ష్మి: అదిగో మొదలుపెట్టావుగా, ఆ ఇంగ్లీషు భాష గురించే, భూలోకం అంతా తిరిగి నువ్వు నేర్చుకున్నది గాక, ఇక్కడ మా అందరికీ కూడా అంటించావు. తేనెలాంటి తెలుగు భాషుండగా ఆ భాష మనకెందుకయ్యా అంటున్నా వినకుండా పట్టుబట్టి ఈయనకు కూడా నేర్పించావు ఆ ఇంగ్లీషు భాషను.

నారద: అవును తల్లీ. వెనుకటి యుగాల్లో అంటే భక్తులందరూ భారతదేశంలోనే వుండేవారు. కానీ, యిప్పుడు స్వామి వారికి అన్ని దేశాల్లోనూ వున్నారు. ఎన్ని భాషలు వచ్చుంటే అంత మంచిది. ముఖ్యంగా అమెరికా దేశంలో ఎంతో మంది భక్తులున్నారు. మరి, వాళ్ళందరి కోర్కెలూ తీర్చాలంటే ఇంగ్లీషు భాష వచ్చితీరాలి. భక్తుల కనుగుణంగా దేముళ్ళూ మారాలి తల్లీ.

విష్ణు: అవును దేవీ, భక్తులందరూ ఇంగ్లీషులో నన్ను ప్రార్థిస్తుంటే ఆ భాష ఏదో తెలియని మూలకంగా వాళ్ళేమంటున్నారో అర్థం గాక, "శ్రీమన్మహావిష్ణువు పిలిస్తే పలికే దైవము, ఆపద మ్రొక్కుల వాడు" అన్న నా టైటిల్స్ అన్నీ అన్‌పాపులర్ అయిపోయి భక్తులందరూ నన్ను కేర్ చేయని పరిస్థితి వస్తే, ఈ నారదుడి పుణ్యమా అని ఆ ఇంగ్లీషు భాష నేర్చుకుని, నా భక్తుల్ని, నా పాపులారిటీని కాపాడుకున్నాను.

లక్ష్మి: ఆఁ భక్తుల వంక పెట్టుకుని, ఆ ఇంగ్లీషు భాషతో పాటు ఆ ఇంగ్లీషు అలవాట్లు కూడా నేర్చుకున్నారు.

(ఇంతలో ద్వారపాలకుడు ప్రవేశించి)

ద్వా.పా: మీకు ట్రంక్ కాల్ వచ్చింది స్వామీ.

లక్ష్మి: మీరెక్కడికి? మీరేమీ వెళ్ళక్కర్లేదు. ఇక్కడే కూర్చోండి నేను వెళ్ళి చూసి వస్తాను. (అంటూ లక్ష్మీదేవి లోపలికి వెళ్తుంది)

విష్ణు: (వెంటనే ఆత్రంగా) నారదా! నేనడిగింది తెచ్చావా?

నార: మీరడిగిన తరువాత నేను తేకుండా వుంటానా స్వామీ! ఇదిగో ఉంచండి!

విష్ణు: Thanks నారదా! చూస్తున్నావుగా నా అవస్థ. ఈ శ్రీదేవి నా పాదాల చెంత అస్తమానం కూర్చొని కాళ్ళు పట్టుకుని నన్నెక్కడికీ కదలనివ్వకుండా వుంది. ఈవిడ పోరు పడలేకే అప్పుడప్పుడూ అవతారాలు ఎత్తుతూ వచ్చాను. బోరు కొడుతున్నది దేవీ అంటే, పాచికలు ఆడుకుందాం రండి అంటూ ఆ బల్లముందు కూలేస్తుంది. పోనీ కాసేపు నింటెండో అన్నా ఆడుకోనివ్వదు. "దీనరక్షకా! నారాయణా, రక్షించు" అని భక్తులు ట్రంక్ కాల్స్ బుక్ చేస్తూంటే అవి ఒక్కటీ నాకు అందనివ్వదు. కనీసం ఒక డ్రింకు అన్నా పుచ్చుకోనివ్వదు, నారదా!

నార: స్వామీ, మీరు సముద్రుడి కూతుర్ని పెళ్ళాడి యిల్లరికం వచ్చేయడం వల్ల యిలా ఈ పాల సముద్రంలో చిక్కుబడి పోయారు. ఈ చలికి జడిసి ఇలా అమ్మగారు చూడకుండా నా చేత సీసాల్లో అమృతం తెప్పించుకుని సేవిస్తూ వుంటారు. ఈ నీళ్ళల్లో పాము మీద పడుకునే మీకు ఫుల్ హాండ్స్ చొక్కా అన్నా లేదు. పట్టుపీతాంబరం తప్ప మరొకటి తొడగనివ్వరు అమ్మగారు. ఈ పాల సంద్రం నుంచి వచ్చే చల్లగాలికి మీరు గొబ్బట్టు తట్టుకుంటున్నారు. మరొకదేముడైతే ఎప్పుడో మనుషుల్లో కలిసిపోయుండును.

విష్ణు: అదేనయ్యా! నా బాధ కూడాను. ఈవిడ పోరు పడలేకుండా వున్నాను. మరీ దేవుడి బ్రతుకయిపోయిందయ్యా! హాయిగా భూలోకం వెళ్ళి ENJOY చెయ్యాలని వుంది. నాకేదైనా తరుణోపాయం చూపించి పుణ్యం కట్టుకో నారదా.

నారద: అయితే ఒక పని చెయ్యండి. భక్తులు ఎవరైనా మిమ్మల్ని తల్చుకుని పాహిమాం అని గోలెడితే వాళ్ళను రక్షించడానికంటూ సీసా పుచ్చుకుని పరిగెత్తుకుని రండి. అదొక్కటే శరణ్యం. అయినా మీకే కాదు లెండి. అక్కడ బ్రహ్మలోకంలో, కైలాసంలో కూడా యిదే తంతు. మీ త్రిమూర్తుల్ని చూస్తుంటే నాకు చాలా జాలేస్తుంది.

విష్ణు: వాళ్ళకేమిటయ్యా! వాళ్ళ భార్యలు మా ఆవిడలాగా కాళ్ళు పిసికే నెపంతో కట్టి పడెయ్యరు.

నార: అలా అని మీరు అనుకుంటున్నారు. అయ్యా వాళ్ళ బాధలు వాళ్ళవి. ఇప్పుడు సరస్వతీదేవికి మన బ్రహ్మయ్యగారంటే అసలు లెక్కలేకుండా పోయింది. మొన్నామధ్య ఆయనకు వేదాలు ఒరిజినల్స్ కన్పించక ఎక్కడున్నాయీ అనడుగుతే, ఆవిడ వేదాలన్నీ వీడియో టేప్స్ చేయించేశాను. ఇల్లంతా తాటాకు కట్టలతో న్యూసెన్సుగా వుందని వాటిని అటక మీద పెట్టించాను, పొమ్మందట. పైగా వేదాలు చదవడం ఎందుకు? నా భక్తులు వ్రాసిన క్రొత్త నవలలు బోలెడు వస్తున్నవి. అవి చదవండి. మీ బుద్ధి వికసిస్తుంది అని అన్నదట. మొన్న నాతో చెప్పుకుని ఒకటే బావురుమన్నారు బ్రహ్మగారు.

విష్ణు: అయ్యో! అంతమాట అన్నదా సృష్టికర్తను పట్టుకుని.

నార: అంతేనా, పైగా ఆవిడ అనుగ్రహానికి పాత్రులైన వాళ్ళనుదుట ఈయన రాతలు సరిగా రాయట్లేదని ఒకటే సాధింపులు. ఆ సాధింపు పడలేక యీయన వీధిలోకెడితే అక్కడ యింకో బాధ. కనిపించిన ప్రతివాళ్ళూ మీ ఆవిడను నారాయణరెడ్డిగారింట్లో చూశాము. జంధ్యాలగారింట్లో చూశాము. ఈమధ్య గొల్లపూడి మారుతీరావింట్లో కూడా చూస్తున్నాం అంటున్నారట.

దాంతో బయటకు వస్తే ఎవరినోట్లో నుంచి ఏమి వినాల్సి వస్తుందో అని ఆయన వీధిమొహం చూడ్డం మానేశారు. ఆయన సంసారంగొడవలు ఏం బాగా లేవనుకోండి.

విష్ణు: అయ్యో! అలాగా. బ్రహ్మను యీ మధ్యనే ఆ మాయగాంతం మీటింగులో కలుసుకున్నానే. నాతో మాటమాత్రమైనా అన్లేదే!

నార: ఆc ఏమని చెప్తారు స్వామీ! ఇలాంటి బాధలు ఒకళ్ళతో చెప్పుకునేవిటండీ. ఇంక ఆ శివశంకరం గార్ని చూద్దామంటే అదొక తంతు. వెనక పార్వతీదేవికి యిల్లే కైలాసంగా వుండేదా?

విష్ణు: అందుకేగా వాళ్ళను ఆది దంపతులన్నారు.

నార: అవునా. ఇప్పుడు ఆవిడకు క్లబ్బే కైలాసం అయిపోయింది. ఈ మధ్య ఒకసారి కైలాసానికి వెళ్తే ఆయన ఒక్కడే కూర్చుని పేకాట ఆడుకుంటున్నాడు. ఇదేమిటయ్యా! గిరిజాశంకరా!! అంటే ఏం చెయ్యను నారదా! మునుపట్లా పార్వతికి భరత నాట్యాలు, కూచిపూడి నృత్యాలు నచ్చడం లేదు. ఇప్పుడు ఆవిడకు డిస్కో డాన్సులూ, బ్రేకు డాన్సుల పిచ్చి ఎక్కువయిపోయింది అంటూ వాపోయారు. ఆవిడతో నాట్యం చెయ్యాలంటే ఆ డాన్సులే చెయ్యాలంటుందిట. సరే, నటరాజుని, ఆ మాత్రం చెయ్యలేకపోతానా అనుకొని ఈయన ఆ డాన్సులు చెయ్యబోతే, ఆవిడ మెప్పు పొందటం మాట అటుంచి, నటరాజుకి నడుం పట్టేసింది. దాంతో ఆయన నడ్డికి యింత ఝాండూ బామ్‌ను పట్టించి, 'ఇంక ఆ డాన్సుల జోలికి వెళ్ళడం మానుకున్నాడు. ఝాండూ బామ్ కాదు, New and Improved Ben-Gay వాడమని చెప్పి అదొకటి యిచ్చి యిలా వస్తున్నాను.

విష్ణు: అయ్యో! పాపం! అయితే మన శివశంకరం గారు నడుం నొప్పితో బాధ పడుతున్నారన్నమాట. అందుకేనా, యీ మధ్య కనుపించినప్పుడు ఎక్కడ్నుంచి రావడం అంటే ఫిజికల్ థెరపీకి వెళ్ళి వస్తున్నా అన్నాడు.

నార: అన్నమాటే. కాని బయట చల్లర దేముళ్ళు అనుకోవడం ఏమిటంటే, ఈయన తరచు భూలోకానికి వెంచేసి, గంగతో తిరిగిన తిరుగుళ్ళు, వేసిన వేషాలు అన్నీ అమ్మగారికి తెలిశాయి అని అందుకే ఆయన్ని యిలా గ్రౌండు చేసారని అనుకుంటున్నారు. నిజం దేముడికి తెలియాలి.

విష్ణు: హుష్, హుష్. అదిగో వస్తోంది. ఇంక ఆపెయ్యి నీపురాణం. అసలే అనుమానపు మనిషి. నువ్వు ఏదైనా పాడు. నేను తలాడిస్తూ వుంటాను. కర్ణాటక బాణీ వద్దు. కొత్త స్టైల్లో పాడు. Rock & Roll ట్యూను లో పాడు.

(అప్పుడు నారదుడు 'బ్రోచేవారెవరురా నినువినా' టకటకా అంటూ పాడుతూ వుంటాడు)

లక్ష్మి: (వస్తూ) ఆపవయ్యా! వెధవ పాటలూ నువ్వూనూ. మీ మొహాలు చూస్తుంటేనే తెలుస్తున్నది. మళ్ళ ఏదో గూడుపుఠాణీ చేస్తున్నారని.

విష్ణు: పుఠాణీ లేదు, బఠాణీ లేదు. ఎవరో భక్తులు నాకోసం ఆర్తనాదం చేస్తున్నట్లు కడుపులో తిప్పుతున్నది లక్ష్మీ.

లక్ష్మి: భక్తుల ఆర్తనాదం అయ్యుండదు. పొద్దునే వద్దన్నా వినకుండా ఆ గరుత్మంతుడి చేత యిన్ని పూరీలు, పెసరట్లు అవి, యివీ తెప్పించుకుని తిన్నారుగా. మరి కడుపులో తిప్పక ఏం చేస్తుంది.

విష్ణు: అందువలన కాదు దేవీ, ఇది నిజంగా భక్తుల ఆర్తనాదమే.

లక్ష్మి: ఎప్పుడూ ఏదో వంకచూసుకుని భూలోకంలోకెళ్ళి పడదామనే. ఏం పదహారువేలమందీ మళ్ళీ గుర్తుకు వస్తున్నారు కాబోలు.

విష్ణు: ఛఛ్ఛఛ్ఛ అదేమీ లేదు దేవీ. "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అన్నాను కదా. ఆ మాట గుర్తు చేయడానికి వచ్చాడు నారదుడు. అయినా భార్యలంటే గుర్తొచ్చింది నారదా. ఈ మధ్య భూలోకం వెళ్ళినప్పుడు నా Previous అవతారంలో ఉండే పదహారువేలమంది భార్యలందరూ ఏమైనారు? ఒక్కరూ నన్ను చూడ్డానికి రాలేదు.

నార: ఇంక వాళ్ళు మిమ్మల్ని చూడ్డానికి రారు. మీరే వాళ్ళను చూడ్డానికి వెళ్ళాలి టిక్కెట్లు కొనుక్కుని.

విష్ణు: అదేమిటి! వాళ్ళను చూడ్డానికి నేను టిక్కెట్లు కొనుక్కోవడమేమిటి!

నార: అదంతే మరి.

లక్ష్మి: అటు తిరిగి ఆయన్ను అడుగుతే ఏం తెలుస్తుంది? ఇటు తిరిగి నన్నడగండి. నేను చెప్తాను. మీ పదహారువేలమంది భార్యలు ఏమైనారో? సంభవామి యుగే యుగే అంటూ మాటకి ముందు చెప్పుల్లో కాళ్ళెట్టుకున్నట్టు అవతారాలు ఎత్తడానికి తయారవుతూ వుంటే మీ సంగతి తెలిసి, కాపురం నిలబెట్టుకోవడానికి నేనే వాళ్ళందర్నీ సినిమా తారలు అవమని శాపం పెట్టాను.

విష్ణు: అయ్యో! అయ్యో!!

నార: కానీ, స్వామీ ఆ శాపమే వాళ్ళ పాలిట వరమైంది. ఆ ద్వాపరయుగంలోని గోపికలందరూ, ఈ కలియుగంలో సినిమా తారలై వాళ్ళ హొయలు, వగలతో ప్రేక్షకుల్ని అలరిస్తూ మిలియనీర్లు అయిపోతున్నారు.

(ఇంతలో పెద్ద చప్పుడు వినిపిస్తుంది)

లక్ష్మి: అబ్బ! ఏమిటా శబ్దం నారదా! నా చెవులు గళ్ళుడిపోయాయి. ఈ మధ్య మరీ ఎక్కువయిపోయింది.

నార: తల్లీ! ఏం చెప్పను. దాన్నే జెట్ విమానమంటారు. నరుడు నారాయణ్ణే బోల్తా కొట్టించడానికి దీన్ని కనిపెట్టి మన గగన వీధుల్లో యిష్టం వచ్చినట్టు విహరిస్తున్నాడు. మునుపట్లా స్వేచ్ఛగా స్వర్గసీమల్లో విహరించడానికి వీల్లేదు తల్లీ. చెప్పుకుంటే సిగ్గు. మొన్న మధ్య విమానం క్రింద బడి తంబూరా విరగ్గొట్టుకున్నాను. ఒక చెయ్యి మెలి తిరిగింది. తెలివి తప్పిపోతే అశ్వని దేవతలు వొచ్చి అమృతం పట్టించారు.

లక్ష్మి: అయ్యో! అయ్యో! నిజంగానా నారదా?

నార: జగన్మాతవు. నీ దగ్గర అబద్ధమాడుతానా తల్లీ. పాటల్లోపడి మేఘాలు అడ్డు వచ్చినందున విమానాన్ని చూసుకోలేకపోయాను. అందుకే యిప్పుడు ఆకాశ వీధుల్లో తిరిగేటప్పుడు పాడటం మానేశాను. అప్పటి దెబ్బలకు నా శరీరం యింకా స్వాధీనంలోకి రాలేదు తల్లీ. అందుకే ఎందుకైనా మంచిదని యిటు మీద భూలోకంలోకి వెళ్ళినప్పుడంతా చెకప్ చేయించుకొంటున్నాను.

విష్ణు: అది సరే. ఇంతకూ ఆ ట్రంక్ కాల్ ఎక్కడి నుంచి లక్ష్మీ?

లక్ష్మి: ఆc ఏముందీ. ఎవరో రక్షించండంటూ. ఆయన యిప్పుడు రారు. రావడానికి వీల్లేదు. మరోదెప్పుడైనా చెప్పుకోండన్నాను.

విష్ణు: పిలిచిన వాళ్ళు నా భక్తులేమో దేవీ....

లక్ష్మి: ఆc ఈ రోజుల్లో భక్తులు కానివారెవరు? అయినా యిలాంటి లకాయి, లుకాయి గాళ్ళను ఎంతమందినని ఆపదల్లో అడ్డుపడి కాపాడుతాము?

విష్ణు: ఇదిగో చూడు శ్రీదేవీ, నువ్వు యిలాగ నాకూ, నా భక్తులకూ మధ్య అడ్డు రావడం ఏం బాగా లేదు. నా వస్త్రాలన్నీ పట్టుకురా. తగిలించుకుని బయలుదేరుతాను.

లక్ష్మి: నేనేమీ పట్టుకరాను. మీరు ఉడుంపట్టున వెళ్ళి, ఎక్కడో అవతారం ఎత్తితే మిమ్మల్ని వెతుక్కుంటూ నేను రాలేను.

అయినా అన్నీ ఇప్పటికిప్పుడు తోమాలంటే ఎలా? మా చెమ్కీ కోటు WASH కు వేశాను. ఆ గదా, శంఖం, చక్రం అన్నీ వైకుంఠంలో భోషాణంలో వున్నాయి. ఆ గరుత్మంతుణ్ణి చూడబోతే వారానికి నాలుగు రోజులు నాగా పెట్టేస్తున్నాడు. (నారదుని వైపుకు తిరిగి) ఈయన ఇలాగ అర్జెంటుగా వెళ్ళాలన్నప్పుడల్లా కూడా వెళ్ళలేక నా పని అవుతున్నది నారదా।

నారద: తల్లీ, మీరు అన్నీ పట్టించుకుని వెనకాల గరుత్మంతుడి మీద రండి. నేను, అయ్యగారు ముందుగా వెళ్ళి భక్తుల కష్టాలు విచారిస్తాం. మీరు రాగానే ఇబ్బంది కలుగకుండా సర్వ సదుపాయాలూ అమరుస్తాం.

లక్ష్మి: నారదా, నీ మాయ నాటకాలు లక్ష్మీదేవి నైన నాదగ్గర పని చేయవు. మీరిద్దరూ భూలోకానికి పారిపోవడానికి ఎత్తులు వేస్తున్నారు. భక్తుల్ని కాపాడ్డానికి వెళ్తున్నారో లేక ఆ దిక్కుమాలిన బాల్ గేమ్ క్రికెట్టు చూడడానికి వెళ్తున్నారో తెలుసుకోలేనంతటి తెలివితక్కువ దాన్ని కాదు (ఇంతలో విష్ణుమూర్తి ఏదో సర్దుకోవడం చూసి) ఏమిటి పరమాత్మా ఏమిటో సర్దుతున్నారు. సద్దులు గానీ కట్టడం లేదు కదా. క్రిందటి సారి యీ టైములోనే కదా బృహస్పతితో సహా అందరూ భూలోకానికి వెంచేశారు. దేవలోకంలో ఒక్క మగ పురుగుంటే ఒట్టు.

విష్ణు: ఆహాc ఏమీ లేదు దేవీ, నీవు శ్రమ పడకు.

లక్ష్మి: ఏమీ లేకుంటూకేం. ఇదేమిటి జగన్నాథా? మూట్లదేం.

విష్ణు: ఇది తెలియదా నీకు, ఇది నా జీవన రామలక్ష్మీ. అదే అమృతం. దీని కోసమే క్షీరసాగర మథనం జరిగింది. అప్పుడేగా నువ్వు పుట్టావు!

లక్ష్మి: నేను ఎప్పుడు పుట్టింది, ఎట్లా పుట్టింది మిమ్మల్ని అడగలేదు ఈ సీసా ఎక్కడ్నుంచి వచ్చిందీ అని అడుగుతున్నాను. ముంగి నుంచున్న నారదుడే తెచ్చి వుంటాడు. అయినా నీకిదేం బుద్ధి నారదా! నా కాపురంలో చిచ్చుపెట్టదలచుకున్నావా?

నార: అమ్మా! జగన్మాతా! మీరు అస్తమానం గంటగంటకూ కాఫీ సేవిస్తూ, స్వామివారిని మాత్రం అమృతం సేవించనివ్వక పోవడం అన్యాయం కాదా?

లక్ష్మి: కాఫీ, అమృతం ఒకటే నంటావా నారదా?

నార: తల్లీ! హాలాహలం ముందు పుట్టింది. అది Pure డికాక్షన్. దాన్నే Black Coffee అని నరులు వాడుతూ వుంటారు. తరువాత అమృతం పుట్టింది. దేవదానవులకు పంచగా మిగిలిన అమృతాన్ని సీసాల్లో పోసి, భూదేవికిస్తే ఆమె భూగర్భంలో దాచి వుంచింది. అందుచేత దీనికి అమృతగుణం వుంది. కానీ కలరు లేదు. స్వామి వారికి భక్తిపూర్వకంగా అందజేయమని భూదేవి చెప్పగా తెచ్చాను. నేను నిమిత్తమాత్రుణ్ణి తల్లీ. సీసా మూత విప్పి వాసన కూడా చూడలేదు.

లక్ష్మి: చూడక్కరలేదు. నీ మొహం చూస్తుంటేనే తెలుస్తున్నది. నువ్వు మా అయ్యగార్ని ఎలాగో ఒకలాగ భూలోకం తీసుకువెళ్ళడానికి వచ్చావని....

విష్ణు: భక్తుల ఆర్తనాదం ఇక నన్ను నిలవనీయడం లేదు. నన్ను వెళ్ళనీ శ్రీదేవీ..

ద్వా.పా: (ప్రవేశించి) అమ్మా, మీకు లేడీస్ క్లబ్ మీటింగుకు టైమవుతున్నది. మీకోసం పార్వతమ్మగారు, సరస్వతమ్మగారు చాలా సేపటి నుండే ఎయిట్ (WAIT) చేస్తున్నామని చెప్పమన్నారు తల్లీ.

లక్ష్మి: అవును సుమా, వీళ్ళ గొడవలో పడి ఆ మాటే మర్చిపోయాను. "మగదేవతలను భూలోకం వెళ్ళకుండా బంధించడం ఎలా? అన్న సమస్యపై opening speech నాదే కదా. పద.పద.

విష్ణు: నారదా?

నారద: అయ్యా

విష్ణు: పదవయ్యా! భూలోకంలో వెళ్ళిపడటానికి ఇంత కంటే మరి ఛాన్సు దొరకదు, ఆవిడగారి ఉపన్యాసం అయ్యేలోపు మనం ఇక్కడి నుండి జెండా ఎత్తేద్దాం.


నారద: ఊఁ.. పదండి. పదండి. మీరు తొందరగా బయలుదేరితే ఈ రోజు న్యూజెర్సీలో, అక్కడ వున్న మన తెలుగు సంఘం సభ్యులు జరుపుతున్న సంక్రాంతి సంబరాలు కూడా చూడవచ్చు. పైగా ఇవ్వాళ మాంచి హాస్యనాటిక ఏదో వేస్తున్నారట. మనకు ఆహ్వానం కూడా వచ్చింది.

విష్ణు: చెప్పవేం మరి. పద. పద. తొందరగా వెళ్తే ముందు సీటుల్లో కూర్చోవచ్చు.

నార: నారాయణా. నారాయణా.

లక్ష్మి: (ఇంతలో వెనుక నుంచి) వెళ్తే వెళ్ళారుగానీ, వచ్చేటప్పుడు మాత్రం దారిలో ఇండియా సారీ ప్యాలెస్ లో ఆగి ఏవో కొత్త రకాలు వచ్చాయట. నాలుగు రకాల చీరలు పట్రండి. ఈ కంచిపట్టు చీరలు మోయలేక నా పని అవుతున్నది.

— సమాప్తం —




**FREE:** Get 1 N.Y. Lotto Ticket Free with Each Conversion

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

R.K. VIDEO DUB — PAL • NTSC • SECAM

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377

(718) 639-2881 • 1-800-734-0880 (Within N.Y.S.)
1-800-851-8514 (Outside N.Y.S.)

Or visit any of our following locations

**QUEENS:** R.K. VIDEO DUB. INC at SAM & RAJ
37-08 74th St., Jackson Heights, NY 11372 (718) 803-1013. Ask for LILU
**MANHATTAN:** 1182 Broadway, Suite 1607, N.Y., N.Y. 10001
(212) 213-8457 11AM-5PM
**FLORIDA:** 1871 NW 20th St., Miami, FL. 33142
(305) 226-7531, 1-800-321-6166 Ask For GINA
BOMBAY, INDIA: 483832, 481468. Ask For PRATAP

**AVS AND CEL CONVERTERS ON SALE**

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

## LAKSHMI PALACE

*************************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

## Livingston Pediatrics
(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

********************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
********************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901
(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816
(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE


(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocer
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi
Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

# ముసుగు



తమిళ మూలం : 'తామరై మణాలన్'

తెలుగు : కాలిపు వీరభద్రుడు

జపానువాళ్ళు రాత్రింబవళ్ళు మేల్కొనే వుంటారట. పగలంతా కష్టపడి పనిచేసి రాత్రి ఆనంద జీవితం గడుపుతారట. నాకూ, నాన్నకీ జపాను పద్ధతి బాగా నచ్చుతుంది. అంచేత మేమిద్దరం అలాంటి జీవితమే గడుపుతున్నాం. అంటే నాన్న పగలు కష్టపడితే నేను రాత్రిళ్ళు ఆనంద జీవితం గడుపుతాను. కష్టపడి పని చేస్తూ చేస్తూ బోలెడంత ఆస్తినీ, నన్నూ వదిలేసి ఒకానొకనాడు నాన్న కాలం చేశాడు.

నేనిప్పుడొక్కడ్నే పనిచేస్తున్నాను. నాది రాత్రి డ్యూటీ. నాన్న ఉదయం ఆరుకి బయలుదేరితే సాయంకాలం ఐదు కొచ్చేవారు. ఆఫీసులో ఎంతో కష్టపడి పనిచేసేవారు. నేనూ అంతే. సాయంకాలం ఆరుకి నైట్ డ్యూటీ మొదలెడితే ఓ పట్టాన ఇంటికి వచ్చేవాణ్ని కాను.

ఎవరన్నా నైటివ్ అమెరికా, నైటివ్ పేరిస్‌లాగ నైటివ్ మెడ్రాస్ పిక్చర్ తీస్తే నాలాంటివాడి సలహా తీసుకోవాలి. రాత్రి లాస్ట్ షో వరకూ సినిమా హాల్లో వుంటాము. గస్తీ తిరగడం పూర్తిచేసి కేశవన్ నాయర్ క్లబ్‌లో టీ తాగుతాము. అప్పటికి మూడవుతుంది.

* * *

కేశవన్ నాయర్ టీ కొట్టు తెల్లవారే వరకు వుంటుంది. నాలాంటి వాళ్ళు తప్పని సరిగా అక్కడి కొచ్చి దుకాణం బయట కాలు విరిగిపోయిన బెంచి మీద కూర్చొని టీలాగ వుండే 'స్పెషల్' టీ తాగుతారు. ఎవరి కోసం చూసినా మానినా నాకోసం మాత్రం తప్పనిసరిగా ఎదురుచూస్తాడు నాయరు. హోరున వర్షం పడుతున్నా నేను మాత్రం టీ తాగడానికి తప్పక వెళతాను. పాసిపోయిన గారెలు వగైరా తింటావని నా కోసం ఎదురుచూస్తాడు. ఆ తినుబండారాల్ని అద్దాల బీరువాలోంచి తీస్తాడు. విచిత్ర మేమిటంటే ఆ బీరువాకి అద్దాలు లేవే లేవు.

అవాళ చలి బాగా వుంది. సన్నగా వాన తుంపర పడుతూంది. ఆనంద్ టాకీస్‌లో ఇంగ్లీషు పిక్చరు చూసి నాయర్ టీ కొట్టుకి బయలుదేరేను. ఆ ఫిల్మ్ 'పెద్దలకు మాత్రమే' ప్రొడ్యూసర్ నిర్మించినప్పుడు నేనెందుకు మాడను. నేనలాంటి ఫిల్మ్‌లకే గదా వున్నాను. అందునా ఈ ఫిల్మ్ పాశ్చాత్య పద్ధతిలో 'పెద్దలకు' మాత్రమే తీశారు.

నాయర్ దుకాణం కొచ్చి "ఏమైనా వుందా?" అని అడిగాను. నాయర్ నిద్రలేని కళ్ళు నులుముకుంటూ "అన్నీ వున్నాయ్" అన్నాడు.

"అంటే, ఇవాళ అన్నీ మిగిలిపోయాయన్న మాట. సరే, తీసుకురా."

నాయర్ నెమ్మదిగా లేచేడు. నేను బయటే నిల్చున్నాను.

"లోపలికి రా." నాయరు పిలిచాడు.

"వాన తుంపర పడుతూంది. బయటే బావుంటుంది."

వర్షం పడుతూన్నప్పుడు బయటే బావుంటుంది. అలాంటప్పుడు లోపల పొయ్యిదగ్గర, బయట దుకాణం ముందు - ఈ రెండే సురక్షితమైనవి. లోపల నిల్చుంటే చూరుకి వేలాడే పట్లు చచ్చిన బల్లులు వగైరా మన మీద పడతాయి.

ఇంతలో కరెంట్ పోయింది. నాయర్ వెలిగించిన కొవ్వొత్తి పట్టుకొని అటు-ఇటు తిరుగుతున్నాడు.

"ఇవాళ కరెంట్ కేమొచ్చిందీ?" నే నన్నాను.

అతనెప్పటిలాగే "వర్షం గదా, ఫ్యూజు లెగిరిపోయాయి" అని అన్నాడు.

కరెంట్ బిల్లు కట్టకపోతే ఫ్యూజులు తీసేసినప్పుడు కూడా నాయరలాగే అంటూంటాడు.

తినడానికి నా ముందు బండులు పెట్టి నాయర్ టీ వెయ్యడాని కెళ్ళేడు.

అంతలో "అమ్మా" అనే మాట వినిపించింది. ఓ సెకెండ్ సేపు తినడం ఆపాను. చీకటి గదా, భయం వేసిందనుకున్నాను. తింటూన్న ఈ బండులోంచే పీక నులిమేస్తున్నప్పుడు వచ్చిన శబ్దం లాంటిది వచ్చిం దనుకున్నాను. నాయర్ దుకాణంలో అమ్మే వస్తువుల మూలంగా అప్పుడప్పుడు దుస్సంఘటనలు జరుగుతూ వుంటాయి. అంచేత బండులోకి కళ్ళుపెట్టి మరీ చూశాను. ఏమీ కనిపించలేదు.

"నీకూ ఈ శబ్దం వినిపించిందా?" నాయర్ని అడిగేను.

"ఏదీ?... ఓ అదా, ఆ ఖాళీ సందులో ఏదో దెయ్యమేమోలే." ఇలాంటివి తనకి మామూలే అన్నట్టుగా నాయరన్నాడు. కాని బయట చీకట్లో నాకు భయం భయంగా వుంది.

అంతలో ఆ శబ్దం మళ్ళీ వినిపించింది. నా కిప్పుడు భయం తీరిపోయింది. శబ్దం వస్తూన్న వైపు ధైర్యంగా చూశాను. అక్కడికి నాలుగో దుకాణం ముందు ఏదో మూటలాగ కనిపిస్తూంది. అందులోంచే ఆ శబ్దం వస్తూంది.

దెయ్యం కాదది; దెయ్యం కంటే డేంజరస్; ఓ యువతి! లోకంలో స్త్రీ కంటే ప్రమాదకరమైన ప్రాణి మరొకటి లేదని పురుషుడంటాడు. అయినా ఆడమనిషితో సంబంధం పెట్టు కోవడమనే మూర్ఖత్వం మాత్రం వదల్లేదు. నేనూ మగాడ్నే. ఇలాంటి మూర్ఖత్వంలో చాలాసార్లు కొట్టు కుపోయాను. అందుకే అనుభవ పూర్వకంగా చెబుతున్నాను.

దగ్గరకి వెళ్ళి చూశాను.

డేంజరస్! అందమైన అమ్మాయి - ఆ రోజుల్లో... ... అలాంటి సీను సినిమాలో వుంటే సెన్సార్ వాళ్ళు కట్

వేసేస్తారు. కాని ఇక్కడెవ్వరూ కట్ చెయ్యలేదు. దూరంగా వున్న కరెంట్ దీపం వెలుతురు మసకగా ఆమె మీద పడుతూంది. ఆమె అవయవాలన్నీ ఆకర్షణీయంగా వున్నాయి. గాఢ నిద్రలో వుందామె. అందగత్తె. కాని ఆమె అందాల మీద ఏ ఆచ్ఛాదనా ముసుగూ లేదు. అర్థనగ్నంగా వుంది. మా ఈ ప్రాంతంలో అందమైన అమ్మాయిలు లేరని కాదు. కాని ఇంత అందమైన అమ్మాయిని నేను చూడలేదు.

* * *

ఆమె బిచ్చగత్తె కాదు. సాహస యువ కులమైన మేము ఆ అమ్మాయిని అడుక్కోనిస్తామా. ఆస్పత్రికన్నా పంపుతాం. లేదా, సేవాసదనానికన్నా పంపుతాం. ఈ యువతి మద్రాసు కొత్తగా వచ్చినట్టుంది. మద్రాసు సంగతి తెలిసే వుంటే ఇలా కట్టేసి వున్న కొట్టు ముందు నిద్రపోదు - ఇలా ఎన్నో ఆలోచనలతో నాయర్ దగ్గరి కొచ్చాము.

"అక్కడో అమ్మాయి నిద్రపోతూన్నట్టుంది" నాయర్‌తో అన్నాను.

"ఏవిటీ, అమ్మాయా?!" అమ్మాయి అనే మాటలో ఏం గారడీ వుందోగాని నాయర్ నిద్ర కళ్ళు తళుక్కుమన్నాయి. ఒక్కుదుటన లేచి "ఎక్కడండీ, ఎక్కడ?" అని అడిగాడు.

"అదిగో, ఆ కొట్టు ముందు. బొమ్మలాగ పడుందక్కడ. కట్టుకున్న చుక్కల చీర వొంటి మీద పూర్తిగా లేదు."

"ఓ, ఆ అమ్మాయా; ఇవాళుదయమే పల్లెనుంచి వచ్చింది. అంతకు ముందు మంచీ నాకు తెలుసు. పాపం, ఏవో కలలు కంటూ ఈ వూరొచ్చింది. రాత్రి ఎనిమిదప్పుడు ఆరు పైసలిచ్చి టీ ఇమ్మంది. వీళ్ళంతా వెళ్ళిపోయాక రా అన్నాను. అలాగే వెళ్ళిపోయింది. ఇప్పుడక్కడ వుందా."

ఆమెకి టీ ఇవ్వకుండా నాయర్ తర్వాతెందుకు రమ్మన్నాడో ఎవరికి తెలీని సంగతి?

ఆ అమ్మాయి ఇంకా అదే పోజులో నిద్రపోతూంది. ఇద్దరు పెద్ద మనుషులు తన దగ్గరికి రాలేక పదడుగుల దూరంలో వున్నారని ఆమెకు తెలీదు. విజయాలీగల వ్యాపారస్తుని కొడుకుగా నేనో పెద్దమనిషి నెందుకు కాను? అలాగే పెళ్ళాం, నలుగురైదుగురు పిల్లలూ వున్న నాయర్ కూడా పెద్ద మనిషెందుక్కాడు!

ఇద్దరమూ పెద్ద మనుషులం కావడం చేత ఒకరితో ఒకరం మా మనస్సుల్లోని కోరికల్నెలా చెప్పుకోగలం? నిద్రపోతూన్న ఈ సౌందర్యానికి హీరో ఎవరు? నాయర్‌కీ నాకూ మనస్సుల్లో ఘర్షణ మొదలయింది. ఓ గంటన్నర వరకూ మా ఇద్దరం అలా బుర్రల్ని ఉపయోగిస్తూ వుండిపోయాం. అయితే మా మనస్సుల్లో ఏమిటి జరుగుతుందో నేను కరెక్ట్‌గా చెప్పలేను.

చినుకులు పడుతూన్న విషయం గుర్తే లేదు. టీ కొట్టుకి ఎవ్వరూ రాలేదు. మేమిద్దరం అలా ఆ ఆరు బయట ఏవేవో మాట్లాడుకుంటూ నిల్చుండిపోయాం. మా దృష్టి ఆ అమ్మాయి మీదే వుంది. అంతేగాని మేమిద్దరం ఒకర్నొకరం చూసుకొని మాట్లాడ లేదు.

"వాన పడుతూంది, కొట్టు కట్టేసి ఇంటికి పోగూడదా నాయరూ. మీ ఆవిడా, పిల్లలు చూస్తుంటారు" నాయర్నక్కడ్నుంచి పంపేయాలని నా ఎత్తు.

"మరి మీరు?"

"నాదేముందిలే, ఒంటరివాడ్ని. మా ఇంట్లో ఏమీ తోచి చావదు. ఇక్కడ కొంచెం సేపుండి తర్వాత ఇంటికి పోతాను. నాలాగ నువ్వెంత సేపని ఇక్కడుండగలవు, పెళ్ళాం పిల్లలున్న వాడివి?" నాయర్ మనస్సులోకి పిల్లల మీద ప్రేమ అనే ఇంజక్షనిస్తూ మర్యాదగా పోటీ నుంచి తప్పుకోమనే హెచ్చరిక కూడా ఆ మాటల్లో ఇమిడ్చేను.

"ఏం పిల్లల్లెద్దురూ, ఓ మర్యాదా పాడా? అయినా ఇప్పుడు వాళ్ళంతా మాంచి నిద్రలోవుంటారు." నాయర్ దారి మార్చాడు.

మా ఇద్దరికీ ఇవాళ 'శివరాత్రి'లా వుంది. ఏమిటి చెయ్యాలా అని ఆలోచించాను. నా దగ్గర మాంచి నిద్ర మాత్రలున్నాయి. అవి వేసుకుంటే నాయర్‌కి నిద్ర ముంచుకొచ్చేస్తుంది. కాని నాయరేం తక్కువ తిన్లేదు. అతని కిప్పుడో గూండా దొరికితే వాడికి డబ్బులిచ్చి నన్ను నా ఇంట్లో పడేటట్టు విసిరింపించేస్తాడు.

ఇంతసేపూ బుర్రలతో చేసిన మా యుద్ధం ఆగిపోయింది.

మా ఇద్దరిలో హీరో ఎవరో తేల్చుకోలేకపోయాం. అప్పుడే మూడో వ్యక్తి విలన్‌లా ప్రవేశించాడు.

అతని పేరు కాపాలి. ఈ ప్రాంతంలో పేరుమోసిన దుర్మార్గుడు. వాడ్ని ఎవరూ ఎదిరించలేరు.

నాయర్ వెనక నుంచి వచ్చి అతని వీపు మీద చరుస్తూ కాపాలి అన్నాడు - "వానలో ఏటి సేత్తన్నావు నాయరూ, నువ్వు కూడా తాగినావేటి? ... ... ఏటలా సూత్తావు. నాకో సింగిల్ టీ చెయ్. పస్టు క్లాసుగా వుండాల. ఆ"

నాయరింక అక్కడ నిలబడాలన్నా నిలబడలేదు. మొదటి కారణం బిజినెస్సయితే, రెండోది కాపాలంటే భయం. అంచేత నాయర్ కొట్టు లోపలికి పోయాడు. అయినా వెనక్కి చూడ్డం మానలేదు.

నేననుకున్నదంతా అయిపోయింది. కాపాలి ఆ దృశ్యాన్ని చూసేశాడు.

"ఆ కనిపిస్తూన్నది ఎవరో పిల్ల గదండీ" కాపాలి నన్నడిగాడు. అలాంటప్పుడు ఎలా వ్యవహరించాలో నాకు తెలీదు గనకనా? అందుకే "ఎక్కడ?" అని ఏమీ ఎరగనట్టు అడిగాను.

"అదుగోండి, అక్కడ... ..." అంటూ కాపాలి నాకా అమ్మాయిని చూపించాడు. ఎంతో అమాయకుడిలాగ నేనా అమ్మాయి వైపు వెళ్ళసాగాను.

నేనూ, నాయరూ భయపడిన చోటుకి కాపాలి వెళ్ళిపోయాడు. పెద్ద మనుషుల మిద్దరం గుద్దులాడుకున్నాం. కాపాలి పనిచేసి చూపించాడు.

నాయర్ దగ్గరికి పరుగెత్తాన్నేను. నాయర్ మనస్సూ, దృష్టీ అక్కడ పనిలో లేవు. తడబడిపోతూ ఒకదాని కొకటి చేసేస్తున్నాడు- టీ పొడికి బదులు పాలు, పాలుకి బదులు పంచదార, కెటిల్‌లో పొయ్యబోయి గ్లాసులోను టీ పోసేస్తున్నాడు.

మేమిద్దరం బయటికొచ్చి చూడ సాగేం. మా మనస్సులకి గట్టి దెబ్బే ఇది.

కాపాలి తన లుంగీ ఊడదీశాడు. మేం నిలువు గుడ్లేసుకుని చూస్తున్నాం. తన మెడలో వుండే పొడవైన స్కార్ఫ్ తీసి కాపాలి మొలకి చుట్టుకున్నాడు. అర్థనగ్నంగా పడివున్న అమ్మాయి మీదికి లుంగీ విసిరేడు. ఆమెను లుంగీతో కప్పేడు.

"ఏం మూర్ఖత్వమో ఈ ఆడపిల్లలకి, రోడ్డంచున పడుకోవడమా! ఏ దొంగ నాయాలన్నా సూత్తే... ..." అని అంటూ కాపాలి మా వైపు పులిలాగ రాసాగాడు.

మేమిద్దరం బొమ్మల్లా నిలబడిపోయాం.

కాపాలి మూడొంతులు నగ్నంగా వున్నాడు. అతని నడుం చుట్టూ స్కార్ఫ్ మాత్రమే వుంది. కాని సజ్జనత్వాన్ని, పెద్దమనిషి తరహాని నిండుగా కప్పుకొని హుందాగా కనిపిస్తున్నాడు. మా వొంటి నిండా విలువైన బట్టలున్నాయి. అయినా మా హృదయాలు నగ్నంగా బోసిగా వున్నాయి. మేం 'పెద్ద మనుషులం' గదా. అదే మా ముసుగు.

## వక్రీభవనం

నేనిప్పుడు రెండు సమాంతర ఛాయల మధ్య నిలుచున్నాను
రెండు ఛాయలూ రెండు ఉక్కు పాదాలా?
ఇరువైపులా కోస్తున్న రెండు ఖడ్గ ప్రవాహాలా?
కాపలా కాస్తున్న రెండు పడగలా?

సందిగ్ధ క్షితిజ రేఖమీద చిట్లుతున్న రేపటి నేత్రాలు
డాలర్ అంచుకు అంగరేసి ఉంచిన ప్రాణాలు
మధ్య యుగాల పాషాణ ఖండాలకు
ఎదురు నిలిస్తున్న అక్షర శిరస్సులు
నూతిలో దిగబడ్డ అంధ భిక్షువులా
పట్టుదొరకని వేళ్ళతో కొట్టుకునే సముద్రం
బింబ ప్రతిబింబాలు రూప భేదాలే

ఎప్పుడో కంటకం విరిగిన కంఠం
ఇప్పుడు కత్తుల బావిగా మారుతుందనుకున్నామా?
కలలకు మొలిచిన కొమ్ములు
పగటికనుపాపల మీద శ్వేతపుష్పం కాక తప్పదు
కన్నీటిధార మీదనైనా వక్రీభవనం తప్పదు
వక్రరేఖల యమపాశపు సప్తవర్ణ రక్తధార తప్పదు
మనిషిని ప్రేమించటం ప్రశ్నించటం నేరం కదా!
దేవుణ్ణి నిలదీయటం ఘోరం కదా!
ఏకకేంద్ర వృత్తాల నేపథ్యాలు ఛేదించి
నాటకాన్ని అర్థాంతరంగా ఆపెయ్యటం
ఘోరాతి ఘోరం కదా!

మనిషి ముఖం మీది జంబాల పటలాన్ని
ఛేదించిన నేరానికి
శిలా మకుటాల శిలువలు తప్పవు
కలల కన్నీళ్ళ ఉరికొయ్యల మధ్య
శివ పూజలూ తప్పవు
పాయలు పాయలుగా ప్రవహిస్తున్న వృక్షాలు ఊర్ధ్వమూలాలై
అంగుళులు ముకుళించకా తప్పదు
రెండు శబ్దాల మధ్య అనివార్య విరామం
నా రెండు అరచేతుల మధ్య సూర్యగోళం

— పెన్నా శివరామకృష్ణ



"ఎవ్వరా నా ఫోటోకి దండ వేసి పూజ చేసింది" మండిపడ్డాడు గురువు.
"మీరే కదా! గురువులని పూజించవలెను అని చెప్పారు" ముక్త కంఠంతో చెప్పారు విద్యార్థులు.

—గొల్లపూడి శైలజ

# తాంత్రికుని స్తోత్రం

పి.వి.జి

నాకోసం వ్రాసుకున్న పద్యం
నారహస్యాన్ని దాచుకున్న శ్లోకం
నాహృదయం ప్రేమించిన సంగీతం
నాఅంతరాత్మ ఊహించిన ఆనందం
నీవిచ్చిన చైతన్యానికి
నేనిచ్చిన నవభావం.

నువ్వుతలచిన మరుక్షణం నిన్ను నేనుపలకరించలేదని
నామనస్సు మథనపడింది.
నువ్వుకోరినంతసేపు నీతోసంభాషించలేదని
నాచిత్తం తత్తరపడింది.

అందరిముందు జంకువిడిచి
నీఅందముమెచ్చి పొగడితినని
కందిన నీముఖతరుణారుణ
కాంతులలో నాకు చికట్లుకమ్మె.

మీరు తమరను మర్యాదలుమాని
నువ్వునీవని చనువుగ పిలచుచు
మనసునకు దరిచేరబోతినని
కటువులాపలసారించు నెర్రని
కంటిచూపుల నన్నదరించితివమ్మ.

రాతిబొమ్మవయి దేవతావిగ్రహమై
ప్రదక్షిణములువేయు వేలాదిరసజ్ఞుల దరిచేరదీసి
అసూయలను నాలోన రేకెత్తితివమ్మ.

వీణాతంత్రీనాదవిపంచి
నీవాగామృతధారలవడిలో
నీస్వరరాగసుధాస్రవంతిలో
నీసందర్శనవిస్మయభ్రమలో
నీకోరచూపుల జాణతనముల
నెరుగని గాఢత చిక్కెను నామది.
నీలోకంలో విహరించి
నీభావనలను గ్రహించి
నీమనసుకు సంతృప్తినిచ్చు
ఆధ్యాత్మికశక్తి పొందు
అనురాగమంత్రబీజం
కనికరించి ఉపదేశించవమ్మ
నాసర్వస్వము నీకర్పించెద
రాతిబొమ్మనై నీలోకలసే
దైవత్వమిచ్చి కనికరించవమ్మ.

# ఆ ఒక్కనిముషం

జయప్రభ

ఎన్ని గంటలైనా గడచి పోతాయి కానీ.
ఆ ఒక్కనిముషం మాత్రమే గడవదు.
గడియారంలో ముల్లు కూడా
అక్కడే ఆగిపోతుంది.
రోడ్డుమొదట్లో చిక్కుపడిపోయిన చూపుకూడా
అక్కడే ఆగిపోతుంది.
అనుకున్న ఆ ఒక్కనిముషం కదలదు
తనగుప్పెట్లో భవిష్యత్తుని మూసి
చూపించకుండా ఊరిస్తుంది
ఆ నిముషం వెనక
అంతాశూన్యమేనన్న భయం

రాబోతూ ఉత్కంఠని రేపి
రాకుండా ఆగిపోయిన అతిథిలా
ఈనిముషం రాదు
వెనక్కి వెళ్ళిపోదు
దూరంగా నిలిచి అర్థంకాని ప్రశ్నలా
అందని ఎండమావిలా వెక్కిరిస్తుంది

ఇలాంటప్పుడే
కాలంమీద అనుమానం
బతుకుమీద అనుమానం
ఆశమీద అనుమానం
మనసుమీద అనుమానం
ఏనిమిషాన్ని నమ్మలేని
నిరాశదో
గుడ్డి వెన్నెల్లా
మసకగావిస్తరిస్తుంది

ఒక్కోసారి
ఆశ పుంజుకుందిక
అల్లాడిన్ దీపంకోసం
వెతుకుతాను
పనిలేనిబ్రహ్మరాక్షసిచ్చి ప్రార్థిస్తాను.

కాలాన్ని కదలించమని
నిముషాన్ని కరిగించమని
ఎదురుచూసే మనస్తత్వాన్నించి
మనసుని అదిలించమని
రాగినీకాక
విరాగిని కాక
బతుకు వెళ్ళదీసే మంత్రమేదో నేర్పమని।

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

## TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

## త్రికరణ శుద్ధి — కూనప్పలి వేంకట చలపతి శర్మ ... FLUSHING, NY.

వేదములు సర్వప్రాణికోటికి ఉపయోగకరమైన విజ్ఞానరాశి. ప్రత్యేకించి మానవులు, ఇహలోకమునందు సుఖమయమైన జీవితమును గడుపటానికి, వేదములు తగినన్ని మార్గములను ఉపదేశించినవి. ఆ మార్గములలో ముఖ్యమైన సాధనము త్రికరణముల ద్వారా సాధింపతగినవి.

త్రికరణములనగా, మనస్సు, వాక్కు, శరీరము. ఈ మూడు పవిత్రముగా, శుద్ధిగా, నిష్కల్మషముగా ఉపయోగింపబడినచో ఇహ జీవితము సుఖమయము గును. మనస్సులో ఏదైతే అనుకుంటామో, అదే చెప్పటం, ఏదైతే చెబుతామో, అదే చెయ్యటం, త్రికరణ శుద్ధి అనబడుతుంది. అట్లుకాక లోపల (మనస్సులో) ఒకటి తలచి బయటికొకటి చెప్పి, మరొకటి చేసినప్పుడు, ఇతరులకే కాక, ఎప్పుడో ఒకప్పుడు, తనకు కూడా తీరని నష్టం కలుగుతుంది. ఇహజీవితంలో శుద్ధి సాధించలేకపోతే మోక్ష మార్గాన్ని ఆలోచించ డానికే అర్హత లేదు. కనుక త్రికరణ శుద్ధితో చేసిన ఏపని అయినా తప్పక సత్ఫలితాన్ని కలిగించగలదు. మనస్సులో అనుకున్నది, లేదా తన మనస్సులోని ఆలోచనా సరళిని, మార్గాన్ని, ఇతరులకు మాటల ద్వారా చెప్పకుండానే తన మనస్సును ఇతరులకు తెలియజేసేందుకు శారీరకంగా వేషధారణలో కొన్ని ప్రత్యేకతలను మనకు వేదాలు ఉపదేశించాయి. ఒక ఉదాహరణ ద్వారా ఈ విషయాన్ని విపులంగా చెప్పవచ్చు. ఏ పండైనా పైన పసుపు రంగుగా వున్నప్పుడు లోపల తీపిగా వుందని, ఆకుపచ్చ రంగుగా వుంటే, లోపల తీపిగా లేదని మనందరికీ సామాన్యంగా తెలిసిన విషయమే. అంటే పైకి కనిపించే రూపం కాని, వేషం కాని లోపలవుండే గుణాన్ని, తత్వాన్ని తెలియచేస్తుంది. అట్లాగే మన యొక్క వేషధారణను బట్టి, మన అంతర్యం వెల్లడవుతుంది. ఒకప్పుడు, ఈ వేషధారణ మోసం చేసేందుకు కూడా ఉపయోగబడుతుంది. పైన పసుపు రంగుగా వుండే పండును, తీపిగా వుంటుందని తింటే.... అది పుల్లగా వుంటే, పండు యొక్క రంగు మోసం చేసినట్టే. అదేవిధంగా, అంతర్యం (మనస్సు) మంచిగా వుండి వేషధారణ దానికి విరుద్ధంగా వుంటే ఆ మంచి ఇతరులకు ఉపయోగబడదు. రక్షకభటుల దుస్తుల్లో వున్న దొంగలు మోసం చేసేందుకు వీలు ఎక్కువ. వేరే దుస్తుల్లో వుంటే, రక్షకభటుల వల్ల ఉపయోగం తక్కువ. అందుచేత సమాజంలో ప్రతి వృత్తి వారికి వారి వారికి తగ్గ వేషధారణ వుంది. ఈ వేషము మనస్సును ప్రతిబింబిస్తుంది. మూడు కరణములలో మొదటిది అయిన మనస్సు, వేషధారణ ఒకదానితో ఒకటి ఐక్యమయినప్పుడు అంతఃకరణ శుద్ధి అనబడుతుంది. మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము – ఇవి కొద్ది తేడాలతో, ఒకే అర్థాన్ని సూచిస్తాయి. వీటన్నింటికీ కలిపి అంతఃకరణము అని పేరు.

రెండవది అయిన వాక్కును పవిత్రంగా వుంచడం వాక్శుద్ధి. వేషధారణ మనస్సును ప్రతిబింబించినట్లుగానే మనం మాట్లాడే మాటలు మన మనస్సును ప్రతిబింబింపచేయాలి. ఒకరికి సహాయం చేయాలి మనస్సులో వున్నా అది బయటకు వాగ్రూపంలో వెల్లడి కాకపోతే, సహాయం పొందే వ్యక్తికి అది అవసరంలో ఉపయోగించుకోలేకపోవచ్చు. ఇక్కడ ఒక న్యాయస్థానం చెప్పిన సూక్తిని ఉదహరించవచ్చు. "JUSTICE must, not only be done, but must also, appear to be done." పవిత్రమైన మనస్సును వాగ్రూపంలో తెలిపేటి చెయ్యటమే వాక్శుద్ధి అనిపించుకుంటుంది. కృష్ణ యజుర్వేదంలో, దీని గురించి ఒక ఉపాఖ్యానం వున్నది. ఒకప్పుడు, మనస్సు, వాక్కు, నేను గొప్పంటే, నేను గొప్ప అని వాదించుకున్నాయి. ఎవరు గొప్పో తెలుసుకునేందుకు, ప్రజాపతి దగ్గరకు వెళ్ళారు. ప్రజాపతి ఈ విధంగా వివరించాడు. "ఏదైతే మనస్సులో అనుకొనబడుతుందో అదే వాక్కు చెప్పగలదు. మనస్సులో అనుకోకుండా వాక్కు చెప్పలేదు. కనుక వాక్కు మనస్సుకు దూత మాత్రమే. ఇది నిశ్చయము. వాక్కుతో చెప్పినది సత్యము. వాక్కుతో చెప్పకపోయినా, సత్యము మనస్సులో దాగగలదు." (మనస్సులో వున్న సత్యానికి ఋతము అని పేరు)". ఈ విధంగా ప్రజాపతి చెప్పినప్పుడు వాక్కుకు ఆగ్రహం కలిగింది. అయినా ప్రజాపతి నిష్పక్షపాతంగా వ్యవహరించాడు. కనుక, పవిత్రమయిన మనస్సు, పవిత్రమయిన వాక్కుగా తాదాత్మ్యం చెందినప్పుడు, వాక్శుద్ధి అవుతుంది.

ఇక మూడవది అయిన శరీరశుద్ధి. (శరీరానికే కాయము అని పేరు) ఇంద్రియాల సమూహమే శరీరము. మనం ఆలోచించే విషయాలు ఆచరణలోనికి రావాలంటే, అయిదు కర్మేంద్రియాలు, అయిదు జ్ఞానేంద్రియాల వల్లనే కలగాలి. చర్మము, కన్ను, చెవి, నాలుక, ముక్కు – ఈ అయిదు జ్ఞానేంద్రియాలు. వాక్కు, చేతులు, పాదములు, పాయువు, జననేంద్రియాలు – ఈ అయిదు కర్మేంద్రియాలు. మనస్సులోని భావాలు ఈ ఇంద్రియాలలో ఏ కొన్నింటివల్ల నయినా ఆచరణలోకి రావాలి తప్ప ఇతరత్రా కాదు. కనుక మనస్సుకు తగ్గట్లుగా ఇంద్రియాలు ప్రవర్తించినప్పుడు, శరీరశుద్ధి కలుగుతుంది. తద్వారా మనస్సు, వాక్కు, శరీరము అవిరోధాన్ని, అంటే ఏకమత్యాన్ని పొంది ఒకటిగా నిలచి తనకు, ఇతరులకు కూడా సుఖాన్ని, సంతోషాన్ని కలిగిస్తాయి.

మంచి ఆలోచించు, మంచిని చెప్పు, మంచి చెయ్యి, మంచి విను, మంచి చూడు — ఈ సూక్తుల ఆచరణే త్రికరణ శుద్ధి.

---

ANSWER TO LAST MONTH'S QUESTION OF THE MONTH — KVR

Q' : Which is the largest hotel chain in the world ?
A : Holiday Inn, with headquarters at Memphis, TN.

---

TELUGU JYOTHI'S QUESTION OF THE MONTH

Q : Which is the largest uncut diamond in the world ?

Answer in next issue

From the President:

Dear Members/Guests:

We are getting ready to celebrate Sangeetha Murthy Day on February 23 and Ugadi on March 23rd. Please mark your calendar and plan to participate in the programs.

A large number of children and adults expressed interest in participating in Sangeetha Murthy day. We are pleased that there are so many non-telugus interested in this program. We are celebrating this event in cooperation with Telugu Cultural Center since 1985.

We will start the Ugadi Program with dinner and a brief general meeting and then continue with the cultural program. We are also planning to repeat the Telugu Exhibit which we had at the Deepavali program.

On January 12, the Telugu Cultural Center (TCC) celebrated Sankranti with feast, musical play by children and a play by adults. We had an understanding that TCC celebrate Sankranti and Dassera and we celebrate Ugadi and Deepavali. We inform our members of these programs through Telugu Jyothi. Apparently some of our members were confused when they had to pay the non-member admission at the TCC Sankranthi program on Jan. 12. Please note that, like all associations, TCC has member and non-member admission charges.

As before, I encourage you to express your concerns related to community, youth and philanthropy by writing to Telugu Jyothi or me. We need ideas and suggestions related to more effective use of TFAS to help in these areas. We also need volunteers to follow up on any ideas by working with the appropriate Committee Chairpersons. Even if you are not suggesting any activities, you may simply wish to share your thoughts on issues and solutions related to our life in the United States and conflicts.

Sd/-
Murthy P. Bhavaraju
President - TFAS

## కృతజ్ఞతలు:

తెలుగు జ్యోతి నిధికై విరాళాలిచ్చిన, ఆన్ కులినేన్ ($5,000) మరియు డా. వర్ధా శ్రీశైలం దంపతులకు ($500) తెలుగు కళా సమితి, తెలుగు జ్యోతి తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాం. . . . . . . . . . సం॥

WE EXPRESS OUR SINCERE GRATITUDE AND THANKS TO MS. ANN CULINANE ($5,000.00) AND DR. & MRS. VARDHA SRISAILAM ($500.00) for their donations to TELUGU JYOTHI FUND. . . . . . . . . . . EDITOR, TJ.

## CONGRATULATIONS

1. To Master VIKAS (Grandson of our life-members: RANI VEERABHADRA RAO & AMBA RAO) for his scores of 790/800 (MATH), 6[illegible]/800 (COMPEHENSION) 1420/1600) in other Subjects in SAT TESTS. Vikas arrived in this country only last year!
2. To Mr. MAHESH AMMANAMANCHI On the occasion of his marriage in Madras on February 3, 1991.

**WE REGRET TO ANNOUNCE THE SUDDEN DEMISE OF VOCAL MAESTRO, D.K. JAYARAMAN, IN JANUARY, 1991.**

TELUGU ASSOCIATION OF NORTH AMERICA
P.O. BOX 1827, TROY, MI 48098
invites applications for

### THE SECOND MISS & MISTER TELUGU AMERICA

Eligibility Requirements:

a. Contest is open to all never-married (and winner should remain so till the next contest) youth between 17 and 21 years on May 31, 1991.
b. Should have stayed for 10 years in USA & Canada and continuously for one year (except for absences totalling 120 days) prior to May 31, 1991.
c. At least one of the ancestors should be of Telugu Origin
d. Should have at least a "B-" average for two years prior to May 31, 1991.

Judging in Academic & Extra Curricular (School, Community & Social Activities, Telugu Speaking Skills (only), American or Middle Eastern Fine Arts (No Belly Dancing), Indian Fine Arts, IQ & Poise and Extempore Answers to questions etc.

Please send $5.00 (non-refundable) for application to Dr. Kidambi Raghunath, 1 Wood Lake Drive, Piscataway, NJ 08854. (908) 463-0876. LAST DATE FOR APPLICATION: MAY 15, 1991.

*An Appeal*

January 25, 1991

Dear TFAS Member/Guest:

I am writing this to make an appeal for your kind support of **Telugu Jyothi (TJ)** Magazine published monthly by **Telugu Fine Arts Society (TFAS)**. It all started in January 1984 when **TFAS** was founded by a group of dedicated individuals like Ramakrishna Jonnada, Ramakrishna Chalikonda, Kidambi Raghunath and K.V. Rao. The objectives of **TFAS** are to promote Telugu Culture and Literature, to facilitate continuation of our values in the United States through our future generations and provide community and philanthropic services. **TFAS** has come a long way since 1984. It became well-known in many parts of US and Canada through **TJ** with Kidambi Raghunath as the Editor. In the past six years, **TFAS honored 50 artists, writers, educators and others from India. TFAS presents "K.V.Rao-Jyothi Rao" award annually to the Raja Lakshmi Award Winner from India. TFAS celebrates Telugu festivals with cultural programs by members, and special programs by artists from India.**

**TJ** would become **100th** issue in **April 1992** and by then we want to achieve a **status of financial independence** for **TJ.** Basically, we want to set up sufficient funds so that the interest income and advertisements together will make it self-sufficient. This would be in the order of a **$80,000 fund** and we believe it is achievable.

**Why is the fund necessary?** Well, right now **TJ** depends on the **TFAS funds** partially, and it is a burden on **TFAS finances.** The membership dues hardly meet the expenses even though most of the work is done by voluntary efforts. We believe **TJ** will continue to be a great communication vehicle for **TFAS Trustees and members** to announce programs, events and news of interest. Winners of short story competition in Andhra Jyothi, India and essay competitions here are published. **TJ** provides an outlet for your literary talents -- sketch, story, or poetry. **TJ** provides community and philanthropic services including matrimonial column and appeals for help for the needy. **TJ** goes to almost 500 members in 20 states in US, Canada and India. We do not want to see this come to an end due to financial constraints.

**So we decided to appeal to you to contribute to the TJ fund.** You may send a contribution once or spread it over a few months. You may wish to contribute in the honor of someone or in memory of a beloved person. We will acknowledge all contributions in TJ unless you wish to be anonymous. **If you like the idea, please mail, to my address, your check payable to TFAS, memo TJ fund (all contributions are tax deductible).** If you work for an organization that gives matching contributions to cultural associations like ours, please consider this possibility. Thanks for your help!

Murty P. Bhavaraju, President-TFAS, 1061 Vail Road, Parsippany, NJ 07054




**మ**ధ్యాహ్నం... సమయం

ఒంటి గంట కావస్తూంది.

ఏప్రిల్ మాసం కావడంతో బయట ఎండ మండిపడుతోంది.

గాలి విసిరినప్పుడల్లా వెచ్చగా ఈ చెవి గాడ్పు ఆ చెవికి వీస్తోంది.

వసారాలో గడపకి ఎదురుగా మంచం వాల్చుకుని కథల పత్రిక చదువుకుంటున్న సావిత్రమ్మ 'ట్రింగ్ ట్రింగ్' మంటూ ఫోను మోగడంతో గభాల్న మంచం దిగి రిసీవర్ తీసింది.

"హలో" అంది.

"హలో. పాండురంగం గారిల్లేనాండీ?"

"అవునండీ"

"ఒకసారి మిసెస్ పాండురంగాన్ని...అదే ఆయన భార్యని పిలుస్తారా? అర్జంట్‌గా మాట్లాడాలి"

"నేను ఆయన భార్యనే మాట్లాడుతున్నానండీ. అర్జంట్ అంటున్నారు. ఏమిటి విషయం?"

"నేనూ, పాండురంగంగారు ఒకే ఆఫీసులో పని చేస్తున్నామండి. పక్క పక్క సీట్లు, నా పేరు ధనుంజయరావు. నే నిప్పుడు ఆఫీసు నుంచే మాట్లాడుతున్నాను. ఇందాకా పావుగంట క్రితం మీవారికి హఠాత్తుగా గుండెలో నెప్పి వచ్చిందండి. వ్రాస్తూ, వ్రాస్తూనే టేబిల్ మీద ఒరిగిపోయ్యారు. వెంటనే మేము జాగ్రత్తగా హాస్పిటల్లో చేర్చాం......

సమయానికి వైద్య సౌకర్యం అందడం వల్ల ప్రస్తుతం ఆయన పరిస్థితి బాగానే వుంది. కాని రెండు రోజులపాటు హాస్పిటల్‌లోనే వుండాలన్నారు. మా ఆఫీసువాళ్లు నలుగురు ప్రస్తుతం ఆయన బెడ్ దగ్గరే వున్నారు. కనుక మీరు కూడా వెంటనే బయలుదేరి హాస్పిటల్‌కి వెళ్లండి. నేను ఒక అరగంటలో బయలుదేరి హాస్పిటల్‌కి వస్తున్నాను. గాంధీ హాస్పిటల్. ఎమర్జెన్సీ వార్డ్."

సావిత్రమ్మ కళ్లు రెండూనీటి బుడగలయ్యాయి. గొంతులో దుఃఖం వుండలు చుడుతుంటే ఎలాగో మాటలు కూడదీసుకుంటూ "అన్నగారూ! మరేం భయం లేదు కదా?" అంది.

"మీరు మరీ అంత కంగారు పడద్దు. భయంలేదు అన్నాను కదమ్మా. పోని నన్ను బయలుదేరి రమ్మంటారా? అర్జంటు డిస్పాచ్ వర్క్ వుండబట్టి రాలేక పోతున్నాను గాని లేకపోతే నేనే మీ ఇంటికి..."

సావిత్రమ్మ పైటచెంగుతో కళ్లు తుడుచుకుంది.

"అ...బ్బే... వద్దులెండి అన్నయ్యగారు. నేను వెళ్లగల్నులెండి" అంటూ ఫోన్ క్రెడిల్ చేసి 'ఓరి భగవంతుడా' అంటూ దబ్బున నేల మీద చతికిల పడిపోయింది.

భర్తకి రక్తపుపోటు వుంది. ఆరు నెల్ల క్రితం 'మైల్డ్'గా ఒకసారి హార్ట్ ఎటాక్ వస్తే మంచి ట్రీట్‌మెంట్ తీసుకొని బాగా రెస్ట్ కూడా తీసుకున్నాడు. కాస్త జాగ్రత్తగా వుండమని, భయపడవలసిందేమీ లేదని డాక్టర్ చెప్పారు.

ఆమధ్య డాక్టర్ మెడికల్ చెకప్ చేసి బి.పి. కంట్రోల్ అయిందని, ఇప్పట్లో నొప్పి వచ్చే అవకాశం అసలే లేదని చెప్పారు.

కాని ఇంతలోనే ఆ మాయదారి నెప్పి తిరగబడుతుందని అనుకోలేదు.

పొంగి వస్తున్న దుఃఖాన్ని తమాయించుకుంటూ సావిత్రమ్మ గబగబా లేచి తలుపులన్నీ వేసి, చీర మార్చుకుని, చిన్న చేతి పర్సులో డబ్బు పెట్టుకుని వీధి తలుపు తాళం వేసి గబగబా కాంపౌండ్ గేటు కూడా వేసి వీధిలోకి వచ్చింది.

నాలుగు గదులున్న ఆ ఇల్లు పాండురంగం సొంతానిది. ఆఫీసు లోన్ తీసుకుని కట్టుకున్నాడు. చుట్టూరా కాంపౌండ్ వాల్‌తో ఇంటి ముందు, వెనుక చిన్న చిన్న మొక్కలతో అందంగా ప్రశాంతంగా వుంటుంది. తరచూ పండ గలకి పబ్బాలకి పిల్లలు వచ్చి వెడుతుంటారు కనుక చాలదని ఎవరికీ అద్దెకివ్వలేదు.

సావిత్రమ్మ గేటు మూసి రోడ్డు మీదికి వచ్చి సందు మలుపు తిరుగుతుంటే ఖాళీ ఆటో ఎదురుగా వచ్చింది.

గాంధీ హాస్పిటల్‌కి పోనిమ్మని చెప్పి గాభరాగా ఎక్కి కూర్చుంది.

ఆటో క్షణాల్లో వేగం అందుకుంది.

భర్తకి ఎలా వుందో అన్న ఆందోళనతో సావిత్రమ్మ గుండె అంతకంటే వేగంగా కొట్టుకుంటూంది.

మాటిమాటికి నుదురంతా చెమట పోస్తుంటే పమిట చెంగుతో తుడుచుకుంటూంది.

భర్త రూపమే కళ్ళ ముందు కదులుతూంది ఆమెకు.

తీరా లోపలికి వెళ్ళాక ఎటు వెళ్ళాలో తెలియలేదు. హాల్లో ఎవరో నర్స్ పెద్ద ట్రే పట్టుకుని హడావుడిగా వెడుతుంటే గబగబా ఆవిడ దగ్గరకెళ్ళి "సిస్టర్! ఎమర్జన్సీ వార్డ్ ఎక్కడ?" అని అడిగింది.

ఆవిడ ఖంగారు చూసి, రాబోతున్న విసుగుని అదుపుచేసుకుంటూ "అదిగో, ఆ కారిడార్‌లోంచి తిన్నగా వెళ్ళి పక్కకి తిరగండి" అని చెప్పి వెళ్ళిపోయింది.

సావిత్రమ్మ పరుగులాంటి నడకతో గబగబా అటువైపు వెళ్ళింది.

అదుపు తప్పుతున్న ఉద్వేగాన్ని నొక్కి పెడుతూ సావిత్రమ్మ వార్డంతా కలియ చూసింది.

ఎక్కడా భర్త జాడ కనిపించలేదు.

తెలుసున్న ముఖాలు కూడా ఏమీ కనిపించలేదు.

ఒక్క క్షణం ఏం చెయ్యాలో పాలుపోలేదు.

'గాంధీ హాస్పిటల్ ఎమర్జన్సీ వార్డ్ అని కదా చెప్పాడు! మరి ఆయన పేరేమిటి?'

బిత్తర చూపులు చూస్తూ అయోమయంగా గుమ్మం దగ్గరే నిల్చుండిపోయిన సావిత్రమ్మని చూస్తూ ఒక హెడ్ నర్స్ వచ్చి పరామర్శించింది.

"ఎవరి తాలూకు...ఐమీన్ పేషెంట్..."

"ఇది ఎమర్జెన్సీ వార్డు కదా?"

"అవును"

"మావారికి గుండెనొప్పి వచ్చింది. ఇక్కడ చేర్చారని తెలిసి..."

నర్స్ భ్రుకుటి ముడి పడింది.

"గుండెనొప్పా?"

"అవును..."

"ఎప్పుడు చేర్చారు?"

"ఇందాక ఓ గంట క్రితం ... అంటే పన్నెండు గంటల ప్రాంతంలో..."

"పేరు?"

"జి. పాండురంగం. అకౌంట్స్ ఆఫీసు"

"సారీ! ఆ పేరుగల వాళ్ళెవరూ ఇక్కడ గుండె నొప్పితో అడ్మిట్ కాలేదు. ఇవాళ అసలు హార్ట్ పేషెంట్స్ ఎవరూ ఎమర్జెన్సీ వార్డ్‌కి రాలేదు" అంది.

సావిత్రమ్మ అయోమయంగా చూసింది ఒక్క క్షణం.

"కా...కాదు సిస్టరమ్మా! మా వారికి హార్ట్ ఎటాక్ వచ్చిందని, గాంధీ హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డులో వున్నారని నాకు మావారి ఆఫీసు నుంచి ఫోనువచ్చింది. నన్ను ఇక్కడికి రమ్మని మావారి కొలీగ్ చెప్తే వచ్చాను" అంది తడబడుతూ.

సిస్టర్ తల అడ్డంగా తిప్పింది.

"నో... ఎక్కడో పొరపాటు జరిగి వుంటుంది. లేక మీకు వచ్చిన ఫోన్ కాల్ రాంగ్ నంబర్ అయి వుంటుంది.

ఉదయం నుంచి ఎమర్జెన్సీ వార్డ్ డ్యూటీ హెడ్ నర్స్‌గా నేను ఇక్కడే వున్నాను. మాకు అసలు ఈ రోజు హార్ట్ పేషెంట్స్ ఎవ్వరూ రాలేదు. ఎందుకైనా మంచిది. మీరు ఒకసారి మీవారి ఆఫీసుకి ఫోన్ చేసి వివరంగా కనుక్కోండి" అంది.

ఇంతలో అక్కడే కాస్త దూరంలో వున్న డ్యూటీ డాక్టర్ అక్కడికి వచ్చి "ఏమిటి సిస్టర్" అన్నాడు.

సిస్టర్ సావిత్రమ్మని చూపించి, విషయం వివరించింది.

సిస్టర్ చెప్పిన మాటే డాక్టరూ చెప్పాడు.

సావిత్రమ్మకి చాలా ఆశ్చర్యం కలిగింది.

'అరె! అదేమిటి? ఫోన్‌లో ఆయన స్పష్టంగా తన భర్త పేరే చెప్పి హార్ట్ ఎటాక్ వచ్చిందని వివరంగా చెప్పాడే?'

చేసేది లేక వార్డంతా ఇంకొకసారి కలియచూసి అయోమయంగా బయటికి వచ్చింది.

భర్త క్షేమంగా వున్నాడు అనుకోగానే కాస్త వూపిరి తిరిగినట్టుంది.

అయితే ఆ ఫోన్ ఎందుకు వచ్చినట్లు?

ఎవరు చేసినట్లు?

ఆయన పనిచేసే ఆఫీసులోనే పక్క సీటు ఉద్యోగినని చెప్పాడే. మరి ఆయన క్షేమంగానే వుంటే అబద్ధం ఎందుకు చెప్పినట్టు? పోనీ ఆయన ఆఫీసుకి ఫోన్ చేస్తే?

ఊహు... ఈసారి ఏం వినవలసి వస్తుందో?

అంతకంటే తనే ఆఫీసుకి వెళ్ళటం మంచిది. భగవంతుని దయవల్ల ఆయన క్షేమంగా వుండి, తనకి వచ్చినది రాంగ్ కాల్ అయితే సరిపోతుంది. లేకపోతే విషయం వివరంగా తెలుస్తుంది. అదీకాక వేరే ఏదైనా హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారా?

సావిత్రమ్మ మనసులో కంగారు పూర్తిగా పోలేదు.

సమాధానం లేని ప్రశ్నలు-సందేహాలు.

భర్తని కళ్ళారా చూస్తేగాని ఆందోళన తగ్గేలా అనిపించలేదు. గబగబా రోడ్డు మీదకి వచ్చి ఆటో మాట్లాడుకుని భర్త ఆఫీసు అడ్రస్ చెప్పింది.

అప్పటికి సమయం రెండు గంటలు దాటుతూంది.

ఎండ చెండ్ర నిప్పులు చెరుగుతూంది.

పావుగంటలో ఆటో ఆఫీసు ముందు ఆగింది.

"ఒక్క రెండు నిమిషాలు వుండు. ఇప్పుడే వచ్చేస్తాను" అంటూ ఆటోని వెయిటింగ్‌లో పెట్టి గబగబా ఆఫీసులోకి వచ్చింది. ఆఫీసు గుమ్మం దగ్గర స్టూలు మీద కూర్చున్న అటెండరు

"ఎవరు కావాలి?" అన్నాడు.

"పాండురంగంగారు వున్నారా?"

"ఉన్నారు. పిలవమంటారా?"

సావిత్రమ్మ ముఖం వికసించింది.

"పిలవండి. అర్జంటుగా మాట్లాడాలి" అంది.

అటెండర్ లోపలికి వెళ్లి రెండు నిమిషాల్లో పాండురంగాన్ని వెంట పెట్టుకుని వచ్చాడు.

భర్తని చూస్తూనే సావిత్రమ్మ ఆనందంతో గభాల్న వెళ్లి కౌగలించుకుంది. మళ్లీ అంతలోనే తనని తాను తమాయించుకుని కొంచెం దూరంగా జరిగింది. సావిత్రమ్మ కళ్లనుంచి ధారగా కన్నీరు జారిపోతోంది.

ఎన్నడూ రాని భార్య ఆఫీసుకి రావడం, అలా కళ్లనీళ్ల పెట్టుకోవడం, ఫ్యూన్ ఎదురుగానే తనని, కౌగలించుకోవడం చూసిన పాండురంగం విభ్రాంతుడయ్యాడు.

"ఏ...మిటి సావిత్రి? ఏమైంది?" అన్నాడు ఆశ్చర్యంగా.

"అబ్బే ఏం లేదండి" అంటూనే కన్నీటి మధ్య సావిత్రి జరిగిందంతా భర్తకి చెప్పేసింది.

విస్తుపోయాడు పాండురంగం.

"అరే! ఇదంతా ఏదో కథలా వుందే. నాకు గుండెనొప్పి రావటమేమిటి ఇప్పుడే లంచ్ చేసి వస్తుంటేను. అయినా మా ఆఫీసులో నా కొలీగ్స్‌లో ధనుంజయరావు లెవరూ లేరే? ఇదేం చోద్యం చెప్మా? ఇందులో ఏదన్నా మోసం వుందా? లేక రాంగ్‌నంబర్ రిసీవ్ చేసుకొన్నావా? ఇంటికి జాగ్రత్తగా తాళం వేశావా?"

"వేశానండి."

"ఎందుకైనా మంచిది. వుండు. నేను వస్తాను" అంటూ లోపలికి వెళ్లి ఆఫీసరు పర్మిషన్ తీసుకుని ఇవతలికి వచ్చాడు.

భర్త ఆటోవాడికి డబ్బు లిస్తుంటే ఆగలేనట్టు గబగబా గేటు తెరుచుకుని తలుపు తాళం తీసి లోపలికి వచ్చింది సావిత్రమ్మ.

డ్రాయింగ్ రూం దాటి పక్కనే వున్న బెడ్‌రూంలోకి అడుగుపెట్టిన సావిత్రమ్మ ఎదురుగా వున్న దృశ్యాన్ని చూస్తూనే కెవ్వున కేకపెట్టింది.

'బెడ్ రూం'లో గోడ మూలన వున్న గోద్రెజ్ బీరువా తలుపులు బార్లా తెరిచి వున్నాయి. అందులోని ఖరీదైన బట్టలన్నీ చెల్లాచెదురుగా నేల మీద కుప్ప పోసినట్లు పడి వున్నాయి.

పై అరలో వున్న సేఫ్‌లాకర్ కూడా బార్లా తెరుచుకుని వుంది.

పది తులాల పలకసర్ల గొలుసు, వంకీల గాజులు, రవ్వల దుద్దులు, ఐదారు వందలు దాచిన క్యాష్ బ్యాగ్, చిన్న చిన్న వెండి సామాన్లు భద్రం చేసిన దంతపు బొట్టుపెట్టె ఏమీ లేవు.

నిండుగా వెండి బంగారాలతో కళ కళలాడే ఆ సేఫ్ లాకర్ ఖాళీగా వెలవెల బోతోంది.

ప్రాణంకంటే ఎక్కువగా చూసుకునే ఆ నగల పెట్టె లేకపోవడంతో సావిత్రమ్మ గుండె గుభిల్లుమంది.

వీధి తలుపు తాళం వేసింది వేసినట్టే వుంది. కాని వంటగది పెరటి వైపు తలుపు నట్లు జారి, కొక్కేలు వూడి, గడియ కింద పడి సగం వెయ్యి కాలు విరిగిన కుంటివాడిలా వికృతంగా వుంది.

లోపలికి అడుగు పెడుతూనే ఆ దృశ్యాలన్నింటిని చూసిన సావిత్రమ్మ గుండె అదిరినట్లయి కెవ్వున కేక పెట్టింది.

భార్య కేక విని వీధి గేటు భద్రంగా వేస్తున్న పాండురంగం ఒక్క ఉదుటున లోపలికి పరిగెత్తుకొని వచ్చాడు.

గడియలు వూడినట్టు రాలిపోయి వున్న పెరటి తలుపుని, బార్లా తెరిచి వున్న బీరువాని చూడగానే ఏం జరిగిందో, దొంగ ఎంత తెలివిగా ట్రాప్ చేశాడో అర్థం అయ్యింది... ... ... దొంగ సంగతి సరే... ... సావిత్రి... ...!

పరిగెత్తినట్లు ఫోన్ దగ్గరికి వెళ్లి నెంబరు కలిపి "హలో డాక్టరు వేణూ మీరు దయచేసి వెంటనే మా ఇంటికి రావాలి. మా ఆవిడికి హార్టు ఎటాక్ వచ్చింది. సీరియస్, ప్లీజ్ వెంటనే రావాలి" అంటూ ఫోన్ చేసి కంగారుగా భార్య దగ్గరికి వచ్చాడు.

కాని అప్పటికే సావిత్రమ్మ శరీరం నల్లగా మంచుముక్కలా అయింది. ముఖం అంతా నల్లగా కమిలిపోయింది.

"ఆ..." అని కేక పెట్టినప్పుడు గుండె కలుక్కుమని ఊపిరి అందక వుక్కిరిబిక్కిరై, నోటితో గాలి తీసుకోబోయి విఫలమైనట్టు ఆమె నోరు ఇంకా కొద్దిగా తెరుచుకునే వుంది.


రెప్పపాటులో భరించరాని నరకం అనుభవించినట్టు అస్పష్టమైన వేదన ఇంకా సావిత్రమ్మ ముఖంలో అలా బిగుసుకుని పోయి వుండగానే శరీరంలో నుంచి హంస ఎగిరిపోయింది.

"సావిత్రీ... ... ..." అంటూ భార్య శవం మీద వాలిపోయాడు పాండురంగం. ●

---

పరీక్ష ఫలితాల పేజీలలోని అన్నీ నెంబర్లూ
పనికట్టుకొని చదివే చదువర్లు
మొట్టమొదట్ట ప్రూఫురీడర్లు
కట్టకడవట తప్పిన కుర్రాళ్ళ ఫాదర్లు — ఆరుద్ర

## Foreign Students in the U.S., 1989-90



**Miami-Dade Community College campus, a school foreign students flock to**

Each year, the Institute of International Education conducts a census of foreign students attending this country's colleges and universities. The census offers an interesting, updated fact file in the form of tables, some of which appear below:

| Rank | Institutions with largest enrollments | Number of foreign students |
|---|---|---|
| 1) | Miami-Dade Community College | 5518 |
| 2) | University of Southern California | 3705 |
| 3) | University of Texas at Austin | 3568 |
| 4) | University of Wisconsin at Madison | 3295 |
| 5) | Boston University | 3248 |
| 6) | University of California at Los Angeles | 3126 |
| 7) | Ohio State University, Columbus campus | 2887 |
| 8) | Columbia University | 2849 |
| 9) | University of Illinois at Urbana-Champaign | 2794 |
| 10) | University of Pennsylvania | 2778 |

| Rank | Where foreign students come from | Students |
|---|---|---|
| 1) | China | 33,390 |
| 2) | Taiwan | 30,960 |
| 3) | Japan | 29,840 |
| 4) | India | 26,240 |
| 5) | Republic of Korea (South Korea) | 21,710 |
| 6) | Canada | 17,870 |
| 7) | Malaysia | 14,110 |
| 8) | Hong Kong | 11,230 |
| 9) | Indonesia | 9390 |
| 10) | Iran | 7440 |

| Rank | Number of foreign students by state | Students |
|---|---|---|
| 1) | California | 54,178 |
| 2) | New York | 38,350 |
| 3) | Texas | 24,170 |
| 4) | Massachusetts | 20,840 |
| 5) | Florida | 20,364 |
| 6) | Illinois | 16,816 |
| 7) | Pennsylvania | 15,803 |
| 8) | Ohio | 13,856 |
| 9) | Michigan | 13,555 |
| 10) | New Jersey | 9608 |

## మళ్లీ అమరావతి కథలు

సత్యం శంకరమంచి




వరద వచ్చినప్పుడు రేవులో రేగడి పేరుకుంటుంది. ఆ రేగడి మట్టి ఇటుకల తయారీకి చాలా శ్రేష్టం. ఆ మట్టితో ఎవరో ఇటుకలు తయారుచేస్తుంటే వూరి పెద్ద వచ్చి "ఎవడబ్బ సొమ్మనిరా అడగా పెట్టకుండా ఇటుకలు చేస్తున్నారు" అని నిలదీశాడు.

"అదేవిటి బాబూ? కిష్ట వచ్చినప్పుడు కొట్టుకొచ్చిన మట్టిగదా" అన్నారు వాళ్ళు.

"సరె సర్లె ఈ స్థలం నాది. ఇందులో ఉన్న రేగడి మట్టి కూడా నాదే" అన్నాడు భూషయ్య.

వాళ్ళు తెల్లబోయి "అయితే ఇప్పుడేం చెయ్యమంటారు" అన్నారు. "ఆ మట్టికి రెండొందలివ్వండి" అన్నాడు.

"బాబోయ్? చాలా ఎక్కువ బాబోయ్" అని కాళ్ళా వేళ్లా పడ్డారు.

చివరికి వందన్నరకి బేరం కుదిరింది.

రేవులో పక్కనున్న ఖాళీ స్థలం చూపించి "అయ్యా ఈ స్థలంలో ఇటిక ఆవేసి కాల్చుకుంటాం. అది కూడా తవరిదేనా?" అన్నారు.

"అదీ నాదే! నిరభ్యంతరంగా వాడుకోండి. వందకి పది ఇటుకలు నా కివ్వండి" అన్నాడు భూషయ్య.

"అలాగే" అని వొప్పుకున్నారు.

రేవులో రేగడి మట్టి నాదంటే కాదనే దెవరు? నాది అని ఇంకొకళ్లు వస్తే గదా? అలా ప్రతి సంవత్సరం ఆ మట్టి అమ్ముకుని, ఇటుకలు అమ్ముకుని బోలెడు గడించాడు భూషయ్య.

భూషయ్య స్నేహితుడు రామయ్య. ఒకసారి పనుండి గుంటూరు వెళ్ళి పేరయ్య దగ్గర అప్పు తీసుకున్నాడు. పేరయ్య ఏదన్నా హామీ ఉంటే గదా? అప్పు ఇవ్వనన్నాడు.

"దానికేమి నా స్థలం తాకట్టు పెడ్తాను," అన్నాడు రామయ్య.

అలా పత్రం రాయమన్నాడు. రాసేశాడు.

"తూర్పున సుబ్బరామయ్య గారి చేను, దక్షిణాన వెంకట్రామయ్యగారి పొలం. పడమట సీతారామయ్య గారి చేను. ఉత్తరాన కృష్ణ వొడ్డు...ఫలానా ఫలానా సర్వే నెంబర్ల గల నా స్థలం తాకట్టుగా పెట్టడమైనది." సంవత్సరమైంది, రెండేళ్ళయింది. రామయ్య బాకీ తీర్చడే!

స్వామిని చూసుకున్నట్టు ఉంటుంది. స్థలాన్ని చూసుకోవచ్చునని ఓ తొలి ఏకాదశినాడు పేరయ్య తనే అమరావతి వచ్చాడు. గుళ్ళో అభిషేకం చేసుకుని, అమ్మవారికి పూజ చేసుకుని, ఎవర్నో వెంట బెట్టుకుని ఆ హద్దులు గల స్థలానికి వచ్చాడు.

ఆ స్థలం స్మశానం!

ఒక పక్క ఓ శవం కాలుతుంటే, ఇంకో పక్క ఎవరో అస్థికలు ఏరుకుంటున్నారు.

పేరయ్య దివాలా అయిపోయినట్టు బాధపడి రామయ్య ఇంటికి పరుగు పరుగున వెళ్ళాడు. రామయ్య ఊళ్ళో లేడని తెలిసింది. ఈ విషయం తెలిసినవాళ్ళు పేరయ్యకి చెప్పారు. రామయ్య స్మశానం నీకొక్కడికే కాదు చాలా మందికి తాకట్టు పెట్టి అప్పులు తెచ్చాడని. రామయ్య, భూషయ్య ఆంజనేయస్వామి రేవులో స్నానం చేస్తూ "ఒరేయ్ కిష్టలో కొట్టుకొచ్చిన రేగడిమట్టి అమ్మేశానా" అని ఒకరంటే "నేను స్మశానం మళ్ళీ తాకట్టుపెట్టానా!" అని ఇంకొకరన్నారు. ఇద్దరూ నవ్వుకొన్నారు. "సరే! మరి పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్‌కి నేను నుంచోవాలనుకొంటున్నాను" అన్నాడు భూషయ్య.

"అయ్యో! నాకు ముందు చెప్పలేదేం! నేను నుంచుంటున్నానని అందరికీ చెప్పేశానే" అన్నాడు రామయ్య.

"అయితే మనిద్దరికీ పోటీ అన్నమాట" అని కొరకొర చూశాడు భూషయ్య.

"ఏం చేస్తాం అమరేశ్వరుడు అలా రాసి పెట్టాడు" అన్నాడు రామయ్య.

ఇద్దరు వొళ్ళు తుడుచుకుని ఇళ్ళకు వెళ్ళిపోయారు.

రామయ్య సరాసరి సీతయ్య ఇంటి కెళ్ళి తనే చాప వేసుకు కూర్చుని "బావా భూషయ్య పంచాయితీ బోర్డు ప్రెసిడెంటవుతే మనం బతగ్గలమా?" అన్నాడు.

"ఛీఛీ! మీసాలు గొరిగించుకోవలసిందే" అన్నాడు సీతయ్య బుంగమీసం మెలి తిప్పుతూ.

"మరయితే నువ్వే పోటీ చెయ్యరాదా!" అన్నాడు రామయ్య.

"మనం గెలుస్తామంటావా?" అని సందేహించాడు సీతయ్య.

"ఇలా వెయ్యి కొట్టు. భూషయ్య వ్యవహారం తేల్చేస్తాను" అన్నాడు రామయ్య.

'సరే' అన్నాడు సీతయ్య.

భూషయ్య సరాసరి వెంకయ్య ఇంటికెళ్ళి "అల్లుడా! మనం ఈ వూర్నించి మకాం ఎత్తెయ్యొచ్చు" అన్నాడు.

"అంత కష్టమేమొచ్చింది?" అన్నాడు వెంకయ్య.

"ఇంతకంటె ఇంకేం రావాలి? ఆ రామయ్యగాడు పంచాయితీ ప్రెసిడెంట్‌కి నుంచుంటున్నాడు" అన్నాడు భూషయ్య.

"ఆ స్మశానం వెధవ!"

"ఆ స్మశానం వెధవే!"

"మన బతుకులెందుకు?"

"మన జన్మెందుకు? అని అనుకోడం కాదల్లుడా! నువ్వు ఎదురుగా పోటీ చేసి వాణ్ణి చిత్తుగా వోడించి స్మశానానికి పంపించాలి" అన్నాడు భూషయ్య.

"సై"

"సై"

రెండు వేలు పట్టాడు భూషయ్య.

చివరికి రంగంలో వెంకయ్య, సీతయ్య మిగిలారు. వాళ్ళిద్దరూ చెరొక ఐదువేలు తగలేసుకొని రాజీపడి ఒకళ్ళు ప్రెసిడెంటు, ఇంకొకళ్ళు వైస్ ప్రెసిడెంటు అయ్యారు.

ఆంజనేయస్వామి రేవులో స్నానానికి వచ్చినప్పుడు మళ్ళీ భూషయ్య, రామయ్య కలిశారు.

ఏరా! బావున్నావా? అంటే బావున్నావా! అని పలకరించుకొన్నారు.

"ఒరేయ్! ఈ తడవ దేనికైనా పోటీచేసేటప్పుడు నాకు చెప్పి చెయ్యి" అన్నాడు భూషయ్య.

"నువ్వూ అదే చెయ్యవోయ్!" అన్నాడు రామయ్య.

"ఒరేయ్! మనిద్దరం కలిసి పనిచేస్తే ఎలా వుంటుందంటావ్?" అన్నాడు భూషయ్య.

"దివ్యంగా ఉంటుంది" అన్నాడు రామయ్య.

ఇద్దరూ నవ్వుకున్నారు. వీపులు చరుచుకున్నారు.

ఆలోచించి ఆలోచించి రైతాంగానికి అప్పులిచ్చే సంస్థ పెట్టి భూషయ్య అధ్యక్షుడిగా, రామయ్య కార్యదర్శిగా దొంగ వేలిముద్రలు, ఫోర్జరీ సంతకాలతో ఊర్ని చల్లగా పాలించారు.

## చౌరస్తాయిజం

— త్రిపురనేని శ్రీనివాస్

అక్షరారణ్యాలలో కవులు జంతువులుగా మారటం దారుణం
పాలీ కొసన మార్మిక గుహలను వేలాడదీసి
ఆదిమ అనిశ్చితాలకు ఊహ పోయటం నేరం
జేబు చిరిగితే గుండె జారుతుందన్న భ్రాంతితో
సమకాలీనత్వాన్ని తాత్వీకరించటం ఘోరం
దేహాన్ని సందేహానికి అంకితం చేసిన
ప్రతివాడూ తత్వవేత్త కాదు

వయసు నిండా అనుభవాన్ని తాగిన
ప్రతి మనిషీ తత్వవేత్త కాదు
నాలుగు సరాసరి రస్తాలను పెనవేసి ముడివేసి జడవేసి
మనిషిని చౌరస్తాలో శిలువ వేసేవాడు ఆధునిక మాంత్రికుడు
ప్రతీకలను పేర్చి పేర్చి వాడు ప్రతీకగా మారిపోతాడు
పోలికలను పోల్చిపోల్చి
తనను తానే పరాయివాడితో పోల్చుకుంటాడు

# "ARE YOU THERE GOD? IT'S ME, RADHIKA...."

RADHIKA SASTRY
RANDOLPH, NJ.

"Are you there God? It's me."

"I can't hear you my child. I think you have a bad connection. Try again." I heard a feeble voice from the other end. I hung up.

అలా ఆలోచిస్తూ పడుకున్నాను. దైవాన్ని చేరడం ఎలా? పూర్వం ప్రజలందరూ ఎలా సాధించారు ఈ గమ్యాన్ని చేరుకోవడానికి? యాంత్రికంగా రోజులు గడుపుతున్న మనకు ఆ విషయమాలోచించడానికి తీరికేది? మన పురాణ ఇతిహాసాలలో చెప్పబడిన వ్యక్తులు ఏ విధంగా మోక్షం సాధించారు? అనేక పాత్రలు నా స్మృతిపథంలో కదలడం మొదలుపెట్టాయి. మనం జ్ఞానమార్గం చేత భగవంతుని సన్నిధి చేరడం కష్టం; కర్మమార్గం చేపట్టడానికి తగిన తీరికగానీ, ఓపికగానీ లేదు. ఇక మూడవది, సులభమైన భక్తిమార్గమే శరణ్యం.

లోకంలో సంచరించేటప్పుడు త్రికరణశుద్ధి ఉన్నా లేకపోయినా, భగవంతుని పూజ చేసేటప్పుడు మాత్రం తప్పనిసరిగా ఉండాలని బమ్మెర పోతన దానికత్యంత ప్రాధాన్యత ఇచ్చాడు. భగవంతుని పూజ అవయవాలతో చేయాలి, హృదయంలో ఆలోచించాలి. భాషణములతో ఆయన సంకీర్తనం చేయాలి. ఈ మూడింటి సఖ్యం ఉన్నప్పుడే భక్తి సఫలమౌతుంది. పోతన భాగవతంలో 9 రకాల భక్తులనుదహరించాడు. వాటిలో ప్రధానలక్షణములను గ్రహించి 5 రకాల భక్తులుగా విభజించారు మన పూర్వీకులు.

<u>మొదటిది: శాంతభక్తి</u> : దీనికీ సాత్విక భక్తికీ ఏవిధమైన భేదం లేదు. సాత్విక భక్తులు భగవంతుని సన్నిధానాన్ని, మోక్షాన్ని కోర్తారు. లౌకికమైన భోగభాగ్యాలనాశించరు. భాగవతంలో అంబరీషుడు ఈ రకం భక్తికి ఉదాహరణంగా తీసుకోవచ్చును.

"అతనికే హామాణె హారులందు, కరులందు, ధనములందు, కేళివనములందు, పుత్రులందు, బంధుమిత్రులయందును, పురమునందు, అంతఃపురమునందు".... సాధారణముగా రాజులకు, గుర్రాలు, ఏనుగులు, ఉద్యానవనాలు మొదలైనవంటే మక్కువగా ఉంటుంది. కానీ అంబరీషునికి పుత్రులు, బంధుమిత్రులయెడ కూడా, చివరకు అంతఃపురము మీద కూడా వ్యామోహం లేదని అంబరీషుని సాత్వికత్వాన్ని నిరూపిస్తారు. నారదుడు, సనకసనందాదులు కూడా ఈ కోవలోనివారే.

<u>రెండవది దాస్యభక్తి</u>: పరమేశ్వరునికి దాస్యభక్తి అత్యంత ప్రీతికరమైనది. ఏ పురాణగాథలలో చూసినా భగవంతుడు ఈ దాస్యభక్తుల ఇళ్ళకు వెళ్ళి వాళ్ళకు మోక్షమిచ్చినట్లు కనిపిస్తుంది. రామాయణంలో శబరి మతంగుని ఆశ్రమంలో ఉండి. మతంగముని ఈ దేహాన్ని విడిచి మోక్షానికి పోతుండగా శబరి అంటుంది, "స్వామీ! నన్ను వదిలి వెళ్ళడం న్యాయమేనా" అని. ఆయనంటాడూ.. "నీకు మోక్షమిచ్చేది నేను కాదు. అది ఇచ్చే మహాత్ముడు త్వరలో నే వస్తారు. వేచి ఉండమని చెప్పి ఆయన వెళ్ళిపోతాడు. శ్రీరాముడు లక్ష్మణునితో సీతాన్వేషణ కోసం కిష్కింధకు వెళుతూ త్రోవలో మతంగుని ఆశ్రమానికి వస్తాడు శబరికి మోక్షమీయడానికి. రాముడు వస్తున్నట్లు శబరికి తెలుస్తుంది:

"ప్రభు మేని పైగాలి పై వీచినంతనే పాషాణమొకటికి స్పర్శ వచ్చె
ప్రభు గాలి సవ్వడి ప్రాంతమైనంతనే శిలకొక్కదానికి చెవులు మొలిచె
ప్రభు మేని పరిమళం వ్యాపించినంతనే అశ్మంబు ఘ్రాణేంద్రియంబు నొందె."

శ్రీరాముని శరీరానికి దివ్య పరిమళం ఉండట. అందువలన ఆయన కొంతదూరంలో ఉండగానే శ్రీరాముని ఉనికి గుర్తించి పండ్లు, పూలు గంపలో పెట్టి తలపై పెట్టుకుని ఎదురు వస్తోంటే "పుట్టతుది దాక ఎండిన చెట్టుకొమ్మ, శిఖరంబున యందు పుష్పించినట్లుం" అంటారు కవి. రాముడు కనిపించగానే ఆయనకు ఇద్దామనుకుంది గానీ, పారవశ్యంలో అలాగే ఉండిపోయింది. శబరి భక్తి విశేషములను ఎరిగినవాడవడం వల్ల రాముడు, "ముని వేళ్ళ నిలబడి చరణయుగమునందు చల్లుకొనియె." తానే ఆ పువ్వులను ఆమె గంపనుండి తీసి తన పాదాలపై చల్లుకున్నాడట.

అతని స్పర్శను గుర్తించి "అయ్యో రామ యటంచు నా శబరి లాచె డాసిలుల్ గాగపూ
బయున్ పాదములందు జల్లి కనులందుల్లోలమై
మువ్వేరున్ రెండు వాగులుగ అంభోజాక్ష నీకోసమె తెచ్చితి
నయ్యా పండ్లు యటంచు అతిరుచ్యంబుల్ ప్రదర్శించెనన్."

"రామా! నువ్వేనా? నిన్ను నేను గుర్తించలేదంటూ ఆనంద భాష్పాలు జారుతూంటే ఆయనకు పూజ చేసి ఆ పండ్లలో అత్యంత రుచికరమైన వాటిని సమర్పించింది. రాముడు వేళాకోళానికంటాడు, "ఇదేమిటమ్మా! ఎవరికైనా ఆతిథ్యం ఇవ్వదలిస్తే ఇంటికి తీసుకువెళ్ళి స్నానం అయినాక, ఆసనం వేసి, కూర్చోబెట్టి అప్పుడు ఇవన్నీ ఇస్తారు కానీ, ఇలా త్రోవలో ఇస్తారా? ఇది భావ్యమేనా?" అని. శబరి అంటుంది రామునితో "ఈ దేశంబున చెట్టు చెట్టు గృహమే, ఈ నాకు స్నానాదుల్ నిత్య పవిత్రమూర్తికిని మర్యాదా మహాంభోధికిన్" అని. ఆయనేమీ సమాధానం చెప్పలేక "ఈ పండ్లు అవి ఎవరు తినమన్నారు? నిన్ను! చిక్కి చిక్కి పోయి ఉన్నాయంటే శబరి —

"చేతులుండుట పూలు తెచ్చుటకని స్వామి, చెట్లు కల్గుట పండ్లు తెచ్చుటకని స్వామి
తనువు కల్గుట నడచి వచ్చుటకని స్వామి, చిత్తమిడియుంట, పూజ చేసెదను స్వామి."

అసలు నేనేమీ తేలేదు. పూలు పండ్లు, నేను రాను కూడా లేదు. నా ప్రాణాలు నీకర్పిద్దామని కట్టాను. అటువంటప్పుడు నేనే నీవద్దకు వచ్చి అర్పించాలి కానీ, "నీవే ఇటు వచ్చినావు స్వామి, మైయుక్క చెల్లింతు స్వీకరింపుము." అనగానే రాముడు పరమ సంతోషాంతరంగుడై శబరికి మోక్షాన్నిస్తాడు. హనుమంతుడు, గుహుడు, రామదాసు మొదలగువారే దాస్యభక్తికి చెందినవారే.

రామదాసంటాడు దాశరథీ శతకంలో... "చిక్కని పాలపై మిసిమి చెందిన మీగడ పంచదారతో
మెక్కిన భంగి మీ విమల మేచక రూప సుధారసంబు నా
మక్కువ పళ్ళెరంబున సమాహిత దాస్యమనేటి దోయిటన్
దక్కె నటంచు జుర్రెదను దాశరథీ కరుణాపయోనిధీ!

మీ నీలమేఘశ్యామరూపామృతాన్ని నా మక్కువనే పళ్ళెంలో ఉంచి దాస్యమనే దోసిలితో జుర్రుతానంటాడు రామదాసు.

మూడవది సఖ్యభక్తి: ఈ సఖ్యభక్తి స్నేహంలో కూడినది. కుచేలుడు, విభీషణుడు, అర్జునుడు ఈ కోవకు చెందినవారు. కుచేలుడు శ్రీకృష్ణుని చిన్ననాటి సహపాఠి. ఆయన భార్య అంటుంది, "కృష్ణుడు మీ స్నేహితుడంటారు గదా. అతని సహాయము కోరవకూడదా" అని. ఆమె మాట కెదురు చెప్పలేక బయలుదేరుతాడు ద్వారకకు. అక్కడ ద్వారపాలకులతో అంటాడు "నేను కృష్ణుని చూడాలి. లోపలకు వెళ్ళనివ్వండని" కుచేలుని జీర్ణవస్త్రాలు, బక్క చిక్కిన ఆకారం చూసి, "కృష్ణుడు రుక్మిణీదేవితో విహరిస్తున్నాడు. నీకు కాదు, నారదులు వంటి మహానుభావులు వచ్చినా దర్శనమివ్వడు" అని. కృష్ణుడు రుక్మిణితో లోపలున్నా చిన్నతనంలో చదువుకున్న స్నేహితుడి మాటల సవ్వడి విని, గుర్తించి,

"తన మృదుతల్పమందు వనితామణియైన రమాలలామ, పా
దును ఎదగా తలంపక యదుప్రవరుండెదురేగి మోదమున్
దనుకగ గౌగిలించి యుచిత క్రియలం బడి తుష్టి నొందుచున్
వినయమునన్ భజించె; ధరణీసురుడెంతటి భాగ్యవంతుడో".. ద్వారపాలకులు చూస్తున్నా

రిదంతా. కృష్ణుడే స్వయంగా ఇతనికి పరిచర్యలన్నీ చేసి పాదాభివందనం చేస్తున్నాడు. మనమేమో లోపలికి కూడా వెళ్ళనివ్వలేదు. తమను కృష్ణుడు శిక్షిస్తాడేమోనని భయపడ్డారు. పోతనగారంటారు. "ఇతను దరిద్రుడనుకున్నారే సేవకులు. కానీ "ధరణీసురుడెంతటి భాగ్యవంతుడో"నని. కృష్ణుని చూడగానే తన భార్య, పిల్లలు, దారిద్ర్యం అంతా మరచిపోయాడు. "నీ పాదకమలసేవయు .... తాపసమందార నాకు దయచేయగదే." అని. అటువంటి భక్తి కుచేలుడు చూపించాడు కనుకనే కృష్ణుడు అతను అడగకుండానే సకలైశ్వర్యాలు ప్రదర్శించాడు. సఖ్యభక్తులు భగవంతునితో చాలా స్వతంత్ర్యంగా నువ్వా, నేనా అనే మాట్లాడుతారు.

లీలాశుకుడు (బిల్వమంగళుడు) "కృష్ణకర్ణామృతం" అనే గ్రంథం వ్రాశాడు. ఆయన అంధుడు. రోజూ కృష్ణుని సేవించడానికి దేవాలయానికి వెళ్ళేవాడట. అతని ఇంటికీ, ఆలయానికీ నడుమ ఓ అడవి వుండేది. కృష్ణుడు గోపాలబాలకుని వేషం వేసుకుని రోజూ ఆయన చెయ్యి పట్టుకుని ఇంటివద్ద దిగబెట్టి వస్తూండేవాడట. ఒకరోజు కృష్ణుడు ఏమవుతుందో చూద్దామని మార్గమధ్యంలో ఆయన భుజంపై తన చెయ్యి తీసి వేశాడట. అప్పుడంటాడాయన, "హస్తముత్క్షిప్య నిర్యాసి అంధస్య కిం పౌరుషం - హృదయాద్యది నిర్యాసి పౌరుషం గణయామి తే." — నేను అంధుణ్ణి బలహీనుణ్ణి. నా భుజంపై చెయ్యి తీసేస్తే ఏం పౌరుషం. నిజంగా పౌరుషముంటే నా హృదయం నుండి తొలగిపో చూద్దాం అంటాడు — ఇది స్నేహితుడు మాత్రమే అనగలిగిన మాట.

ఆధునిక కవి విశ్వనాథ సత్యనారాయణ గారు ఉద్యోగం లేక, ధనం లేక బాధపడుతున్న రోజులలో తన తండ్రిగారు కాశీ నుండి తెచ్చి ప్రతిష్ఠించిన శివాలయంలో ఈశ్వరునితో అంటారిలా —

"మీ దాతృత్వము, తండ్రి దాతృతయు, మీ మీ మధ్య నున్నట్టులా
నా దేవిలకు నాదు బాధ్యలకు సంబంధంబు లేదేటికో
ఏదో తిక్కలు దెల్లునో మొరటులో నేలా, ఒదల్ మెండెనా
ఏదో వచ్చిన కాడికమ్మెదను సుమీ నిన్ను విశ్వేశ్వరా." — మా తండ్రిగారు దాత అంటారు. నువ్వు

కూడా మహాదాతవంటారు. ఆ గొడవలు నాకనవసరం. మా తండ్రి నీకోసం ఎంతో ఖర్చు చేశాడు. నువ్వు మాకేమిచ్చావ్? ఆ లెక్క తేల్చు. ఏముంది వాడిలో వాదమెందుకు? నాకు వళ్ళు మండితే నీ లింగాన్ని తీసుకుపోయి ఎంతకయితే అంతకమ్మేస్తానంటాడు. ఇది సఖ్యభక్తితో, స్వతంత్ర్యముతో చెప్పిన మాటలు గానీ, నిజంగా అమ్మాలనే ఉద్దేశ్యం కాదు.

తరువాతది వాత్సల్య భక్తి: దీనిని అనుభవించే అదృష్టం మహానుభావులకు గాని లభించదు. శ్రీరాముని మహిమ తెలిసినవారు లోకంలో ఇద్దరు ముగ్గురు మాత్రమే వున్నారని ఓ కవి గారిలా అంటారు.

"పావ్వనెరుంగు బ్రహ్మ, సగపాలును మాత్ర మెరుంగు పార్వతీదేవి
గిరీశుడే ఎరుగు తెల్లమిది రామ మహాత్మ్యము, కృష్ణమి ఈ ము
వ్వురు గాక ఇంకెవరు పో త్రిజగంబుల యందు త్యాగరాజు ఆ
విషయంబున శివునికన్నను మించిన యట్లు మించిరన్." (బ్రహ్మ, పార్వతీదేవి, శివుడు - ఈ ముగ్గురే

రామమహత్తు నెరిగినవారు. కానీ, త్యాగరాజును చూస్తూంటే ఈ ముగ్గురిని కూడా మించినట్లు తోస్తుందంటారాయన. అటువంటి త్యాగరాజు "దశరథుడు, కౌసల్య శ్రీరాముని పుత్రునిగా పొందటానికి ఏం తపస్సు చేశారో" అంటారు. అటువంటి మహాతపస్సు చేసిన పుణ్యమూర్తులకు గానీ, భగవంతునిపై వాత్సల్య భక్తిని చూపే అవకాశం లేదు. దేవకీదేవి వసుదేవునితో బాటు కారాగృహంలో ఉంచబడుతుంది. కృష్ణుడు జన్మించగానే వసుదేవుడు చేసిన పని చూస్తే మనకాశ్చర్యం కలుగుతుంది. "సాగి మ్రొక్కి లేచి సయ్యన నాసికపై, గేలుదమ్మిదోయి గీలుకొలిపి, పాపడనక వెరక అతని బొల్లెంటు, పొగడదలచి పొగడ దొడగె." — కృష్ణుడు పుట్టగానే దివ్యతేజస్సు ప్రదర్శించాడు. భగవంతుడు తనకు జన్మించాడని గుర్తించి, సాష్టాంగపడి, మ్రొక్కి, చిన్నవాడని భయపడక కృష్ణుని పూర్వపు అవతార గాథలను పొగడసాగాడు వసుదేవుడు. దేవకీదేవి అంటుంది, "ప్రళయకాలం వచ్చినప్పుడు, పదునాలుగు భువనాలు, నీ కుక్షిలో దాచి రక్షిస్తావట. నిన్ను "సూనుని"గా గంటి నిట్టి భాగ్యము గలదే!"

గోపికలు కృష్ణుని దుడుకు చేష్టలు యశోదతో చెప్పి, "నీ కొడుకు దుండగాలు భరించలేము. పల్లె వదిలి వెళ్ళిపోతామంటారు. యశోద వారితో నచ్చచెప్పి పంపుతుంది. ఈసారి ఎలాగైనా కృష్ణుని శిక్షించి తీరాలని అతన్ని వెంబడిస్తుంది.

"స్తనభారంబున తన్వి, కృప్పి అసదై జవ్వాడు మధ్యంబులో
జనిత స్వేదములో జలత్కబరితో స్రస్తోత్తరీయంబుతో
వనజాక్షున్ వెంటనంట పరచెన్ వారించుచున్ బాలకున్
ఘన యోగీంద్ర మనంబులున్ వెనుకొనంగా లేని లీలారతున్." అడుగేస్తే అలసిపోయే ఆమె, మహాయోగీంద్రుల

మనస్సులు కూడా ఏ మహానుభావుని వెన్నంటలేవో, అటువంటి వాడిని ఎలా వెంటాడగలదంటాడు పోతన. . . .

ఇక ఆరవదైన మాధుర్య భక్తి: ఈ రకానికి చెందిన భక్తులు పరమేశ్వరుని ప్రాణనాయకునిగా భావిస్తారు. భాగవతంలో గోపికలు చూపించినదంతా ఈ మాధుర్యభక్తేనని చెప్పాలి. గోపికలు కృష్ణుని కామవాంఛతో కొలిచిన వారు కాదు. భరతుడు నాట్యశాస్త్రంలో " ధర్మ కామార్థ కామశ్చ మోక్షకామస్త దైవత" స్త్రీ పుంసయోస్తు యః కామః స కామః పరికీర్తితః // ధర్మ, అర్థ, మోక్ష, లౌకిక కామమని కామం నాలుగు విధాలు. అది చతుర్విధ పురుషార్థాలను అనుసరించి వుంటుంది. మోక్ష కామంతో పరమేశ్వరుని కొలిచిన వారు గోపికలని చెప్పడానికి ఎన్నో తార్కాణాలున్నాయి భాగవతంలో. భగవంతుడు కనిపించకపోతే తమ పుత్రుని, భర్తను కోల్పోయినట్లు వియోగబాధతో తపిస్తారు గోపికలు. "నల్లనివాడు, పద్మనయనంబులవాడు, ...... మా పొదలమాటున లేడు గదమ్మా చెప్పరే."... ఈ పద్యం వింటున్నప్పుడు మనం అనుకుంటాం గోపికలు శ్రీకృష్ణుని దేహస్పర్శను కోరుతున్నారేమోనని. కానీ, నిజం పరిశీలిస్తే గోపికలు, జీవాత్మ స్వరూపిణులు, శ్రీ కృష్ణుడు పరబ్రహ్మ స్వరూపం. ఆ పరమాత్మ వియోగం క్షణకాలం కూడా భరించలేక అతని గూర్చి వెదకడం మొదలుపెట్టారు. కృష్ణుడు కనపడకపోతే ఒక గోపిక

"నీవడవిన్ పగల్ తిరుగ నీకుటిలాలక లాలితాస్యము
జూచి విధి జూడకున్న నిమిషంబులు మాకు యుగంబులై చనున్
గావున రాత్రులైన నిను గన్నుల నెప్పుడు జూడకుండ ఱె
ప్పవర ఱెప్పలడ్డముగ జేసె నిదేల? విధాత క్రూరుడై."

"ఓ కృష్ణా! నువ్వు పగలంతా పశువులను కాయడానికి అడవికి వెడతావు. నిన్ను చూడని ఒక నిముషం యుగంగా వుంటుంది మాకు. పోనీ రాత్రయినా చూద్దామనుకుంటే ఆ బ్రహ్మదేవుడు ఱెప్పలడ్డం పెట్టాడు. లేకుంటే నిన్నూ చూస్తూండే వాళ్ళము కదా" అంటుంది. మరొక గోపిక, " కిటమ్మై, తెరిఱు దాల్చినో వటుడై వర్ధిల్లి గాలిచె; వడి కృష్ణుండై యిటు పద చిహ్నములిడె ధాత్రిని దాముని ఏమి నోచితమ్మ ధరిత్రీ." — " ఓ భూదేవీ! కృష్ణుడు పూర్వం వరాహావతారంలో నిన్ను పెండ్లి చేసుకున్నాడు. వామనావతారం దాల్చి నీపై ఓ పాదం మోపాడు, శ్రీకృష్ణావతారంలో బృందావన వీధులలో తన పాదాలతో నిన్ను పవిత్రం చేశాడు. పూర్వజన్మలో ఏమి నోము నోచావమ్మా! ఈ భాగ్యము పొందడానికి" అని అంటుంది.

కంసుడు కృష్ణ బలరాములను చంపే ఉద్దేశంతో అక్రూరుని పంపిస్తాడు వారిని తీసుకురావడానికి. అక్రూరుడు గొప్ప భక్తుడు. అంతటి మహాభక్తుడు పిలిస్తేనే తప్ప కృష్ణుడు రాడేమోనని అతన్ని పంపుతాడు. అక్రూరుడు భక్తుడని తెలియడానికి మన పెద్దవాళ్ళు ఉదయం లేస్తూనే ఈ క్రింది పద్యం చదవడం వింటూంటాం మనం.

"ఱేయిన్ శంతను పుత్రుపై, దనుజుపై, అక్రూరుపై, కుబ్జపై
నరుపై, ద్రౌపదిపై, కుచేలుని పయిన్ నందవ్రజ శ్రీగోపై
పరగన్ చేయు, భవత్కృపారసము నాపై కొంత రానిమ్మనీ
చరణాబ్జములు నమ్మినాడ జగదీశ! కృష్ణ! భక్తప్రియా."

ఇందులో అక్రూరునితోపాటు కృష్ణ భక్తుల పట్టికలా వుంది. అక్రూరుడు రాగానే కృష్ణ బలరాములిద్దరూ బయలుదేరి వెడుతున్నారతని వెంట ——

అప్పుడు ఒక గోపికంటుంది...

"అక్రూరుండని పేరు పెట్టుకుని తా నిప్పున్ మనో నాయకున్
జక్రిన్ లావెడ బాపి కొంచు గొనిపో తర్కించి యేతెంచెనా
డక్రూరుండట, క్రూరుడీతడు నిజంబక్రూరుడైనేని ని
ర్వక్రత్వంబున కౌరి బెట్టి తన త్రోవం బోవగా చూడడే!"

ఇతడు అక్రూరుడని పేరుపెట్టుకుని మనసు వంచించాడు. నిజంగా అక్రూరుడే అయినట్లయితే (not a cruel fellow) కృష్ణునిక్కడే వదిలిపెట్టి తన త్రోవన తాను వెళ్ళడా అంటుంది. ఇదంతా మాధుర్య భక్తి చెప్పడానికి తార్కాణం.

పెద్దనగారు మను చరిత్రలో వరూధిని చేత, ప్రవరాఖ్యుని వర్ణింప చేస్తారు. "కమ్మని కుమ్మనమ్మూ..." అంటూ. "ప్రవరాఖ్యుని శరీరం పుటంపెట్టిన బంగారంలా వుంది. కేశాలు దీర్ఘంగా వున్నాయి. ముఖం చంద్రునిలా వుంది. అని లౌకికమైన (కామ) వర్ణన చేస్తాడు. అదే, గోపికలు కృష్ణుని వర్ణిస్తారిలా...

"ఈ చరణంబులే ఇందుని భవనా సనకాది ముని మనస్సరోజాప్పె
ఈ పాదతలములే ఇవకులోత్తమ మయూన పాతేటలా మూలి పట్టుకొన్నలు
ఈ సుందరాంఘ్రులే ఇందీవరేక్షణా ముక్తి కాంతా మనోమోహనములు."

కృష్ణుని పాదాలు గోపికలకు చిగురుటాకుల్లాగా, బంగారు రేకులలాగ, శిరీష కుసుమాల్లాగా కనబడలేదు. సనక సనందాది మహామునుల మనస్సులలో విహరించే పాదాలవి. ఉపనిషద్వీధిని హారం వేసే పాదాలవి. ముక్తికాంత మనస్సుకు మోహనములైన పాదాలవి.

భక్తికి విశ్వాసం వెన్నెముక లాంటిది. ఆ విశ్వాసమే లేకపోతే భక్తి ఎంతవున్నా ఫలితం శూన్యం. గజేంద్రుడు ఒకప్పుడు సందేహించాడు. "కలడందురు దీనులయెడ, కలడందురు పరమయోగి గణములపాలన్, కలడందురన్ని దిశలను, కలడు కలండనెడివాడు కలడో లేడో." – ఈ సందేహం గజేంద్రునికున్నంతవరకూ భగవంతుడు వైకుంఠం నుండి కదలడు. "నీవే తప్ప నితఃపరంబెరుగ, మన్నింపదగున్, దీనునిన్, రావే ఈశ్వర! కావవే వరద! సంరక్షింపు భద్రాత్మకా." అని శరణాగతుడై "నువ్వు తప్ప వేరు దిక్కు లేదు. రక్షింపు" మని ఎప్పుడైతే ప్రార్థించాడో అప్పుడు

"సిరికింజెప్పడు, శంఖచక్రయుగముం చేదోయి సంధింపడే
పరివారంబును జీర డభ్రగపతిన్ బన్నింపడా కర్ణికాం
తరధమ్మిల్లము జక్కనొత్తడు; వివాదప్రోత్థిత శ్రీకుచో
పరి చేలాంచలమైన వీడడు గజప్రాణావనోత్సాహియై."

ఎలా వున్నవాడలా లేచి వెళ్ళి భక్తుని రక్షిస్తాడు. అందువల్ల "భక్త్యా తుష్యతి కేశవః నచ బుద్ధ్యా, నచ ధనైః భక్తిప్రియో మాధవః" –


- హఠాత్తుగా మ్రోగిన ఫోను శబ్దానికులిక్కిపడి లేచాను ఆ లోచనా సముద్రంనుండి.

" Hello..... "

' It's me God, My child, can you hear me now? Have you any doubts ?......'

" I got them all cleared... Thank. You"

అక్కయివ్వండి ఫోయనలాగే కొంత సేపు.




- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- **CHAINS, COINS etc.**
- **PEARLS • CORAL**
- **JADE • GARNET**
- **CRYSTALS etc.**

- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

**MATRIMONIALS:**

**M9012133:** Correspondence invited from (working) brides in high 20's for 5'8" tall, fair complexioned Telugu Brahmin Chartered Accountant, CPA, 30 yrs. employed in New York Accounting Firm. Pl.Cl. (508) 875-0418, giving your Tel. No. on Answering M/C.

**M9102141:** Correspondence for a 5'5",27 yrs. US Citizen, Employed by OH as a Programmer Analyst from Telugu Arya Vysya Family. Call sister, Mrs. Dhanalakshmi, (718) 898-1888.

**M9102151:** Immigrant parents invite correspondence from South Indian Brahmin Girls for a 32 Yr. MBA student here. Pl.Cl. (216) 779-5886.

**F9012203:** Correspondence invited from professional young men in mid to high 20's for an accomplished 25 yr. US educated Telugu Brahmin MD girl. Pl. Cl privately Mr. Nath at (508) 493-2603 during Office Hours.

**F9012213:** Correspondence invited from professional young men in mid to high 20's for an accomplished 23 yr. US educated Telugu Brahmin Mech.Eng.girl. Pl.Cl private Mr. Nath at (508) 493-2603 during Office Hours.

**F9101222:** For a divorced in 10 days, employed girl, 38 yrs. 5'2", well educated, musician and painter from settled gentleman. Caste or region no bar. Pl.w.r.t.following address.

**F9102231:** Parents invite alliance from Telugu Brahmin Professionals for daughter 27, employed professional, Canadian Czn. Pl.w.r.t.address below.

*****************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

******************************

PR=Permanent Resident
CT=Citizen of US

------------------------------

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.


******************************

## Labor Costs

In the market for cheap production laborers? You'll find the cheapest in Turkey, where they earn 41 cents an hour plus supplementary benefits. If, on the other hand, you're a production worker in search of the highest wages, go to Norway, where you'll be paid $18.92 an hour.

According to *The World Competitiveness Report 1990* —compiled by the International Institute for Management Development and the World Economic Forum, both in Switzerland—herewith are the industrialized countries that pay production workers the lowest and the highest hourly compensations:

| **Five Highest** | **Per Hour** |
|---|---|
| Norway | $18.92 |
| Switzerland | $18.08 |
| Germany | $18.03 |
| Sweden | $16.82 |
| Netherlands | $16.29 |
| **Five Lowest** | **Per Hour** |
| Turkey | $0.41 |
| India | $0.42 |
| Hungary | $1.22 |
| Brazil | $1.50 |
| Mexico | $1.57 |


and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.


• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:
**Bank of Baroda**
(A Government of India Undertaking)
1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550


*subject to RBI Regulations)

**When you need to make the right move.**



Triveni Gurikar

Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118



DEGNAN & BOYLE
REALTORS
THE SIGN OF EXPERIENCE

ITS

**Independent Travel Services**

We Handle:

**Itinerary Planning**

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports

**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

**Phone (215) 670-2668**

**1111 Independence Ct.**
**West Lawn, PA 19609**
**Prabha V. Maruvada**
Travel Consultant

# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles Coins
Chains Bars
Rings Kadas
Necklaces

We specialize in

**MAIL ORDER AND EXHIBITION SALES**

*Call for details on venue and time for*

EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT**
**DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**
**Krishna Rao & Jayabharathi**
**Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

From Route 80 E and NJ Turnpike N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; From Route 4: Take exit for Queen Anne Road. From NY City (Washington Bridge): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

# అన్నమయ్య మధుర కీర్తనలు - అడియేన్

అలమేల్ మంగ సమేతుండైన శ్రీ శ్రీనివాసునికి శుక్రవారం ఏడు గడియల ప్రొద్దెక్కిన పిదప అభిషేక మహోత్సవాన్ని తిలకించిన శ్రీ అన్నమయ్య గారు ఈ కీర్తనను రచించారు. వీరి పరిభాషలో అభిషేకానికి తిరుమంజన మని పేరు. అలాగే అలర్ = తామర పువ్వు, మేల్ = పైన కూర్చున్న, మంగ = తల్లి (మహాలక్ష్మి, పద్మావతి) ఈ తల్లి "విష్ణు వక్షస్థలాలయాం" అందుకని "అంటి" ఆ తల్లిని అంటి పెట్టుకుని, శ్రేయుతుడైన శ్రీమన్నారాయణుడు గనుక అండ నుండే స్వామిని దర్శించారు. (మనకు తెలిసిన శ్రీనివాసునకు శనివారం అభిషేకం - కానీ, తిరుమల స్వామికి శుక్రవారం ఉదయం 7 ఘడియలకు తిరుమంజనం - ఒక ఘడియ = 24 ని॥) స్వామి వారి దివ్యాభరణములన్నీ ప్రక్కన పెట్టి, స్వామి వారిని (కోణము) తీర్థమాడించే వేదికపైన ఉంచారు. స్వామి వారికి కౌపీన సహితముగ మొలగుడ్డను కట్టి, ఏలక్క, లవంగ, పచ్చకర్పూర, కుంకుమపువ్వు, పన్నీరు, ఘనసారములతో కలిపిన కదంబపు జలములతో పాంచరాత్ర ఆగమ విధానముగను, వైఖానస ప్రోక్తముగను, స్వస్తి వాచక, పంచసూక్త, శాంతి పంచక సహితముగ స్నానమాడించారు. ఆపైన తడి ఆరబెట్టడానికి వేష్టువలు (తెల్లని ధోవతులు) వక్షస్థలము, తల, మొలకు చుట్టి, తడియారిన పిదప నిత్యనూత్న శోభలతో నల్లని తుమ్మెదల మేని ఛాయతో అలరారే ఆ స్వామిని దర్శించి వ్రాసిన గేయమిది —— తిరుమంజనానంతరం - పచ్చకర్పూరమును పొడి చేసి, బంగారు గిన్నెల నిండా నింపి, ఆపాదమస్తకం దిద్ది నలదారట. స్వామి దివ్యదర్శనం పొందిన భాగవతోత్తములు, ఆ దివ్యమంగళ విగ్రహుని ఆశ్చర్యచకితులై తనివిదీర చూడ, కన్నుల పండువుగ దర్శన భాగ్యం కలిగించి, తాను అప్పుడే [struck out] నిత్యమల్లి పూవు వలె విలసిల్లుచున్నారట ఆ స్వామి శ్రీనివాసుడు. ఇక స్వామి వారికి ధూపసేవ - శ్రేష్ఠమైన పునుగు, దానికి తోడు చట్టలు (ఘనసార, వట్టివేళ్ళతో పొడి చేసిన సుగంధ ద్రవ్యం) చేర్చి, నిప్పుపై కరగించి, ఆ ధూపాన్ని వెండి పళ్లెముల నిండా నింపి, స్వామి వారికి మై పూతగ దట్టముగా పట్టించి, కస్తూరి తిలకమును తీర్చిదిద్ది, భక్తులు సేవలు చేయుచున్నప్పుడు, వేడుకలో మురియుచు చూచుచున్న - బత్తరి స్వామిని - సామాన్య పదముగ - వేదాంతుల పదముగ, తనకు తానే స్వకీయ లోకనముగ - వస్త్రాచ్ఛాదితుడు గానందున - బత్తరి స్వామిని చూసి పైం మరచి వ్రాసిన గానమిది - కంటి శుక్రవారము ఘడియ లేడింట = ఇచ్చట స్వామి తిరుమంజనానికి వెండి, బంగారు తేలనంటే - "ఏలా లవంగ ఘనసార సుగంధి తీర్థైః, దివ్యం వియత్సరితి హేమఘటేషు పూర్ణైః" - స్వామి వారికి పచ్చ కర్పూరపు పూతకు - అనంతాళ్వారి చేత గునపపు పోటువలన స్రవించిన రక్తసిక్తమైన చుబుకానికి పూత ——

రాగం: ఆనందభైరవి    తాళం: ఆది

కంటి శుక్రవారము గడియ లేడింట
అంటి అలర్మేల్ మంగ అండనుండే స్వామిని ॥కంటి॥

సొమ్ములన్నీ కడబెట్టి సొంపుతో గోణము గట్టి
కమ్మని కదంబము కప్పు పన్నీరు
చెమ్మతోన వేష్టువలు రొమ్ము తల మొల చుట్టి
తుమ్మెద మై ఛాయతోన నెమ్మది నుండే స్వామిని ... ॥కంటి॥

పచ్చకప్పురమె నూరి పసిడి గిన్నెల నింపి
తెచ్చి శిరసాదిగ దిగనలది
అచ్చెరువడి చూడ అందరి కన్నుల కింపై
నిచ్చమల్లె పూవు వలె నిటు తానుండే స్వామిని ... ॥కంటి॥
తట్టు పునుగే కూరిచి చట్టలు చేరిచి
నిప్పు పట్టి కరగించి వెండి పళ్యాల నింపి
దట్టముగ మేను నిండ పట్టించి దిద్ది
బిట్టు వేడుక మురియుచుండే బత్తరి స్వామిని ... ॥కంటి॥


**Sri Ranganatha Temple**
Sri Ranganatha Seva Samithi, Inc.
P.O. Box 120, Pomona, NY 10970
(914) 354-1587
**SRI RAMA JAYAM**

Devotees of Morris County, NJ invite you, your family and friends to participate in the upcoming SRIMAD VALMIKI RAMAYANA PARAYANAM lecture series in English by Venkata Narasimha Dasa at Northland Park Recreation Center, Livingston, NJ.

Hosted by

1. 1/ 6/91, Sun, 3-6 PM Sasikala & Parthasarathy
2. 1/13/91, Sun, 3-6 PM Malini & Chandrasekhar
3. 1/20/91, Sun, 3-6 PM Padma & Surya Iyer
4. 1/27/91, Sun, 3-6 PM Shanti & Raghu
5. 2/03/91, Sun, 3-6 PM Usha & Niranjan
6. 2/09/91, Sat, 4-7 PM Lokamatha & Venkata Ramu
7. 2/17/91, Sun, 3-6 PM Sharada & Somasekhar
8. 2/24/91, Sun, 3-6 PM Mala & Prasad
9. 3/03/91, Sun, 3-6 PM Mala & Subramanyam
10. 3/10/91, Sun, 3-6 PM Lakshmi & Guru Raja Rao
11. 3/16/91, Sat, 4-7 PM Prema & Rajagopala Achari
12. **3/24/91, Sun, 11 AM - 6 PM SRI RAMA NAVAMI CELEB.**

Prasadam will served after each day's discourse.

Directions: From NJTP or GSPkwy, take 280 West. On 280 W. take exit 5A and proceed through first traffic light. Take second right onto Congressional Pkwy. Turn right onto Jefferson Street and go half a block to the parking lot.
For More Information: Dr. Sasikala Iyengar (201) 538-5548,
Dr. P. Sundaram (201) 533-0618



**SRI VENKATESWARA TEMPLE**
Hindu Temple & Cultural Society of USA, Inc.
presents
**BALAVIHAR FOR CHILDREN**
**Youth & Adult Classes**
By
Brahmachari Krishnamoorthy
Chinmaya Mission
1.30 - 4.00 PM Alternate Sundays
St. Andrews Episcopal Church, Murray Hill
For Details, Call
Murali: (201) 464-4159, Sriram Sastry: (201) 665-2383,
Reddy: (201) 947-5758
Directions: Exit 43 on Route 78 West. Make right turn at the end of ramp. Make a right at the second traffic light to Mountain Ave. Make a left the next light to South St. Church at 419 South St. (Opposite Bell labs.)

**Special Classes**
**ON HOW TO PERFORM PUJA AT HOME**
March 1991
Program Conducted by: **Dr. M.G. Prasad, Dr. S. Yegnasubramanian**
For Details, Call: Anuradha: (201) 464-4159, Uma V.: (201) 337-6283, Reddy: (201) 947-5758.



SRIMAD RAMAYANAM DISCOURSES (SANSKRIT & TAMIL)
(Srimad Valmiki & Kamba Ramayanams)
February 23, 1991 - June 15, 1991
Ved Mandir, 1 PM - 4 PM, Alternate Saturdays
By A. Natarajan & N. Gopalsundaram
Appeal for Sponsorship of $100/Family
PL.CALL: Paul Rajan (201) 821-1339 or Reddy: (201) 947-5758

**JYOTHI SILKS & SAREES**
889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*


THE TELUGU FINE ARTS SOCIETY, INC.
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగుకళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________ Last ______________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________ Last ______________ First

CHILDREN/: DATE OF BIRTH ______________ ______________
______________ ______________
______________ ______________

ADDRESS: ______________ No. ______________ Street
______________ City ______________ State/Zip Code

PHONE: ______________ Home ______________ Office

OCCUPATION: ______________ Member's ______________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/children's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:______________________ DATE:____________

==========================================

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

==========================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

------------------------------------------

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:______________________________
Address:____________________________

City/State/Zip Code__________________


**Sari Emporium**

**A UNIQUE SARI AND FABRIC STORE**
Serving Central New Jersey
WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.

# రేపటి యజ్ఞం



ఎండాకాలం సెలవులు అయిపోయాయి.

స్కూళ్ళు తెరిచారు.

హడావుడి పిల్లలకు.

కొత్త క్లాసులు, కొత్త బట్టలు, కొత్త పుస్తకాలు, కొత్త బూట్లు-సాక్సు ... అంతా కొత్త ... అన్నీ కొత్తవే. మహా సంతోషంగా వున్నారు పిల్లలు.

తల్లిదండ్రులకు బెంగ.

రబ్బరు దగ్గర్నుండి అన్నీ కొత్తవి కొనితీరాల్సిందే ... డబ్బు ... డబ్బు. ఏ నెల జీతం ఆ నెలకే చాలక మధ్యలో అప్పులు - ఆ అప్పులకు తోడు పిల్లలకు స్కూలు ఖర్చుల కోసం మరొక అదనపు అప్పు.

'లంచ్ బ్రేక్'లో టిఫిన్ బాక్స్ తెరవకుండా తలపట్టుకు కూర్చున్న రాజారావును జాలిగా చూశాడు బ్రహ్మచారి హరికృష్ణ.

హరికృష్ణకు ఇద్దరు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లెళ్ళు. అందరూ చదువులు అయిపోయినవాళ్ళే. తమ్ముళ్ళిద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. చెల్లెళ్ళు కూడా ట్యుటోరియల్ కాలేజీలో టీచర్లుగా చేస్తున్నారు. హరికృష్ణకు డబ్బు యిబ్బంది వుండదు. ఏ కష్టమూ లేదింకా. కొలీగ్స్‌కి హరికృష్ణను చూస్తే అసూయ.

"ఏం గురూగారూ! అలా కూర్చున్నారేమిటి? కడుపులో నొప్పా?" రాజారావు ప్రక్కన కూర్చుంటూ అన్నాడు హరికృష్ణ.

దీనంగా తల ఎత్తిన రాజారావు, "ప్రస్తుతానికి అదృష్టవంతుడివి, నీకు వెక్కిరింతగానే వుంటుంది" అన్నాడు.

"నేనేం వెక్కిరించానండీ! నేనసలే నోట్లో వేలు పెట్టినా కొరకలేనివాడిని" అమాయకంగా ముఖం పెట్టాడతను.

"నీ హాస్యాలకు నవ్వే ఓపిక లేదు నాయనా!" అంటూ మళ్ళీ తలపట్టుకోబోయాడు రాజారావు.

"ఆగండాగండి. ఆ చేతులతో ఇలా బాక్స్ తెరిచి ఒక్క అయిదు నిమిషాలు చేతులకు, నోటికి పని చెప్పి పుణ్యం కట్టుకోకపోతే కడుపు వుసురు మీకు తగుల్తుంది. అది మరో అదనపు శిక్ష. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ... రండి ... రండి ... మీది ముందో, నాది ముందో" అంటూ తన బాక్స్ తెరిచి తాను తింటూ, రాజారావు తినేంత వరకూ కబుర్లు చెప్తూ కూర్చున్నాడు హరికృష్ణ.

టీలు త్రాగాక — "ఇవన్నీ ప్రతి సంవత్సరం మామూలే కదండీ! స్కూళ్ళు తెరిచారు కదా! బడ్జెట్ లోటుని తల పట్టుకు కూర్చుంటే సమస్య తీరుతుందా? బాధపడకండి. నేనొక నాలుగు వందల వరకూ సర్దుతాను."

రాజారావుకి కళ్ళనీళ్ళు తిరిగాయి.

"నీ పరిచయస్తులు ఆఫీసులోను, ఇరుగు-పొరుగుల్లోనూ నాలాంటివాళ్ళు పది మంది వుంటే ఎంత మందికి సర్దుతావు. ఏదో, నీ మంచితనంతో అలా అంటున్నావని నేను నిన్ను అప్పడిగి ఇబ్బంది పెడతానా?"

"కాస్త సర్దుతానంటే వద్దనేవాళ్ళు మీరే కన్పించారు. మీరు నాల్గు రోజుల్నుండి సెలవు పెట్టినప్పట్నుండి మీ సమస్యకు పరిష్కారం ఆలోచిస్తుంటే ఒక్కటి తట్టింది. చెప్పేస్తున్నానండోయ్. ఫెస్టివల్ అడ్వాన్స్, సైకిల్ లోను — స్కూటర్ లోను లాగానే స్కూళ్ళు తెరవగానే పిల్లల తండ్రులకుపయోగపడేలా "ఎడ్యుకేషనల్ లోను" వంటిది ఏర్పాటుచేస్తే బాగుంటుందని ... ఈ విషయమై మనం అందరం ఏకగ్రీవంగా ప్రభుత్వానికి విన్నవించుకుంటే ఫలితం దక్కవచ్చని నాకు తోచింది."

నోరు చప్పరించేశాడు రాజారావు.

"అవన్నీ ఇప్పట్లో అయ్యే పన్లేనంటావుటోయ్ ... నాలుగు రోజుల సెలవులయిపోయాయి. విటమిన్ 'ఎమ్' దొరకలేదు. వూరంతా తిరిగినా పుస్తకాలు దొరకలేదు. నిన్న మాత్రం బ్లాక్‌లో రెండు పుస్తకాలు దొరికాయి."

"అదేమిటండోయ్ 'బ్లాక్'లో అంటున్నారు. పుస్తకాలు ... క్లాసు పుస్తకాలు బ్లాక్‌లో అమ్ముతున్నారా?"

"నీ కెలా తెలుస్తుందయ్యా బ్రహ్మచారీ ... ఎక్కడా దొరకని పుస్తకాలు బ్లాక్‌లో కూడా గుంజీలు తీశాక దొరుకుతున్నాయి ... మా కాలంలో ఇంత బాధ పడ్డామా? ... వీళ్ళ చదువులు కాదుకాని నాకు తల తిరిగిపోతోంది."

"అదేమిటండీ, అసలే దొరకడం లేదంటే తల పట్టుకున్నా అర్థం వుందిగానీ, అన్ని అత్యవసర వస్తువుల్లాగా ఈ పుస్తకాలు కూడా బ్లాక్‌లోనైనా దొరుకుతున్నందుకు సంతోషించరేమిటీ?"

## కె. పద్మ ఆచారి

"యూనిఫామ్‌లు పొట్టి అయిపోయాయి కనుక కొత్తవి కుట్టించమని ఒకడు, బూట్లు ఎక్కడం లేదు కనుక కొత్తవి తీసుకోవాలని మరొకడు, అన్నయ్య పుస్తకాలు వాడమంటే, 'అవి చిరిగిపోయాయి నాకేం వద్దు' అని కచ్చితంగా చెప్పేస్తుంది మా అమ్మాయి.

దానికి తగ్గట్టు ఆ పుస్తకాలూ మూడు నెలలు అవకుండానే రూపాలుమారిపోతాయి. ఎవరికి కొన్న పుస్తకాలు వాళ్ళకే పట్టుమని పది నెలలు రావడం లేదు. ఒకటి, రెండూ చిరిగినవే వాడదామన్నా మాటిమాటికీ పుస్తకాలు మారిపోయి వచ్చినట్టు కొనితీరాల్సి వస్తోంది. మన రోజుల్లో ...

"అయ్యో! మన సంగతి, మన చదువుల గోల పక్కన పెట్టి ప్రస్తుత విషయానికి రండి. పెద్దవాళ్ళం తిరగలేక, కొనలేక యాతనపడుతున్నాం. కాని, నేటి పిల్లలు ఇంతప్పట్నుండే ఎలా అన్ని పుస్తకాలు మోసి, వ్రాసి-వ్రాసి చేతులు నొప్పి పుట్టేదుస్తున్నారో ఆలోచించారా?"

ఉస్సురన్నాడు రాజారావు.

"వూ . అదీ నిజమేనయ్యా! మా చిన్నోడు రోజూ రాత్రుళ్ళు వ్రేళ్ళు నొప్పులని, మెడ నొప్పులని ఏడుస్తాడు. ప్చ్ ... ఏం చదువులో ... ఇంతా కష్టపడి మళ్ళీ జీవితాధారానికి అప్పుడు మళ్ళీ ?ప్పలు."

"గురూగారూ! గురూగారూ! నేనిచ్చే డబ్బులు ప్చ్చుకుని నాకో మాట యివ్వాలండీ."

"ఏమిటయ్యా!"

"మీ బాధలు వింటుంటే నాకు భయం వేస్తోంది. నే నెలాగూ ఈ సంవత్సరంలో పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. రెండేళ్ళలో పిల్లలూ పుడతారు. మొత్తానికి మరో అయిదేళ్ళల్లో నేనూ స్కూలు పుస్తకాల బాధితుడ్ని అవుతాను కదా! అప్పుడు మీరు నాతో చెయ్యికలిపి నా పిల్లల స్కూలు పుస్తకాల వేటలో నాకు సహాయం చేస్తానని వాగ్దానం చేస్తే చాలు."

రాజారావుకి నవ్వాగలేదు. మనస్ఫూర్తిగా గట్టిగా పగలబడి నవ్వాడు.

"ఏం గురూగారూ! నా స్వార్థానికి నవ్వుతున్నారా?" దీనంగా ముఖం పెట్టాడు హరికృష్ణ.

"ఈ మహా యజ్ఞంలో నేనూ ఒక సమిధ నవ్వాలని కంగారుగా వుంది సారూ!" మళ్ళీ అన్నాడు హరికృష్ణ.

"నీ ముందు చూపుకి ఆశ్చర్యం, నాకాపాటి తెలివితేటలు లేకపోయినందుకు ఈ నవ్వుతో సరిపెట్టుకుంటున్నాను."

"మరి నా వాగ్దానం!"

"వాక్ దానం ఏం ఖర్మయ్యా! కాగితం మిద వ్రాసి, ప్రోనోట్ ..."

"అయ్యబాబోయ్! అలా అయితే మన లా పుస్తకాల్లో మరో కొత్త కోడ్ "అదేమిటి?"


తెల్లబోయాడు రాజారావు.

"అవునండీ, ఫలానా ఫలానా నెంబరు ప్రకారం, ఫలానా సంవత్సరం, ఫలానా రోజున ఒక హరికృష్ణకు యిచ్చిన మాట ఫలానా రాజారావు నెరవేర్చలేని కారణాన → ఫలానా శిక్షార్హులు" అంటూ కోర్టువారు శిక్షించాలంటే ..."


"భలేవాడివయ్యా!" నవ్వాడు రాజారావు.

"మరి, గురూగారూ! మన లంచ్ బ్రేక్ అయిపోయింది. నేను మీకు సాయంకాలం ఇంటికి వెళ్ళేటప్పుడు డబ్బు యిస్తానుగానీ, కాస్త ఎప్పటిలా ?ండండి బాబూ!" అంటూ ఆఫీస్ గది వైపు నడిచాడు హరికృష్ణ.

*Discover the fashion advantage .....*



*Presenting exclusive, imported 22kt gold jewellry at competitive prices*





Bangles, Sets, Jhumkas, Earings, Rings, ETC.

*A new experience awaits you at....*

# GALAXY JEWELERS

**A-8, Newport Center Mall**
**30, Mall Drive West**
**Jersey City, NJ 07310**
**(201) 626-6200**

**34-33, 75th Street,**
**Jackson Heights,**
**NY 113722**
**(718) 429-5230**

We do repairs at nominal prices


Free steam cleaning for all customers

Flyer: CompuGrafix International
Mahesh (718) 446-9478

మద్రాసు నుండి వారణాసి వెళ్ళే గంగా కావేరి ఎక్స్‌ప్రెస్ రైలు కట్నీ స్టేషను దాటి అలహాబాదువైపు అమిత వేగంతో చీకటిని చీల్చుకుంటూ పోతోంది. స్లీపర్ కోచ్‌లో పడుకొన్న ప్రయాణీకులు ఆదమరచి నిద్రలో మునిగిపోయారు.

అందరికీ బెర్తులు యిచ్చి నిద్రబుచ్చిన టి.టి.ఇ. మాత్రం తన సీట్లో కూర్చునిముందుకు పోయే బండినివెనుకకుపోయేస్టేషనులను పరికిస్తున్నాడు. ఇప్పటికి 30సంవత్సరాల సర్వీసు అయిపోయింది. ఈ 30 సంవత్సరాలలో నిద్రలేని రాత్రు లెన్నో! ఈ ఆలోచన వచ్చేసరికి అతనికి వొళ్ళుజలదరించింది. నాకివేమీపట్టవన్నట్టు ఇంజను భోరున కూతవేస్తూ మరింత వేగంతో ముందుకు ఉరుకుతోంది-మరి కొద్ది సేపట్లో అలహాబాదు వస్తుంది-దూరంగా మిణుకు మిణుకుమనే దీపాలు కనుపిస్తున్నాయి.

# దేవుడున్నాడు



— కోనేరు రాజబాబు

టి.టి.ఇ. రాంబాబు రిజర్వేషను చార్టు తీసి చూశాడు. అలహాబాదులో దిగవలసిన ప్రయాణీకుల బెర్తు నెంబర్లు ఒక చిన్నకాగితంపై వ్రాసుకున్నాడు. బెర్తు నంబరు 47 విజయవాడ నుంచి అలహాబాదు. విజయవాడ అన్న పేరుచూడగానే రాంబాబుకుఉత్సాహం ఉరకలు వేసింది. దానికి కారణం లేకపోలేదు. అతను పుట్టింది, పెరిగింది అక్కడే. అంతే కాదు. అతను ఎక్కువ కాలం ఉద్యోగం చేసింది కూడ అక్కడే. ఆ బెర్త్‌లో పడుకున్నది తనకు తెలిసిన వ్యక్తేమో చూడాలని పించింది రాంబాబుకు. అలహాబాదులో దిగవలసిన వారిని వరుసనే లేపుతూ 47లో వున్న వ్యక్తిని లేపాడు రాంబాబు. ఇద్దరూ ఒకరినొకరు ఆశ్చర్యంగా చూసుకొన్నారు. కాని మాట్లాడలేదు. రాంబాబు వచ్చి తన సీట్లో కూర్చుని అలహాబాదులో తన డ్యూటీ ముగుస్తుంది కాబట్టి పెట్టె సర్దుకుంటు న్నాడు. 'అవును. అదే వ్యక్తి' అనుకున్నాడు రాంబాబు-ఒరిజినల్ చార్ట్ తీసి పేరు చూశాడు. పార్వతీ పరమేశ్వరరావు-అదే పేరు.

"మిస్టర్ రాంబాబూ! మీరిక్కడ పని చేస్తున్నారేమిటి?" పేస్ట్, బ్రష్‌లతో బాత్ రూం వైపు వెడుతూ అడిగాడు ఆయన.

అప్పటికే రాంబాబు ఆలోచనలు పంచత్వరం వెనుకకు వెళ్ళాయి. ఆ రోజు తాను మద్రాసు నుండి కాకినాడ వెళ్ళే సర్కార్ ఎక్స్‌ప్రెస్‌కి మద్రాసు నుండిపనిచేస్తున్నాడు. తను పనిచేసే త్రీ టయిర్ పెట్టెలో ఒక్క బెర్తు కూడా ఖాళీ లేదు. బండి సూళ్ళూరు పేట వచ్చి ఆగింది.

బండి దిగి ఒక్కసారి చూసి, వెళ్ళి తన సీట్లో కూర్చుని టిఫిన్ చేస్తున్నాడు రాంబాబు-ఆఖరి క్షణంలోసూట్‌కేసుతో ఒకా యన తన పెట్టెలో ఎక్కాడు.

"సార్! మీకిక్కడ ఖాళీ లేదు. దయచేసి వేరొక పెట్టెలో ప్రయత్నం చేసుకోండి" అన్నాడు రాంబాబు.

"అయ్యా! మీరే అలా అంటే ఎలా చెప్పండి. తెలిసినవాళ్ళు కదా అని వచ్చాను. మీరు నాకు ఎన్నోసార్లు బెర్తు ఇచ్చారు. వారానికి నాలుగురోజులు ప్రయాణం చేసే రెగ్యులర్ కస్టమర్ని నేను-మీకు ఎంత కావాలంటే అంత తీసుకోండి, అంటూ తాపీగా సిగరెట్టు వెలిగించాడాయన.

"చూడండి-ఈ పెట్టెలో ఆర్.ఎ.సి. (రిజర్వేషన్ ఎగెయినిస్ట్ క్యాన్సిలేషను)లో ఉన్నవారికే బెర్తు దొరకలేదు-కనుక మీకు బెర్తు దొరకడం అసాధ్యం. పైగా డబ్బుకు ఆశించి మీకు ఖాళీ లేదనిచెప్పడం లేదు. వృధా కాలయాపన చేసుకోక వేరొక పెట్టెకు వెళ్ళండి" అంటూ టిఫిన్ పూర్తి చేసి వాష్ బేసినులో చేతులు కడుక్కున్నాడురాంబాబు.

"మీరు తలుచుకుంటే ఏమైనా చెయ్య గలరు" అంటూ ఖాళీగా ఉన్న ఒక బెర్తులో సూట్ కేసు పెట్టి బైఠాయించాడు ఆయన. "ఈ బెర్తుఖాళీగానే ఉందిగా ఇదినాకివ్వండి" మళ్ళీ ఆయనే అన్నాడు.

"ఈ బెర్తు గూడూరు స్టేషనుకు కోటా బెర్త్. కావాలంటే చార్టు చూడండి" అంటూ చార్టు చూపాడు రాంబాబు.

"వాళ్ళు రాకపోతే నాకివ్వండి" ఏదో ఆర్డరు జారీ చేసినట్లుగా ఉంది ఆయన గొంతు.

"వాళ్ళు రాకపోయినా మీకు యివ్వ కూడదు సార్-ఆర్.ఎ.సి.లో ఉన్న మొదటి వ్యక్తికి మేము యివ్వాలి" సమాధానం చెప్పాడు రాంబాబు.

రైలు గూడూరు స్టేషనులో ఆగింది. కోటాలో రిజర్వు చేసుకొన్న వ్యక్తి సామానుతో వచ్చాడు. ఆయన సరాసరి తన బెర్త్‌లోకి వెళ్ళాడు-రాంబాబు వెళ్ళి అప్పటి వరకూ గూడూరు కోటాలో కూర్చున్న వ్యక్తిని దిగమన్నాడు.

"నేను దిగను-ఏం చేస్తావ్" ఇది ఆయన సమాధానం.

"నా డ్యూటీ ప్రకారం కానిస్టేబుల్ని పిలిచి మిమ్మల్ని అప్పగించాలి-వారు మిమ్మల్ని కోర్టులో హాజరుపరుస్తారు".

"నువ్వు చాలా అమాయకంగా మాట్లాడుతున్నావు-నేనెవర్నో తెలుసా"

"చదువుండీ, విజ్ఞానముండీ అర్థం చేసుకోలేని మీరెవరైనా నాకు పనిలేదు- నా కర్తవ్య నిర్వహణే నాకు ప్రధానం"

"అవసరమైతే నీ ఉద్యోగాన్ని ఊడగొట్టించి అండమానులకు పంపగలను"

"భగవంతుని దయ ఎలా ఉంటే అలా జరుగుతుంది. విధిని తప్పించడం ఎవ్వరి వశమూ కాదు" ఎంతో నిగ్రహంతో వేదాంతంతో పలికాడు రాంబాబు.

"త్వరలోనే నా తఢాఖాచూస్తావు. నాకు ఎదురు చెప్పిన వాళ్ళెవరూ ఇంత వరకు నిలబడలేకపోయారు. నిన్నూ వాళ్ళ జాబితాలోనే చేరుస్తాను" అంటూ ఛాలెంజి విసిరి సూట్‌కేసు తీసుకుని చరచరా ముందుకు వెళ్ళిపోయాడు ఆ వ్యక్తి.

ఇది టి.టి.ఇ. దిన చర్యలో మామూలే-బెర్త్ యిస్తే పొగిడేస్తారు. లేకపోతే 'లోఫర్' అంటారు.

ఈ సంఘటన జరిగి వారం రోజుల యింది. ఆ రోజు రాంబాబు విశాఖపట్నం నుండి విజయవాడ వరకు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో పని చేయాలన్న విషయం ఆఫీసులో తెలుసుకున్న కంప్లైంట్ ఇన్‌స్పెక్టర్ అన్నమయ్యగారు ఫైలు పట్టుకుని ప్లాటుఫారం మీదకు వచ్చి ఒక మూల నిల బడ్డారు. ఆయన వాలకం చూస్తే ఎలుకను పట్టేందుకు బొరియ వద్ద వేచివున్న పిల్లిలా ఉంది. బండి దిగి దిగగానే రాంబాబును సమీపించి

"రాంబాబూ!నీ కోసం ఉదయం నుంచి ఎదురుచూస్తున్నాను. నీ మీద తీవ్రమైన కంప్లైంట్ వచ్చింది. దాన్ని గురించి నిన్నటి నుంచి యిప్పటికి ఢిల్లీ నుంచి పది ఫోన్ కాల్స్ వచ్చాయి. ఈ రోజు సాయంకాలం లోపు ఏ విషయం ఢిల్లీకి ఫోనులో చెప్పాలి. ఆఫీసర్లంతా నిన్ను పట్టుకురమ్మని నన్ను సతాయిస్తున్నారు. రా! అలా మా ఆఫీసులో కూర్చుందాము" అంటూ టిక్కెట్ కలెక్టర్ల ఆఫీసువైపు దారి తీశాడు అన్నమయ్య.

రాంబాబు లైసెన్సుకూలీని పంపి కాఫీ తెప్పించాడు. కాఫీ తాగి అన్నమయ్యగారు తాపీగా విషయంలోకి వచ్చారు.

"చూడు రాంబాబూ! ఈ నెల 10వ తేదీ సర్కార్ ఎక్స్‌ప్రెస్ తిరుపతిలో పని చేసే ఇంజనీరు పార్వతీ పరమేశ్వరరావుగారు వస్తే నువ్వు సూళ్ళూరుపేటలో ఆయన్ని ఎక్కించుకొని బెర్తు కోసంయాభై రూపాయలు డిమాండు చేశావట. ఆయన ఇవ్వనంటే గూడూరులో కిందికి తోసివేశావట. ప్రాణాపాయం కొద్దిలో తప్పిందట. ఆయన డాక్టరు సర్టిఫికెట్ తీసుకుని రైల్వే మంత్రిగారికి ఫిర్యాదు చేశాడు. దానికి నీ సమాధానం ఏమిటో రాసివ్వు"

ఆ మాటలకు నిర్ఘాంతపోయాడురాంబాబు. తాను డబ్బు అడగటమేమిటి? ఎంతటి అభూత కల్పన! చదువుకుని విజ్ఞానమున్న వారే యిలా ప్రవర్తిస్తే సామాన్యుడి మాటేమిటి? అసలు విషయానికి అవాకులు చెవాకులు కల్పించి రాస్తాడని తాను ఊహించలేదు.

"రాంబాబూ! టైమవుతోంది. త్వరగా రాసివ్వు" అంటూ వత్తిడి చేశారు అన్నమయ్యగారు. ఆశ్చర్యంలోంచి తేరుకున్న రాంబాబు ఆరోజు జరిగినదంతా వ్రాసిచ్చాడు. రాంబాబు రాసిచ్చిన కాగితాన్ని తన ఫైలులో పెట్టుకుని డివిజనల్ ఆఫీసు వైపు

తరువాయి 36వ పేజీలో

దారి తీశాడు అన్నమయ్య-వెనుక రాంబాబు అనుసరించడం చూసి "చూడు రాంబాబూ! నీ సంగతి నాకు బాగా తెలుసు. ప్రతి డిపార్టుమెంటులో మంచివాళ్ళుంటారు-చెడ్డవాళ్ళుంటారు-ఇది నీకు జరగవలసింది కాదు. మేము నిస్సహాయులం. ఒక పార్లమెంటు మెంబరు ఆ ఇంజనీరుగారి వద్ద కాంట్రాక్టులు చేసుకుంటున్నారట. ఆయన మాటకు ముందు రైల్వే బోర్డుకు ఫోనుచేసి ఏం చర్య తీసుకున్నారని ప్రశ్నిస్తున్నారట. దాని పర్యవసానం ఏమిటో నాకన్నా నీకే బాగా తెలుసు. ఈ విషయంలో నీకు దేవుడే సాయం చెయ్యాలి" అంటూ రాంబాబును భుజం తట్టి వెళ్ళిపోయాడు అన్నమయ్య.

రాంబాబుకు అంతా అయోమయంగా ఉంది. ఇందులో తన తప్పేమిటో అతనికి అర్థం కాలేదు. నిజాయితీగా డ్యూటీ చేసినందుకు ఇదేనా ప్రతిఫలం? 30 సంవత్సరాలు సర్వీసు చేసిన తనను తన పై అధికారులు కూడా నమ్మరా? మామూలు టిక్కెట్టు కొని ప్రయాణం చేద్దామనుకునే సామాన్యుడికి బండిలో ఎక్కేందుకు చోటే వుండదు. మంచి నీళ్ళలో ఇసు ముక్క లేదని ఎవరైనా పలుకుబడి గల పెద్ద మనిషి పెదవి విరిస్తే ఫైలు పెను తుపాన్‌లా పరుగెత్తి ఎవరో అమాయకుడైన ఉద్యోగి మీద పిడుగులా పడుతుంది. ఏమిటీ న్యాయం? నిరాశ, నిస్పృహలతో తడబడే అడుగులతో ఇంటి వైపు నడిచాడు రాంబాబు.

"ఏమిటండీ యింత ఆలశ్యం? బండి లేటయిందా" ఎదురుచూసే భార్య రాధ మొదటి ప్రశ్న వేసింది. రాంబాబు నుంచి జవాబు లేకపోయేసరికి "ఏమిటండీ అలా ఉన్నారు? ఏమైనా గొడవ జరిగిందా? ఎవరైనా ఏమైనా అన్నారా?, ఇలాంటి ఉద్యోగాలలో గొడవలు తప్పవని ఇన్నేళ్ళ కాపురంలో తెలుసుకున్న రాధ ప్రశ్నల వర్షం కురిపించింది. రాంబాబుకు భార్య వద్ద ఏ విషయం దాచే అలవాటు లేదు. జరిగినదంతా పూసగుచ్చినట్టు చెప్పాడు.

"మీ తప్పులేనప్పుడు మీరేం చేస్తారు. బాధపడకండి - రండి భోజనం చేద్దురుగాని" అంటూ రెండు కంచాలలో భోజనం వడ్డించి తీసుకువచ్చింది రాధ - రాంబాబుకు నిజంగా భోజనం చెయ్యాలని లేదు - కానీ తను తినక పోతే రాధ తినదు. అందుకే పళ్ళెం ముందు కూర్చున్నాడు- ముద్ద కలిపి నోట్లో పెట్ట బోయేసరికి బయట తలుపు చప్పుడయింది. - కలిపిన ముద్దను పళ్ళెంలో పెట్టి తలుపు తీసేందుకు వెళ్ళాడు రాంబాబు. ఎదురుగా చీఫ్ టిక్కెట్టు ఇన్‌స్పెక్టర్ పేర్రాజుగారు, లైసెన్సు కూలీ సాధు కనిపించారు- తన యిల్లు తెలిసింది సాధు ఒక్కడికే - అందుకే అతని సాయంతో వచ్చారన్న మాట పేర్రాజుగారు- ఆశ్చర్యం నుంచి తేరుకుని లోపలికి రమ్మని సాదరంగా ఆహ్వానించాడు రాంబాబు.

"రాంబాబూ! సీనియర్ కమర్షియల్ సూపరింటెండెంట్‌గారు నిన్ను ఉన్నపళంగా తీసుకురమ్మన్నారు. ఢిల్లీ నుంచి ఏదో ఫోను వచ్చిందట - అరగంటలో నిన్ను తీసుకు వెళ్ళకపోతే నా పని ఖాళీ - మళ్ళీ వచ్చి భోజనం చేద్దువుగాని - రా! రాంబాబూ - ప్లీజ్" అన్నారు పేర్రాజుగారు. ఆయన ముఖం చూస్తే రాంబాబుకు జాలి వేసింది, ఆయన తాపత్రయంలోని తాత్పర్యం అర్థమైంది. తన మూలంగా మరొకరు బాధపడకూడదు- అదే రాంబాబు ఆశయం. వెంటనే చెయ్యి కడిగి "ఇప్పుడే వస్తాను రాధా! నువ్వు భోజనం చెయ్యి" అంటూ పేర్రాజుగారిని అనుసరించాడు రాంబాబు. రాధ కళ్ళు చెమర్చాయి - ఒక్క ముద్ద కూడా తినలేదు. చెయ్యి కడిగేసి, ఏం జరుగుతుందోనన్న ఆలోచనలతో మంచం మీద వాలిపోయింది రాధ.

నేరస్తుడిని పోలీసులు వెంటబెట్టుకొచ్చినట్టుగా, రాంబాబును పేర్రాజు ఆఫీసుకు తీసుకువచ్చాడు.

రాంబాబుకు అక్కడి వాతావరణం అంతా వింతగా తోచింది. ప్రతివారూ తనను దోషిగా చూస్తున్నారు. ప్రతి ఆఫీసరూ ఇంజనీరుగారికి జరిగిన అన్యాయాన్ని గురించే ఆలోచిస్తున్నారు. రాంబాబును పులిబోనులోకి తోసినట్టుగా ఆఫీసరుగారి గదిలోకి తోసి, గుండె మీద చెయ్యి వేసుకుని ఒక్కసారి ఊపిరి పీల్చుకుని తన దారిన తాను వెళ్ళిపోయాడు చీఫ్ టిక్కెట్ ఇన్‌స్పెక్టర్ పేర్రాజుగారు. ఆఫీసులోకి అడుగుపెట్టిన రాంబాబుకు ఎదురుగా ఆఫీసరుగారు హిరణ్యకశిపుని మీదికి ఉరికేందుకు సిద్ధంగా వున్న ఉగ్ర నరసింహస్వామిలా కనిపించారు. కళ్ళు నిప్పులు కక్కుతున్నాయి. ముఖం కందగడ్డలా ఉంది. రాంబాబును చూడటమే తడవు "స్టుపిడ్! నీకు బుద్ధుందా? వి.ఐ.పి.లతో ఎలా ప్రవర్తించాలో కూడా తెలియదా? ఇంటికి పోయి గొడ్లను కాసుకుందువుగాని" అన్నారు.

"సార్! మీరు నన్ను అపార్థం చేసుకుంటున్నారు......" అని చెప్పబోతుండగానే—

"షటప్! ఇంక నీ నుంచి నేనేమీ వినటానికి సిద్ధంగా లేను" అంటూ నిప్పులు కక్కారు.

వెంటనే "స్టెనో!" అంటూ అరిచారు - పక్క రూములో వున్న 'స్టెనో' యమకింకరుడిలా ఒక్కసారి ప్రత్యక్షమయ్యాడు. "సస్పెన్షన్ ఆర్డరు యిచ్చి సంతకం తీసుకో" అంటూ ఆర్డరు జారీ చేశారు ఆఫీసరుగారు. అచేతనంగా ఆర్డరు అందుకున్న రాంబాబు ఆఫీసరుగారికి యింకా ఏవో చెప్పుకోవాలన్న ఆతురతతో "సార్!" అని సంబోధించాడు. "గెటవుట్ - ఇంక నా ముందు ఒక్క క్షణం కూడా నిలబడకు" అని ఆజ్ఞాపించారు ఆఫీసరుగారు. మారు మాట్లాడకుండా బయటకు వచ్చాడు రాంబాబు. రాంబాబుకు మిన్ను విరిగి మీద పడినట్లయింది. తనను సమర్థించేవారెవరూ ఉండరని తెలిసిపోయింది. ఆఫీసులో బాగా తెలిసినవాళ్ళు కూడా తనతో మాట్లాడితే ఎక్కడ ఆ పాపం తమకు అంటుతుందోనని చూడనట్లే నటిస్తున్నారు. రాంబాబుకు ఒక్క నిముషం కూడా అక్కడ నిలబడాలనిపించలేదు.

ఇంటికి ఎలా వచ్చాడో తనకే తెలియదు. రాధకు అతని ముఖం చూడగానే ఏదో అనర్థం జరిగిందన్న విషయం అర్థమయింది.

"బాధపడకండి - దేవుడనేవాడొకడున్నాడు - మనకు త్వరలో న్యాయం జరుగుతుంది" అని మాత్రం అనగలిగింది. ఆ క్షణంలో ఆమె రాంబాబుకు అభయమిచ్చే దేవతలా కనుపించింది.

కాలచక్రం తిరిగింది - ఆరు నెలలు గడిచాయి. తన ఊసు పట్టించుకున్నవారే లేరు. ఈమధ్య కాలంలో ఎన్నోసార్లు వెళ్ళి 'ఎంక్వయిరీ' జరపమని మనవి చేసుకున్నాడు, - అయినా అతీ గతీ లేదు - జీతం కూడా పూర్తిగా రావటం లేదు. రాంబాబుకు వెనక ఆస్తిపాస్తులేమీ లేవు- సంసారం గడవటం కష్టం అవుతోంది. ఎన్నిసార్లు ఆఫీసుకు వెళ్ళినా, ఎవరు చెప్పినా ఒకటే మాట - "పెద్దవాళ్ళతో పేచీ పెట్టుకుని ఎందుకు పాడైపోతావ్ - వెళ్ళి గుట్టుగా ఆయన కాళ్ళు పట్టుకో - అంతా సాఫీగా జరిగిపోతుంది" అని. ఇంటికి వచ్చినతరువాత ఈ విషయమే భార్యతో ప్రస్తావించాడు.

"మనకు ఆస్తిపాస్తులు లేకపోయినా అభిమానాన్ని చంపుకుని బతకటం లేదు - అంత అభిమానాన్ని చంపుకోవలసి వచ్చిన రోజున...... ఏమండీ!" రాధ కళ్ళ నిండా నీళ్ళు నిండాయి. గొంతు పూడిపోయింది.

"పిల్లల కింత విషం పెట్టి, మనిద్దరం కూడా తినేద్దామండీ - అంతేకాని మీరు వెళ్ళి చేయని నేరానికి ఎవరి కాళ్ళో పట్టుకో వద్దండీ" అంటూ రాధ రాంబాబు ఛాతీ మీద వాలిపోయింది. రాంబాబుకు కొండంత ధైర్యం వచ్చింది.

అనుకోని రీతిలో ఏ దేవుళ్ళో కరుణించినట్లుగా ఫలానా రోజున ఆఫీసులో ఎంక్వయిరీ జరుగుతుంది - రావలసిందని ఆఫీసు నుంచి వర్తమానం వచ్చింది. తన నిజాయితీని రుజువు చేసుకునేందుకు అవకాశం వచ్చినందుకు రాంబాబు సంతోషించాడు.

అనుకున్న రోజు రానే వచ్చింది. పది గంటలకల్లా రాంబాబు ఆఫీసుకు వెళ్ళాడు. ఆఫీసరుగారి గది ముందు నిలిచాడు - పది నిమిషాలలో లోపల నుండి పిలుపు రానే వచ్చింది. లోపలికి అడుగుపెట్టిన రాంబాబు ఇంజనీరుగారు, ఆఫీసరుగారు అప్పుడే కాఫీలు ముగించి ఖాళీ గ్లాసులు టేబుల్ మీద పెట్టడం గమనించాడు. రాంబాబుకు మళ్ళీ ఏదో అనుమానం - తనకు న్యాయం జరుగుతుందా? మనసులో దేవుని స్మరించుకొని "సార్! నాకు భార్య, పిల్లలంటే పంచప్రాణాలు. తిరుపతి వెంకన్న అంటే ఎనలేని భక్తి. నేను ప్రేమించే నా భార్యాబిడ్డల సాక్షిగా, నేను కొలిచే ఆ వెంకన్న సాక్షిగా మిమ్మల్ని లంచం డబ్బు అడగలేదని ప్రమాణం చేస్తున్నాను. మీరు హిందువులు. మీ పేరు పార్వతీ పరమేశ్వరరావు - పైగా కలియుగ వైకుంఠమనబడే తిరుపతిలో ఉద్యోగం చేస్తున్నారు. ఆ దేవుని సాక్షిగా నేను మిమ్మల్ని డబ్బు అడిగినట్లుగా ప్రమాణం చెయ్యండి" అన్నాడు రాంబాబు.

అక్రమ వ్యాపారాలలో లక్షలు, కోట్లు ఆర్జిస్తూ సంపాదించిన నల్లధనంలో దేవునికి కూడా పాలు పంచే ఈ రోజుల్లో ఒక అబద్ధం ఆడటం పెద్ద కష్టమా? వెంటనే రాంబాబు కోరిన విధంగానే ఆయన ప్రమాణం చేశాడు. అయితే యిటు సూర్యుడు అటు పొడవ లేదు- ఆకాశం తల్లక్రిందులు కాలేదు - కనీసం పైన తిరిగే ఫ్యాను కూడా ఆగలేదు- కానీ తెల్లవారే సరికల్లా రాంబాబును మరొక రైల్వేలోని అలహాబాదు స్టేషనుకు బదిలీ చేశారు.

అలహాబాదులో చేరి అప్పుడే సంవత్సరం పూర్తయింది. అతని ఆలోచనలను భంగపరుస్తూ "రాంబాబూ! మీరిక్కడకు బదిలీ అయ్యారా?" అంటూ పలుకరించాడు బెర్తు నెంబరు 47 నుంచి లేచి వచ్చిన పార్వతీ పరమేశ్వరరావుగారు.

"ఆ విషయం మీకు తెలియకనే అడుగుతున్నారా?" మనసులో ఉన్న బాధవల్ల మాటలు కాస్త కఠినంగానే వున్నాయి. దానికి ఆయన "నాకు నిజంగా తెలియదు" అంటూ సమాధానమిచ్చాడు. రాంబాబుకు నవ్వాగ లేదు. ఆయన అర్థం చేసుకొని "నేను కూడా నిజం మాట్లాడతానంటే నీకు నమ్మకం లేదుకదూ?" అన్నాడు. బండి అలహాబాదు ప్లాటుఫారం మీద ఆగింది. రాంబాబు రిజర్వేషను ఛార్టు మరొక టి.టి.ఇ.కి అప్పగించి పెట్టె తీసుకొని ఇంటివైపు నడక ప్రారంభించాడు. వెనుక నుంచి పార్వతీ పరమేశ్వరరావుగారి పిలుపు - "రాంబాబూ! ఒక్కసారి యిలా రండి" అని. అయిష్టంగానే రాంబాబు వచ్చాడు. "మీకభ్యంతరం లేకపోతే టీ తాగుదామా?" అన్నాడు - రాంబాబు కాదన లేకపోయాడు. తనే డబ్బులిచ్చి రెండు టీలు తీసుకొని, ఒకటాయన చేతికందించి, మరొకటి తీసుకొని తాగటం ప్రారంభించాడు.

"రాంబాబూ! ఆ రోజు నువ్వు లంచంగా 50 రూపాయిలు అడిగావని నేను 'కంప్లైంట్' రాసి ఎంక్వయిరీలో నువ్వు చెప్పమన్నట్లుగా దేవుని మీద ప్రమాణం చేసి ఆ మాటను ధృవపరిచాను - కానీ అది అబద్ధమని నీకూ, నాకూ తెలుసు. దానివల్ల బహుశా నీకు శిక్షగా యిక్కడకు బదిలీ చేసి ఉంటారు- రాంబాబూ! దేవుడు అంతకన్నా పెద్ద శిక్ష విధించి నన్ను యిక్కడకు రప్పించాడు తెలుసా? ఆ సంఘటన జరిగిన వారం రోజులు తిరక్కుండానే నా భార్య ఏదో బంధువుల పెళ్ళికి వెడుతూ కాళహస్తి స్టేషనులో రైలు కింద పడి రెండు ముక్కలై పోయింది. నా పాపానికి పట్టెడు బూడిదగా మారిపోయిన నా భార్య చితాభస్మాన్ని త్రివేణీ సంగమంలో కలపటానికి నేను యిక్కడికి వచ్చాను. చూశావా, దేవుడున్నాడు రాంబాబూ! నిజంగా దేవుడున్నాడు" అంటూ పిచ్చివాడిలా ప్లాట్‌ఫారం మీద నడుచుకుంటూ వెళ్ళిపోయాడు. "ఐయామ్ సారీ!" అన్న రాంబాబు మాటలు ఆయన చెవిన పడినట్లు లేదు, రైలు వచ్చే శబ్దంతో కలిసిపోయాయి.

●

## "తులాభారం"

మంత్రుల 'తులాభారాలు'
ప్రజల 'తలభారాలు'
భక్తజనుల వ్యక్తిపూజలు
భరత భూమికే భారాలు!

—పిప్పళ్ళ సూర్యప్రకాశరావు

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS


1. All water-fowl belong to the family Anatidae; they are grouped into 3 groups depending on thier size. Largest are the swans with their very long necks; ducks are the smallest and geese come in the middle group. Under each group there are many species; the sexes are not differentiated by color except in some; all molt only once a year, even losing the flight feathers. Male mallards (ducks) are very colorful.
2. Trumpeter swans and mute swans weigh upto 40-50 lbs and are the heaviest while several species of ducks especially Norht American ruddy ducks are the lightest (1-2 lbs).Swans fly at 40-50mph; geese at about 40mph.
3. Flying for short distnaces, geese and other waterfowl have indistinct formations; but when they fly long distnaces, they fly in "V" formation which reduces wind resistance on oneside, while giving more 'elbow' room and unobstructed view. Usually led by a female, they fly day and night!
4. Yes, they do, especially Canadian geese. Many swans too; and few ducks.
5. Yes ! Geese and swans"marry"only once (mate for life), while ducks "no".
6. Waterfowls do not change colors; but they come in different colors.Most swans are white, there are black swans in Australia, and black necked swans in America, but any other colors are unknown.
7. Yes ! They do care, although in first instance it does not appear so. Unlike geese and swans, who stay always with their mates while incubating the eggs and take care of the young ones, drakes stay away from the nests, but keep good vigilance on their mates and nest/ young ones.
8. Most but not all. Wood ducks nest in tree holes and man-made nestboxes.
9. Upend means to set or stand on end. Certain waterfowls, especially duck (mallards, wigeons, pintails) take their food by upending : immersing head and neck, while rest of the body projects above water.
10. Although most waterfowls are vegetarians, eating mostly grass and other waterplants,some ducks and geese like to eat/swallow anything that swim in water and some ducks like mallards, like mollusks, crabs etc.
11. Swans are most graceful whether they are swimming or flying. The mute swan, the Royal bird, is considered as a symbol of purity and nobility.
12. All geese and swans are very territorial. Swans will attack any human who intrudes into their nesting territory. They don't tolerate other swans too, except their mate and the young. So too geese; they don't let anybody or another goose, come near their nests.
13. Swans have 22 to 25 vertebrae in the neck, while geese have between 15 and 20 vertebrae in their neck depending on the species. This gives them a lot of flexibility in catching their food in water /waterbeds.
14. Ducks do not fly at high speeds, while Canadian geese in V formation travel at 40 mph; swans fly at 40-50 mph usually at about 6000' height; bar-headed geese fly over Himalayas, whooper swans flying from Iceland to U K were recorded to be flying at 27,000 ft.
15. The waterfowls communicate with each other by various ways, because group flying and 'staying together' is essence of their survival. With visual signals like shaking heads, lifting chins, lifting their wings etc in addition to hissing, grunting, barking like dogs etc, all these waterfowls communicate. Even 'mute' swan is not mute ! At the same time, there is no truth in the belief that swans sing hauntingly before death.
16. North American ruddy duck lays the biggest egg in comparison to its size
17. The waterfowl 'waddle' on land because the legs are palced far back on its body which is more suitable for swimming.
18. Eider birds (ducks) are famous for their feathers (down) which is the softest and lightest and so costliest.
19. Waterfowl, especially ducks, in shallow waters, while resting or sleeping, prefer to stand on one leg,the most comfortable position for them!
20. There are few : like Egyptian goose; falcated teal (a duck); swans who lost their mates etc. In general, waterfowls live in large groups, but with individual territorial areas of stretches of ponds or streams.

# నమ్మకం

నలుగురు కొడుకులు ఎంతసేపు గింజు కున్నా పిల్లికి మెళ్లో గంట కట్టడం ఎలాగో, తండ్రి శ్రీశ్రీశ్రీ మురారిగార్కి ధైర్యంగా విషయం ఎలాగ చెప్పాలో తెలియలేదు.

తండ్రి గత ముప్పయి రెండేళ్ళుగా తన శక్తిసామర్థ్యాలు, తెలివితేటలు వుపయోగించి సంపాదించిన ఆస్తిని ఆయన వుండగానే వాటాలుగా పంచి ఇచ్చేసి, ఆయన్ని కాశీకి వెళ్ళమనడానికి ఏ కొడుక్కీ ధైర్యం చాలడంలేదు.

ఆ ఆస్తిని, అధికారాన్ని సంపాదించడానికి తండ్రి ఎన్నో అన్యాయాలు,




అక్రమాలు చేసి వుండొచ్చు. అమాయకులైన ప్రజల్ని నమ్మించి మోసం చేసి వుండొచ్చు. ఎందరో మిత్రుల్ని విలువునా అన్యాయం చేసి వుండొచ్చు. ఎన్నో వాగ్దానాలు చేసి అవసరం తీరాక తెప్ప తగలేసినట్టు ఎంతమందినో నాశనం చేసి వుండవచ్చు. అటువంటి వాడ్ని నిలదీసి అడగడానికి మనకెందుకు భయం అని కొడుకులు అనుకున్నా ఆ పాపాలన్నిటిలో వాళ్ళ భాగం కూడా వుంది కాబట్టి, తండ్రి శ్రీశ్రీశ్రీ మురారిని ధైర్యంగా అడగలేక పోయారు.

అన్యాయాలు, అక్రమాలు చేస్తేగాని ఆస్తి, అధికారం అనేవి లభించవు. కాబట్టి అన్యాయాల్ని తల్చుకుని భుజాలు తడుముకుంటూ కూర్చునే బదులు ధైర్యంగా "ఆస్తిని నాలుగు వాటాలుగా వేసి పంచి ఇచ్చేసి కాశీకి వెళ్ళి విశ్రాంతి తీసుకొమ్మని చెప్పేద్దాం." అని నలుగురు కొడుకులు తీర్మానించుకుని సదరు విషయం ఆయనముందు నిలబడి నోటితో చెప్పే ధైర్యంలేక, ఒక కాగితంమీద "నాన్నా! మీ యాజమాన్యం మీద, ఆధిపత్యంమీద మాకు నమ్మకం పోయింది. కాబట్టి దయచేసి ఆస్తిని వాటాలు వేసి మా నలుగురికి పంచి యిచ్చేసి, మీరు కాశీకి వెళ్ళి విశ్రాంతి తీసుకోగలరు" అని రాసేసి నలుగురు సంతకాలు చేసేసి ఆయనకి యిచ్చేశారు.

కాని, పెంచి, పెద్దచేసిన స్వంత కొడుకులు తండ్రిమీద చూపించిన ప్రేమని తట్టుకోలేకపోయారు మురారిగారు. ఆస్తిని వాటాలు వేసి కాశీకి పొమ్మనేబదులు— "ఆరోగ్యం సంగతి చూసుకో నాన్నా ఆస్తి సంగతి మాకు వదిలెయ్యి" అని కొడుకులు అదే మాటని మరోలా తియ్యగా చెప్పేబదులు నాయకుడిమీద విశ్వాస రాహిత్య తీర్మానాన్ని అతని సహచరులే నిర్దాక్షిణ్యంగా, నిర్మొహమాటంగా ప్రవేశ పెట్టినట్టు యింత చేసినందుకు కొడుకుల్ని యెల్లా అభినందించాలో తెలియక "నా కొడుకల్లారా!" అని మనసులో తిట్టు



కున్నారు. ఓట్లు ఇచ్చాక ప్రజలు నాయకుల్ని తిట్టినా పట్టించుకోనట్టు, నోట్లు ఇచ్చాక తండ్రి ఏమి తిట్టినా పర్వాలేదనుకున్న కొడుకులు తండ్రి నిర్ణయం కోసం బయట వరండాలో కాసుక్కూర్చున్నారు. లోపల గదిలో అటూ ఇటూ పచార్లు చేస్తున్న మురారిగారు బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి కొడుకుల్ని పిల్చి చెప్పారు:

"ఇది నా ఆస్తి: నా స్వార్జితం. దాంట్లో మీకో చిల్లిగవ్వ కూడా రాదు. ఇన్నాళ్ళు నాతో వున్నారు—కాబట్టి, అనుభవించారు. ఇప్పుడు నన్ను కాదన్నారు కాబట్టి అధికార పక్షాన్ని వదులుకున్న అసంతృప్తి వర్గాల వాళ్ళల్లా అడుక్కు తినండి. నేను అన్యాయాలు చేశానని మీరు ప్రచారం చేసినా, మీరు ఇంతకాలం నాతో అనుభవించినదానికి, దీనికి చెల్లయిపోతుంది. పొండి." అని ఆవేశంతో మురారిగారు చెప్పేసరికి నలుగురు కొడుకులకి మతి పోయింది. రాజీనామా చెయ్యమని నాయకుడు పెద్ద కుర్చీ పట్టుకుని కూర్చుంటే ఏం చెయ్యాలో తెలియక తమ కుర్చీలని పట్టుకుని వేళ్ళాడిన చిన్న నాయకుళ్ళలా గుమ్మం పట్టుకుని వేళ్ళాడుతూ వుండగా మురారిగారి పెద్ద మనవడు విజయభాస్కర్ వచ్చాడు. వరండాలో తచ్చాడుతున్న తండ్రిని, పినతండ్రుల్ని చూసి జాలి పడ్డాడు.

"తాతా!" అంటూ ధైర్యంగా మురారిగారి గదిలోకి వచ్చాడు.

కొడుకులు ఇచ్చిన కాగితాన్ని కసిగా కళ్ళతో చూసుకుంటున్న మురారిగార్ని చూసి మనవడు జాలిపడలేదు. మనవడికి తన మీద ప్రేమాభిమానాలు లేకపోయినా కనీసం సానుభూతి వుంటుందని మురారిగారు ఆశించారు.

"తాతా! నీ మీద నమ్మకం పోయిందని నీ కొడుకులే అంటున్నారు. ఎన్నో అన్యాయాలు చేసి సంపాదించిన ఈ ఆస్తిని, అధికారాన్ని ఇంకా పట్టుకుని ఏం వేళ్లాడతావు. నీ కొడుకులు కూడా ఇన్నాళ్లు అనుభవించారు. ఇంక చాలు. నీ మీద నీ కొడుకులికి నమ్మకం లేనట్టే నాకూ నా తండ్రిమీద నమ్మకం పోయింది కాబట్టి మాకున్న వాటాని మళ్ళీ మా పేరిట వాటాలు వెయ్యి. నీ స్వార్జితం మీద నీ కొడుకులకి హక్కు లేకపోయినా మనవడిగా నాకు వుంటుంది. అయినా ఈ ఆస్తి నీ స్వార్జితం కాదు. ఇదంతా ప్రజల సొమ్ము. ఇన్నాళ్ళు ప్రజలు నిన్ను అనుభవించ నిచ్చిన ఈ ఐశ్వర్యం నీదికాదు, నాదికాదు. అందరికీ వాటాలు వేసేసి కాశీకి వెళ్ళి ఆరోగ్యం కాపాడుకో. నీ ఆరోగ్యమే దేశానికి ఐశ్వర్యం. అర్జంటుగా యివన్నీ వదిలి వెళ్ళిపో" అన్నాడు మనవడు. తాతగారు, తండ్రికూడా వెళ్ళక తప్పలేదు.

[నీతి:—తమ నాయకునిలో నమ్మకం పోయిందనే, చిన్న నాయకులు, ప్రజలకి తమపై నమ్మకం పోయిందో లేదో వెంటనే యెన్నికలు జరిపించి తెల్సుకోవాలి.]

—తంబు

విన్స్టన్ చర్చిల్‌గారికి బ్రాందీ అంటే చాలా ఇష్టం. ఒక రోజు మితపాన సంఘ కార్యకర్త ఒకామె చర్చిల్‌గారి దగ్గరకు వచ్చి ప్రాగుడు తక్కువచేసే వుద్దేశంతో "మీరింతవరకూ త్రాగిన బ్రాందీ అంతా ఇక్కడపోస్తే ఈ గది అంతా నిండిపోయేది!" అంటూ గోడకు ఎత్తుగా వేలితో చూపించింది.

"అవునమ్మా. ఇంతవరకూ పోదింది చాలా తక్కువ. పోయించాల్సింది చాలా వుంది!" అన్నాడు విషాదంగా చర్చిల్.

●

ఒకసారి "బెర్నార్డ్ షా" గారి ఇంటికి అతని అభిమాని మిత్రులొకరు వచ్చారు. షా గారి ఇంట్లో నిండిపోయిన పుస్తకాల్లో ఒక్కొక్కటీ తీసి చూడసాగారు. మధ్యలో ఒక పుస్తకం అందుకున్నారు బెర్నార్డ్ షా దగ్గరకొచ్చి— "ఇదొక అమూల్యమైన పుస్తకం" అన్నారు.

ఆ మిత్రుడు దాని వెల చూశారు. కేవలం మూడు రూపాయలు మాత్రమే. అదీగాక ఆ పుస్తకం అన్నిచోట్ల దొరుకుతుంది.

ఈ పుస్తకం ప్రత్యేకత ఏమిటని షాను అడిగాడు మిత్రుడు. అప్పుడు షా— "నేను ఈ పుస్తకాన్ని మిత్రులొకరికి చదవడానికిచ్చాను. దాన్ని వారు తిరిగిచ్చారు. చదవడానికని నేను ఇచ్చిన పుస్తకాల్లో తిరిగొచ్చింది ఇది ఒక్కటే! అందువల్లనే ఇటువంటి పుస్తకాలు చాలా అమూల్యమైనవి" అన్నారు.

—కందుకూరి, ఆదోని

# ఖర్మభూమి —అకవులు

ఏ దేశమెల్లినా ఏ వేదిక దొరికినా
ఏ రాష్ట్రమెల్లినా ఎవ్వరెదురయినా
పొగడరా అల్పిష్టి అధినాయకుడిని
తెగడరా ప్రతిపక్ష ప్రత్యర్థిని

ఏ పూర్వ ఖర్మమో ఏ దుష్టగ్రహబలమో
జనియించినాడీ నరక ఖండమున
ఏ మంచి పూహలన్ తుంచినావో
నిను మోసె నీ తల్లి పాడు గర్భమున

లేదురా ఇటువంటి అధినాయకుడు ఎందు
లేరురా మనవంటి చవటలింకెందు
జైజై నినాదాలు వుండువందాక
జెండాల పీలికలు ఎగురువందాక

లేదురా ఇటువంటి అధమాధమ నాయకుడు ఎందు
లేరురా మనవంటి భట్రాజు వెధవలింకెందు
వాగ్దానాల అలలు వుండువందాక
అబద్ధాల వలలు ఎగురువందాక

అందాక గల ఈ విషాద భూతలిని
మన అధినాయకుడివంటి అరిష్టుడు లేడు
పాడరా తెలివితక్కువ గీతములు
వల్లించరా వందిమాగధ స్తోత్రములు

ఇది రాయప్రోలు 'జన్మభూమి'కి అనుకరణకాదు.
ఇది దేశభక్తి ప్రబోధకమైన గేయం కాదు.
పాఠకులు పాడుకుని పరవశించడానికి కాదు.
కేవలం చదువుకుని వెడిపోవడానికి మాత్రమే ఉద్దేశించ

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**


Hours


Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS Travel Agency Representative

Member ASTA American Society of Travel Agents

# SAM & RAJ





## NEW YORK'S NEWEST LANDMARK

**Sam Raj**

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

**Sam and Raj**

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**